




ESTD: 1999

www.voodayam.com

# వుదయం

ఆదిలాబాద్ | 16-06-2026 మంగళవారం | సంపుటి : 13 | సంచిక : 225 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal Follow us on






## ప్రజా ప్రభుత్వంలోనే విస్తరణకు

# వేగంగా అడుగులు

- వైఎస్ హయాంలో అంకురార్పణ.. కేసీఆర్ హయాంలో ఆలస్యం
- మెట్రోను స్వాధీనం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- తక్కువ వడ్డీకే జపాన్ సంస్థ రుణం.. అడ్డుకున్న కిషన్ రెడ్డి

**రూ.15 వేల కోట్లకే దక్కించుకున్నాం**




**హైదరాబాద్, జూన్ 15 (వుదయం) :**

జంటనగరాలతో పాటు కోర్ పరిధిలోని ప్రజల రవాణా అవసరాలను తీర్చేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో మెట్రో విస్తరణను చేపట్టడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ వివక్షపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ హయాంలో అంకురార్పణ.. కేసీఆర్ హయాంలో ఆలస్యం గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధికి అంతర్జాతీయ ప్రణాళికలు జరిగాయని సీఎం గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా, జైపాల్ రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే హైదరాబాద్‌కు మెట్రో ప్రాజెక్టు మంజూరైందని, రోశయ్య హయాంలో ఒప్పందాలు జరిగాయని తెలిపారు. 2017 నాటికే పూర్తి కావాల్సిన మొదటి దశ మెట్రోను.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ చారిత్రక కట్టడాల సాకుతో మూడేళ్లు అడ్డుకున్నారని మండిపడ్డారు. దీనివల్ల రూ.15 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం రూ.22 వేల కోట్లకు చేరిందని, ఆలస్యం కావడం వల్ల ఎల్ అండ్ టీ (L&T) సంస్థ భారీ నష్టాల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తమ ఆస్తులు పెంచుకోవడానికే చూసింది తప్ప, మెట్రో విస్తరణను పట్టించుకోకపోవడంతో హైదరాబాద్ మెట్రో దేశంలోనే 9వ స్థానానికి పడిపోయిందని విమర్శించారు.

**మెట్రోను స్వాధీనం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం**

తాము అధికారంలోకి రాగానే మెట్రో ఫేజ్ 2 విస్తరణపై దృష్టి పెట్టామని, ప్రధానితో పాటు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశామని సీఎం తెలిపారు. అయితే, ఫేజ్ 1 నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థే ఫేజ్ 2 కూడా నిర్మించాలనే నిబంధనను కేంద్రం పెట్టిందని.. కానీ గత నష్టాల దృష్ట్యా తాము ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కాలేమని, భవిష్యత్ నిర్వహణను కూడా చేపట్టలేమని ఎల్ అండ్ టీ స్పష్టం చేసిందని సీఎం వివరించారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకే.. ఏకైక ప్ర త్యా మ్నా యం గా రూ.30




వేల కోట్ల విలువైన ఎల్ అండ్ టీ మెట్రో ఆస్తిని కేవలం రూ.15 వేల కోట్లకే రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని వెల్లడించారు. తక్కువ వడ్డీకే జపాన్ సంస్థ రుణం.. అడ్డుకున్న కిషన్ రెడ్డి మెట్రో కోసం ఎల్ అండ్ టీ సంస్థ బ్యాంకుల నుండి రూ.13,600 కోట్లను 8.25 శాతం వడ్డీకి తెచ్చుకుందని, ఆ లోన్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని సీఎం చెప్పారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వానికి ఎలాంటి గ్యారెంటీ లేకుండా పీఎఫ్‌సీ, ఆర్ఈసీల ద్వారా 9 నుండి 11.5 శాతం అధిక వడ్డీతో రూ.3 లక్షల 15 వేల కోట్ల అప్పులు ఇచ్చిన కేంద్రం.. ఇప్పుడు తమకు మాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. తాము ఎంతో శ్రమించి జపాన్ సంస్థ ద్వారా కేవలం 4 శాతం వడ్డీకే రూ.13,600 కోట్ల రుణం ఐఆర్ఎఫ్‌సీ (IRFC) కి వచ్చేలా ఒప్పించామని, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1400 కోట్లు కూడా కట్టేశామని తెలిపారు. జపాన్ సంస్థ నిధులు విడుదల చేసినప్పటికీ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మే 20న కేంద్ర మంత్రి ఖట్టర్‌ను, మే 21న అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయవద్దని అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కిషన్ రెడ్డి అడ్డుకోవడం వల్లే తాము ఆయన వెంట పడాల్సి వస్తోందని, ఇవాళ నిధులు విడుదల కావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. ఆ డబ్బులకు వడ్డీ ఎవరు కట్టాలో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఆర్బీఐని ఒప్పించిన లేఖను ఇచ్చినప్పటికీ లోన్ ట్రాన్స్ఫర్ కాకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. కేటీఆర్ కుట్రలకు కిషన్ రెడ్డి సహకారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెనక కేటీఆర్ ఉన్నారని, కేటీఆర్ చేసే కుట్రలకు కిషన్ రెడ్డి సహకరిస్తున్నారని సీఎం దుయ్యబట్టారు. గతంలో కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడినా పల్లెత్తు మాట అనని కిషన్ రెడ్డి.. తాము ఏమీ అనకపోయినా సవాళ్లు విసురుతున్నారని మండిపడ్డారు. అహ్మదాబాద్, ఉత్తరప్రదేశ్, వైజాగ్ నగరాలకు మెట్రోలు మంజూరు చేస్తున్న కేంద్రం.. తెలంగాణపై ఏ స్థాయిలో వివక్ష చూపుతుందో ప్రజలు గమనించాలన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి పరిధిలోనే మెట్రో విస్తరణ జరగాల్సి ఉందని, అయినా ఆయన బాధ్యత తీసుకోవడం లేదని ఎద్దేవా చేశారు.

**మీ భాగస్వామ్యం వద్దు.. NOC ఇవ్వండి!**

"కేంద్ర ప్రభుత్వానికి 50 శాతం భాగస్వామ్యం కష్టమనుకుంటే మాకు మీ నిధులు అవసరం లేదు. వెంటనే మాకు ఎన్‌ఓసీ (NOC) ఇవ్వండి. మెట్రో ఫేజ్ 2 మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించి నిర్మించుకుంటుంది" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన సవాల్ విసిరారు. 122 కిలోమీటర్ల మెట్రో రెండో దశకు కేంద్రం భాగస్వామ్యం తీసుకుంటుందో లేదో, లేదంటే ఎన్‌ఓసీ ఇస్తుందో కిషన్ రెడ్డి తేల్చాలని డిమాండ్ చేశారు. తాము రాజకీయాల కోసం మాట్లాడటం లేదని.. మెట్రో మొదటి దశను పూర్తిగా స్వాధీనం చేసుకుని, రెండో దశను విజయవంతంగా పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# అంతర్జాతీయ మార్కెట్లే లక్ష్యం



- కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచన
- విదేశాల్లో తెలంగాణ బియ్యానికి ఫుల్ డిమాండ్
- ప్రజాభవన్ లో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కమిటి

**హైదరాబాద్, జూన్ 15 (వుదయం) :**

దేశీయ మార్కెట్లతో పాటు అంతర్జాతీయంగా విపరీతమైన డిమాండ్ ఉన్న ఎనిమిది రకాల మేలురకం వరి వంగడాల సాగుపై రాష్ట్రవ్యాప్తంగా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సోమవారం ప్రజా భవన్‌లో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి మంత్రులు డి. శ్రీధర్ బాబు, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు హాజరయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు మరియు వానకాలం సాగు సన్నద్ధతపై కమిటీ అత్యంత లోతుగా సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, శాస్త్రవేత్తలు పలు కీలక ప్రతిపాదనలను మంత్రుల ఉప సంఘం దృష్టికి తీసుకువచ్చారు.

**రైతులకు లాభసాటి..**

విదేశాల్లో విపరీతమైన క్రేజ్ రైతులకు ఆర్థికంగా ఎంతో లాభదాయకమైన, అలాగే విదేశీ ఎగుమతులకు అత్యంత అనుకూలమైన BPT 5204, తెలంగాణ సోనా (RNR 15048), KNM1638, జై శ్రీరామ్, హెచ్‌ఎంటీ, WGL 962, WGL 44, JGL 1798 అనే 8 రకాల ప్రత్యేక వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఈ రకాలను సాగు చేయడం వల్ల మార్కెట్లో తిరుగులేని డిమాండ్ లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలో ఈ బియ్యానికి విపరీతమైన ఆదరణ ఉందని, దీనివల్ల ప్రభుత్వ మద్దతు ధర కంటే చాలా ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని కేబినెట్ కమిటీకి నివేదించారు. ఈ మేలు రకం విత్తనాల కొరత రాష్ట్రంలో అస్సలు లేదని, కాబట్టి సాగును విస్తృతం చేయడం సులువని శాస్త్రవేత్తలు, వర్సిటీ వైస్ చాన్సలర్లు స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ధరల్లో వచ్చే ఒడిదొడుకుల (రిస్క్) నుండి రైతులకు పూర్తి రక్షణ లభించాలన్నా, వారి ఆదాయం గణనీయంగా పెరగాలన్నా ఈ 8 రకాల సాగు ఒక్కటే మార్గమని, ఇందుకోసం గ్రామ గ్రామాన ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.

**అన్ని సన్న రకాలకూ డిమాండ్ లేదు: పౌరసరఫరాల శాఖ**

రాష్ట్రంలో సాగు చేస్తున్న అన్ని రకాల సన్న బియ్యానికి మార్కెట్లో ఆదరణ లభించడం లేదని సివిల్ సప్లై అధికారులు మంత్రులకు వివరించారు. కొన్ని రకాల వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నప్పుడు బియ్యం ఎక్కువగా విరిగిపోతుండటం (బ్రోకెన్ రైస్), వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా అవి లేకపోవడంతో మిల్లర్లు, వ్యాపారులు వాటిని కొనుగోలు చేయడానికి ఇష్టపడటం లేదని పేర్కొన్నారు. అందువల్ల, భవిష్యత్తులో కేవలం వినియోగదారులు, మిల్లర్లు, వ్యాపారులకు ఇష్టమైన.. డిమాండ్ లేని రకాల సాగును క్రమంగా తగ్గించడం మంచిదని అభిప్రాయపడ్డారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికే నిందలు




**హైదరాబాద్, జూన్ 15 (వుదయం) :**

హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశకు కేంద్రం నుండి అనుమతులు సాధించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని, ఇది ఆయన అసమర్థ పాలనకు నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత 71 సార్లు దిల్లీకి వెళ్లినా.. బీజేపీ ప్రభుత్వం ఆయనను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా 'ఎక్స్' (ట్విట్టర్)లో ఒక ప్రకటన విడుదల చేసింది.

ప్రధానిని ప్రశ్నించలేక ప్రతిపక్షంపై నిందలు తెలంగాణ ప్రయోజనాల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని నేరుగా ప్రశ్నించే ధైర్యం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మెట్రో రెండో దశను సాధించడంలో అట్టర్‌ఫ్లాప్ అయినందుకు, అలాగే విజయవంతంగా నడుస్తున్న మొదటి దశను ఆగం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మెట్రోను పూర్తి చేసిన ఘనత కేసీఆర్‌దే హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత ముమ్మాటికీ కేసీఆర్‌దేనని కేటీఆర్ స్పష్టం చేశారు. నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 28 శాతం పనులను కూడా పూర్తి చేయకుండా ప్రాజెక్టును తీవ్ర వివాదాల్లో, చిక్కుల్లో వదిలేసిందని విమర్శించారు. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే, కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు సమకూర్చి, మిగిలిన 72 శాతం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారని గుర్తు చేశారు.

స్వార్థ ప్రయోజనాల కోసమే రూట్ల మార్పు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నగరంలో ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ విస్తరణ మరియు ప్రజల రోజువారీ అవసరాలను శాస్త్రీయంగా పరిశీలించి మెట్రో రెండో దశను ప్రతిపాదించిందని కేటీఆర్ తెలిపారు. కానీ, రేవంత్ రెడ్డి కేవలం తన స్వార్థ ప్రయోజనాల కోసం, రియల్ ఎస్టేట్ దందాల కోసం ఉనికిలో లేని ఒక ఊహాజనిత నగరానికి మెట్రో రెండో దశ రూట్లను మార్చారని ఆరోపించారు. ఎల్‌అండ్‌టీ (L&T) సంస్థపై ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులు, వారి ఆస్తులను కొల్లగొట్టే కుట్రల వల్లే భయపడి ఆ సంస్థ ప్రాజెక్టు నుండి తప్పుకుంటోందని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

# మద్దతు ధర ఆశ చూపించి రైతులకు అన్యాయం

- కేంద్రంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, జూన్ 15 (వుదయం) :**

కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు పంటలను కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కేంద్ర ప్రభుత్వం.. క్షేత్రస్థాయిలో ఎందుకు కొనుగోళ్లు చేపట్టడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిలదీశారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు వస్తాయనే నమ్మకంతో, ఎంతో ఆశగా పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని టీజీ మార్క్‌ఫెడ్ (TG MARKFED) కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోళ్లు, తాజా పరిస్థితులపై ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం అత్యవసర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్లో రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సేకరించిన మొక్కజొన్న పంటలను కాలయాపన చేయకుండా, కేంద్ర ప్రభుత్వం తక్షణమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్నదాతలకు నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.






# హర్మ్యూజ్ జలసంధిపై ఎత్తివేత

**న్యూఢిల్లీ, జూన్ 15 (ఎఎంస్) :**

దీర్ఘకాలంగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైన అమెరికాఇరాన్ వివాదం ఎట్టకేలకు శాంతి ఒప్పందం దిశగా అడుగులు వేయడంపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను ముగించేందుకు ఉభయ పక్షాలు ఒక అంగీకారానికి రావడాన్ని భారత్ పూర్ణాత్మకంగా స్వాగతిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు ఊరట "పశ్చిమాసియాలో చోటుచేసుకున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సుదీర్ఘ ఘర్షణకు తెరదించేలా అమెరికా, ఇరాన్‌లు ఒక అంగీకారానికి రావడం అత్యంత శుభపరిణామం. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడంతో పాటు



అంతర్జాతీయ జలాల్లో స్వేచ్ఛా నౌకాయానం, అంతరాయం లేని వాణిజ్యానికి భరోసా కల్పించడంలో ఈ ఒప్పందం కీలక పాత్ర పోషిస్తుందని భారత్ బలంగా విశ్వసిస్తోంది. భవిష్యత్తులో మరింత సుస్థిరమైన తుది ఒప్పందానికి దారితీసేలా.. మిగిలిన పెండింగ్ అంశాల పైనా ఇరుదేశాల మధ్య సానుకూల చర్చలు కొనసాగుతాయని ఆశిస్తున్నాం" అని ప్రధాని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు జూన్ 19న అధికారికంగా సంతకాలు పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణాన్ని ముగించేలా ఇరాన్‌తో చారిత్రాత్మక ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, ఇరాన్ రాజధాని టెహ్రాన్ సైతం ఈ పరిణామాన్ని ధ్రువీకరించింది.

# ఇరాన్ డిమాండ్లు మాకు రెడ్ లైన్స్

**జెరూసలెం:**

జెరూసలెం/టెహ్రాన్ (అంతర్జాతీయ వార్తా విభాగం): పశ్చిమాసియాలో శాంతి అమెరికాఇరాన్‌ల మధ్య చారిత్రాత్మక డీల్ కుదిరేందుకు సర్వం సిద్ధమైన వేళ.. ఇజ్రాయెల్ ఇందుకు తీవ్ర అడ్డంకిగా మారింది. లెబనాన్‌పై దాడులు పూర్తిగా నిలిపివేస్తేనే తాము ఒప్పందానికి కట్టుబడి ఉంటామని ఇరాన్ (టెహ్రాన్) స్పష్టం చేసినప్పటికీ.. ఇజ్రాయెల్ రక్షణ దళాలు) మాత్రం లెబనాన్‌పై క్షిపణులతో విరుచుకుపడుతూనే ఉన్నాయి. భూభాగాల నుంచి వైదొలిగేది లేదు: రక్షణ మంత్రి కాట్జ్ అమెరికాఇరాన్ మధ్య ఒప్పందం ఇంకా తుది దశకు చేరనందున, గాజా, సిరియా, లెబనాన్‌లలో తాము స్వాధీనం చేసుకున్న ఏ ఒక్క భూభాగం నుండి కూడా వైదొలిగే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ఖచ్చితంగా ప్రకటించారు. హెజ్‌బొల్లా స్థావరాలపై తాము చేస్తున్న దాడులకు ప్రతీకారంగా ఇరాన్ గనుక నేరుగా దాడులకు తెగబడితే, పశ్చిమాసియాలో మళ్లీ తీవ్ర యుద్ధ పరిస్థితులు నెలకొంటాయని ఆయన హెచ్చరించారు. ఇజ్రాయెల్ సార్వభౌమాధికారానికి, స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఇరాన్ చేసే ఏ డిమాండ్‌నైనా తాము 'రెడ్ లైన్' (లక్ష్మణ రేఖ)గానే పరిగణిస్తామని కాట్జ్ స్పష్టం చేశారు.

# స్కూల్ బస్సుల్లో భద్రత 'సున్నా'.. పిల్లల ప్రాణాలతో చెలగాటమా?

*** గద్వాలలో డీటీఓ రాధిక ఆకస్మిక దాడులు.. ఒక ప్రైవేట్ బస్సు సీజ్ పత్రాల్లేవు.. నిబంధనల్లేవు.. విద్యాసంస్థల నిర్లక్ష్యంపై రవాణా శాఖ ఆగ్రహం**



**గద్వాల జూన్ 15(వుదయం బ్యూరో)**

బడి బస్సెక్కిన విద్యార్థుల ప్రయాణంపై రవాణా శాఖ ఉక్కుపాదం మోపింది. నిబంధనలు తుంగలో తొక్కి, ఫిట్‌నెస్ లేని వాహనాలతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై జిల్లా రవాణా అధికారి (డీటీఓ) రాధిక ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్వాల పట్టణ, మండల పరిధిలో సోమవారం ఉదయం ఆమె నేతృత్వంలో రవాణా శాఖ అధికారులు స్కూల్ బస్సులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎమర్జెన్సీ డోర్లు ఎక్కడ? విద్యార్థులను అడిగి తెలుసుకున్న డీటీఓ తనిఖీల్లో భాగంగా బస్సుల్లోకి వెళ్లిన డీటీఓ.. విద్యార్థుల రక్షణ ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే 'ఎమర్జెన్సీ డోర్లు' సక్రమంగా ఉన్నాయా లేదా అని స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వాహనాల ఫిట్‌నెస్, పర్మిట్లు, ఇన్సూరెన్స్ పత్రాలను తనిఖీ చేయగా విద్యాసంస్థల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. ఈ క్రమంలో ఎలాంటి పత్రాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రోడ్డెక్కిన ఒక ప్రముఖ ప్రైవేట్ పాఠశాల బస్సును అధికారులు స్పాట్‌లోనే సీజ్ చేశారు. యాజమాన్యాలకు 'రవాణా' హెచ్చరిక! "విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే.. బస్సులు సీజ్ చేయడమే కాదు, స్కూల్ గుర్తింపు రద్దుకు కూడా వెనుకాడం."— రాధిక, జిల్లా రవాణా అధికారి, గద్వాల. రవాణా నిబంధనలను అక్షరాలా పాటించాల్సిందేనని, ఫిట్‌నెస్ లేని వాహనాలను రోడ్లపైకి తెస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని డీటీఓ యాజమాన్యాలను హెచ్చరించారు. ఈ దాడుల్లో రవాణా శాఖ కానిస్టేబుల్ గోవర్ధన్, హోంగార్డులు ఖుషి, గోవింద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షా ప్రచార సమితి - అన్నదాన కార్యక్రమం



**మహబూబ్ నగర్ జిల్లా.**

అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అధ్వర్యంలో అశోక్ థియేటర్ చౌరస్తాలో అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అమావాస్య అన్నదాన మంటపం వద్ద అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిధి మహబూబ్ నగర్ జిల్లా ముడా చైర్మన్(MUDA) & పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ విచ్చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అన్నప్రసాదం వితరణ చేయటం జరిగింది ఈ కార్యక్రమములో అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు సీమ నరేందర్ ,జిల్లా అధ్యక్షుడు కె.సతీష్ కుమార్ ,కార్యదర్శి ఆరెళ్ల రమేష్ ,రఘురామ్ గౌడ్ ,మంత రవి , శంకర్ ,రాపర్తి శ్రీను ,కోటేశ్వర్ రెడ్డి ,రమేష్ ,కొండల్ , బాలస్వామి దాబుల్ ,సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బీఎల్ఏ సభ్యులకు శిక్షణ శిబిరం కార్యక్రమం



**మహబూబ్ నగర్ జిల్లా.**

మంగళవారం ఉదయం 9:00 గంటలకు సురేష్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్,రాజేంద్ర నగర్మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు ఏ. సంజీవ్ ముదిరాజ్ , ఆధ్వర్యంలో బీఎల్ఏ (BLA) సభ్యులకు శిక్షణ శిబిరం నిర్వహించబడుతుంది
జిల్లాలోని అన్ని బీఎల్ఏలు, బూత్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నలని కోరారు.

# అమావాస్య కావడంతో పాఠశాలకు హాజరుకాని విద్యార్థులు..




**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండల వ్యాప్తంగా సోమవారం ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అమావాస్య ఉన్నందున పాఠశాలకు ఉపాధ్యాయులు తప్ప ఒక విద్యార్థి కూడా హాజరు కాకపోవడం గమనార్హం. మంగళవారం కూడా విద్యార్థులు పాఠశాలకు పంపించకుండా తల్లిదండ్రులు బుధవారం పంపించే ఆలోచనలో ఉన్నారు.

# శారీరక వికలాంగుల బాలుర వసతి గృహం అడ్మిషన్లు దరఖాస్తుల స్వీకరణ

**మహబూబ్ నగర్ జిల్లా.**

ప్రభుత్వ శారీరక వికలాంగుల బాలుర వసతి గృహం మహబూబ్నగర్ మెట్టుగడ్డ 2026 2027 సంవత్సరం అడ్మిషన్స్ ప్రారంభం మూడవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రీమెట్రిక్,పోస్ట్ మాట్రిక్ చదువుతున్న రెగ్యులర్స్ వారు 40% ఆపై అంగవైకల్యం శారీరక దివ్యాంగులు,అంధులు, బధిరులు అడ్మిషన్లకు దరఖాస్తు స్వీకరించబడునని జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం తెలియజేస్తున్నారు.ఇట్టి వసతి గృహములో ప్రవేశము పొందు విద్యార్థులు చదువుచున్న విద్యాసంస్థల నుండి 1.బోనఫైడ్ ధ్రువ పత్రము 2.ఆదాయ ధ్రువ పత్రము 3.కుల ధ్రువ పత్రము 4.సదరం సర్టిఫికెట్ 5.అంగవాకల్యము సూచించే పాస్ ఫోటో సైజ్ ఫోటోలు 6.ఆధార్ కార్డు 7.రెండు పాస్ ఫోటోలు.దరఖాస్తు ఫారం తో పాటు జత చేయాలి ఉమ్మడి జిల్లా వారికి మాత్రమే అడ్మిషన్లు కల్పించబడును.వసతి గృహము నందు ఉచిత భోజనము వసతి రెండు జతల దుస్తులు అందజేయబడును నమూనా దరఖాస్తు ఫారం వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి మహిళా, శిశు, వికలాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టర్ కార్యాలయం సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ :9010299974.

# స్కూల్ బస్సులు.. 'మృత్యు శకటాలు'గా మారకముందే మేల్కొనండి!

*** నిబంధనలు గాల్లోకి.. విద్యార్థుల ప్రాణాలు పణంగా!**
*** గద్వాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల బేఖాతరు**
*** రవాణా అధికారికి పివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య వినతి**



**గద్వాల జూన్ 15 (వుదయం బ్యూరో)**

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు రవాణా శాఖ నిబంధనలను బేఖాతరు చేస్తూ రోడ్లపై మృత్యు శకటాలుగా విహరిస్తున్నాయని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యాలపై ఉక్కుపాదం మోపాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం పివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య నేతృత్వంలో ప్రతినిధి బృందం జిల్లా రవాణా శాఖ అధికారిని కలిసి, తక్షణమే తనిఖీలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా బీరెల్లి దానయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని మెజారిటీ ప్రైవేట్ పాఠశాలల బస్సులకు కనీస 'ఫిట్‌నెస్' (రవాణా యోగ్యత) లేదని, విద్యాసంస్థల యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా విద్యార్థుల రక్షణను గాలికొదిలేశాయని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం.. యాజమాన్యాల ఇష్టారాజ్యం!రోడ్లపై తిరిగేందుకు ఏమాత్రం యోగ్యం కాని కాలం చెల్లిన బస్సుల్లో విద్యార్థులను గొర్రెల మందల్లా తరలిస్తున్నా రవాణా శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కాదని, ముందస్తుగానే ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వాహనాల పర్మిట్లను రద్దు చేయాలని, యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.
ప్రతి బస్సులో ఈ ప్రమాణాలు ఉండి తీరాల్సిందే..సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పాఠశాల బస్సుల్లో కింది భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని పివైఎల్స్పష్టం చేసింది: రక్షణ కవచం: అత్యవసర పరిస్థితుల కోసం ప్రతి వాహనంలోనూ పనిచేసే స్థితిలో ఉన్న అగ్నిమాపక పరికరాలు ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలి. సాంకేతిక నిఘా: విద్యార్థుల కదలికలు, రక్షణ కోసం సీసీ కెమెరాలు, బస్సు ఎక్కడుందో నిరంతరం కనిపెట్టేందుకు వీలుగా జీపీఎస్ జిపిఎస్ వ్యవస్థను తప్పనిసరి చేయాలి. అర్హత గల సిబ్బంది: భారీ వాహనాలు నడిపిన అనుభవం, సరైన లైసెన్స్ ఉన్న డ్రైవర్లను మాత్రమే నియమించాలి. పిల్లలను సురక్షితంగా ఎక్కించేందుకు, దించేందుకు అర్హులైన అటెండర్లు ఉండాలి.అమాయక విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారం చేస్తామంటే ఊరుకునేది లేదు. రవాణా శాఖ తక్షణమే స్పందించి ప్రైవేట్ స్కూల్ బస్సులపై ఉమ్మడి తనిఖీలు చేపట్టాలి. లేనిపక్షంలో విద్యార్థి, యువజన సంఘాలను ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తాం. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కమిటీ ప్రతినిధులు, పలువురు బాధ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన నూతన విద్యా సంవత్సరం

**నారాయణపేట టౌన్ జూన్15 (వుదయం ప్రతినిధి)**



2026 2027 నూతన విద్యా సంవత్సరంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజముద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. నూతన విద్యా సంవత్సరమును పురస్కరించుకొని పాఠశాలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులపై పుష్పాలు చల్లుతూ గులాబీ పూలను చేతికి అందిస్తూ ఘనంగా విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం స్వాగతం తెలిపారు. విద్యార్థులు కృతజ్ఞతా భావంతో ఉపాధ్యాయ బృందం కు ధన్యవాదాలు తెలుపుతూ పాదాభివందనం చేస్తూ పాఠశాలలోకి ప్రవేశించారు. అంతకుముందు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రతి తరగతి గదిని నిశితంగా పరిశీలిస్తూ ఎలాంటి క్రిమి కీటకాలు లేవని నిర్ధారించిన తర్వాత విద్యార్థులను తరగతి గదిలోకి పంపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి నిత్యం క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని ప్రతి రోజు ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను నేర్చుకొని ఉన్నత స్థాయికి రావాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వము అందజేస్తున్న పుస్తకాలు, నోటు పుస్తకాలు అందచేశారు. ప్రభుత్వ సూచనల మేరకు పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కురుమయ్య, జనార్ధన్ రెడ్డి,శ్రీనివాస్, మాధవి, రమేష్ తిమ్మప్ప, హేమా,మీనా కుమారి పాల్గొన్నారు.

# ప్రజావాణికి 20 ఫిర్యాదులు

**నారాయణపేట టౌన్ జూన్15 (వుదయం ప్రతినిధి)**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఆర్.ఓ. రాజేశ్వరి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మక్తల్ మున్సిపల్ కమిషనర్ ఎస్సీ హాస్టల్ తనిఖీ చేయాలని ఆదేశించారు. స్కూల్స్, రెసిడెన్షియల్ హాస్టల్, కళాశాల లు ప్రారంభం అయినందున వాటిని తనిఖీ చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఆహార నాణ్యత పై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. సర్ స్టార్ట్ అవుతున్నది న్యూ రోల్ నమోదు తయారు చేయాలన్నారు. బిఎల్ఓ లకు సంబంధించిన శిక్షణ ఇవ్వాలన్నారు. వీఐపీ లిస్టు తయారు చేయాలని, హౌసింగ్ రివ్యూ నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్ జూన్15 (వుదయం ప్రతినిధి)**



ప్రజావాణిలో వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు ఆయన భరోసా ఇచ్చారు.జిల్లా అధికారులు సమావేశం లో స్థానిక సంస్థల కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికీ చాలా శాఖలలో ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, ఎంపిడిఓ, కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్కువగా ప్రజావాణి ఫైలు పెండింగ్లో ఉన్నాయని,వాటిని తక్షణమే పరిష్కరించి వెంటనే ప్రజావాణి పోర్టల్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.కొన్ని శాఖల అధికారులు ప్రజావాణి పోర్టల్ లో ఇంకా లాగిన్ చేయలేదని గుర్తు చేశారు. ఆయా శాఖల అధికారులు వెంటనే లాగిన్ చేసుకొని ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించి, వెంటనే అప్డేట్ చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ముందస్తు సమాచారం ఇవ్వకుండా గైర్హాజరు అయ్యే వారిపై కఠిన చర్యలు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల బలోపేతం, నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం అధికారులకు వివరించారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల చేరికలను పెంచేందుకు జూన్ 13 నుంచి 19 వరకు అమ్మ మాట - అంగన్వాడి బాట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు కమ్యూనిటీ భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో కలిసి అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల అమలుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందించాలని జరీనా బేగం కోరారు.అదేవిధంగా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలన లక్ష్యంగా నషాముక్త్ భారత్ అభియాన్ - వికసిత్ భారత్ కి పహచాన్ కార్యక్రమాన్ని జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 17న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, ఎక్సైజ్, ఎన్ఎస్ఎస్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు.
జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సే నో టు డ్రగ్స్ అంశంపై విద్యార్థులతో వాదోపవాద పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై చేపట్టే ఈ అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు చురుకుగా పాల్గొని సహకారం అందించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, జడ్. పి. సి. ఈ.ఓ, ఇంచార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**- ప్రజావాణికి 55 దరఖాస్తులు**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల జూన్ 15 (వుదయం ప్రతినిధి)**

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులలో 32 శాతం పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ వారం ప్రజావాణికి మొత్తం 55 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ లొ నమోదు చేయడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సంబంధిత వెబ్ సైట్ నుంచి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించాల్సి ఉందన్నారు. సర్వే, రెవెన్యూ, హౌసింగ్, పంచాయతీరాజ్, మున్సిపల్, డిఆర్డిఏ, విద్యుత్ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజావాణి అర్జీలు రావడం జరిగిందని, సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైనందున మండలాల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలను సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా కనీసం 20 శాతం ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారులందరూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చేరేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమై నందున రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ముందుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు హైదరాబాదు నుంచి వచ్చిన ప్రజావాణి సమన్వయకర్త సహదేవ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజావాణి దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించకుంటే సంబంధిత శాఖల నుంచి అర్జీలను కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజావాణిపై జిల్లా నుంచి ముగ్గురు అధికారులకు శిక్షణ ఇచ్చారని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రెవిన్యూ శాఖలో అత్యధికంగా అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, భూ సమస్యలను ఎలాంటి ఇబ్బందులు రాకుండా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం ప్రజావాణిని రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నారని రాబోవు రోజుల్లో మండల స్థాయిలోనూ నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంట మాతల తొలగింపుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**నాగర్ కర్నూల్, జూన్ 15 (వుదయం ప్రతినిధి)**

నాగర్‌కర్నూల్ పట్టణంలోని సంజయ్‌నగర్ కాలనీలో ఉన్న యూపీఎస్ పాఠశాలలో గత 15 సంవత్సరాలుగా వంట మాతలుగా విధులు నిర్వహిస్తున్న ముగ్గురు మహిళలు తమను అన్యాయంగా తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుదారులు సొప్పరి అలివేల, సొప్పరి ఇందిరమ్మ, నర్సింహమ్మలు తెలిపిన వివరాల ప్రకారం, తాము గత 15 సంవత్సరాలుగా ఎలాంటి ఫిర్యాదులు లేకుండా వంట మాతలుగా సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే ఇటీవల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్, 16వ వార్డు కౌన్సిలర్ కె. సింధు, ఏపీసీ చైర్మన్ యు. సాయిలత కలిసి తమను విధుల నుంచి తొలగించేందుకు తీర్మానం చేశారని ఆరోపించారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని వారు తెలిపారు.తమ సేవా కాలంలో ఎటువంటి పొరపాట్లు చేయలేదని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేశామని వంట మాతలు పేర్కొన్నారు. తమపై ఉద్దేశపూర్వకంగానే చర్యలు తీసుకునేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు తమకు వ్యతిరేకంగా చేసిన తీర్మాన పత్రం ప్రతిని కూడా జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు వెల్లడించారు.తమపై వచ్చిన ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, తాము ఎలాంటి తప్పు చేయలేదని నిర్ధారించి న్యాయం చేయాలని వంట మాతలు కోరారు. అలాగే తమను తిరిగి విధుల్లో కొనసాగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు.ఈ వ్యవహారంలో జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని వాస్తవ పరిస్థితులను పరిశీలించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని బాధిత వంట మాతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# సోమావతి అమావాస్య వేళ సైకత రామలింగేశ్వర స్వామివారి నిజరూప దర్శనం

**వుదయం ,సిద్దిపేట (జూన్ 15)**

సిద్దిపేట జిల్లా అక్కర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని కూడవెల్లి శ్రీ సైకత రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో అధిక జ్యేష్ఠ మాస సోమావతి అమావాస్య పురస్కరించుకొని స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంకేత్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సోమావతి అమావాస్య సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా సాగాయి.



# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**- చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్**

**వుదయం, సిద్దిపేట (జూన్ 15)**




బడి ఈడు వయస్సు కలిగిన ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలో ఉండి విద్యను అభ్యసించాలని చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ అన్నారు.సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కల్పిస్తూ పోస్టర్‌ను విడుదల చేసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు అని, పిల్లలను చదువుకు దూరం చేయడం వారి భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక కారణాలతో చదువుకు దూరమవుతున్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు విద్యే ప్రధాన ఆయుధమని, పిల్లలను పనుల్లో నిమగ్నం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు వంటి సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల మానేసిన పిల్లలు, బాల కార్మికులు లేదా ఇతర కారణాలతో విద్యకు దూరమైన పిల్లల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యూత్ సభ్యులు రాజు గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజం మొత్తం బాధ్యత వహించాలి: మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**ముషీరాబాద్,జూన్15(వుదయం)**




బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, తల్లిదండ్రులు, ప్రజలు సమిష్టిగా ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలంటే వారిని పనుల్లోకి కాకుండా పాఠశాలల్లోకి పంపాలని ఆయన స్పష్టం చేశారు.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. వినోద్, కార్మిక శాఖ ఇన్‌ఛార్జ్ కమిషనర్ హరిచందనతో పాటు పలువురు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బాల్యం అనేది ప్రతి చిన్నారి హక్కు అని, ఆర్థిక ఇబ్బందుల పేరుతో చిన్నారులను పనుల్లో నిమగ్నం చేయడం వారి భవిష్యత్తును చీకటిలోకి నెట్టడమేనని అన్నారు. చదువుకోవాల్సిన వయస్సులో పిల్లలను పనుల్లో పెట్టడం వల్ల వారి కలలు, ఆశలు, లక్ష్యాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో కార్మిక శాఖ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడిన మంత్రి, ఈ సమస్యను పూర్తిగా రూపుమాపాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారిని విద్యా వ్యవస్థలోకి తీసుకురావడంలో సహకరించాలని కోరారు.స్వచ్ఛంద సేవా సంస్థలు మరింత చొరవ చూపి బాల కార్మికులను గుర్తించి వారికి విద్య, సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడినప్పుడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యం సాకారమవుతుందని పేర్కొన్నారు.ఈ అవగాహన సదస్సులో బాల కార్మిక వ్యవస్థ వల్ల కలిగే అనర్థాలు, చిన్నారుల హక్కులు, విద్య ప్రాముఖ్యతపై విస్తృతంగా చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# గ్రేటర్ హైదరాబాద్



## కల్వకుంట సొసైటీ చైర్మన్‌గా మహేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండలం కల్వకుంట సొసైటీ చైర్మన్‌గా రావిపల్లి మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా కాసా రాజేశంను నియమించారు.ఈ సందర్భంగా సీఈవో మల్లారెడ్డి మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి కృషికి తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నారా గౌడ్,ముత్యాల మధుసూదన్ రెడ్డి,మైపాల్, రావిపల్లి రవీందర్ రెడ్డి, గన్నారం వెంకట్ గౌడ్, విట్టల్, రాములు, ఆపరేటర్ రమేష్, తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారిని కూడా స్వయంగా ఆహ్వానిస్తానన్న మంత్రి




**హైదరాబాద్:** మహిళా సాధికారత, సామాజిక అభివృద్ధి మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో నారి నిర్మాణ్ ఫౌండర్ & చైర్మన్ శ్రీ మాదిరెడ్డి జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "రైజింగ్ తెలంగాణ CSR అవార్డ్స్ - 2026" కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కార్యక్రమం వివరాలను మంత్రి సీతక్క గారికి మాదిరెడ్డి జగన్నాథం వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 3,000 నుండి 4,000 మంది మహిళల సమక్షంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని మంత్రి అభినందిస్తూ, మహిళా సాధికారత కోసం నారి నిర్మాణ్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలి" అనే మహత్తర లక్ష్య సాధనలో భాగంగా నారి నిర్మాణ్ రాష్ట్రవ్యాప్తంగా మహిళలను చైతన్యపరుస్తూ, వారి ఆర్థిక స్వావలంబన కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆశయాలకు బలమైన సహకారం అందిస్తోందని మంత్రి సీతక్క తెలిపారు.అంతేకాకుండా, ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని కూడా తాను స్వయంగా ఆహ్వానిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహానికి దోహదపడే ఇటువంటి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు .ఈ సందర్భంగా నారి నిర్మాణ్ ఫౌండర్ & చైర్మన్ శ్రీ మాదిరెడ్డి జగన్నాథం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి విజన్‌కు అనుగుణంగా తెలంగాణలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, వ్యాపార రంగంలో ప్రోత్సహించడం లక్ష్యంగా నారి నిర్మాణ్ పనిచేస్తోందన్నారు. రైజింగ్ తెలంగాణ CSR అవార్డ్స్ - 2026 ద్వారా మహిళా సాధికారత, సామాజిక సేవ మరియు CSR రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న సంస్థలు, వ్యక్తులను సత్కరించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీజీ పీసీసీ కార్యదర్శి గంటా సత్యనారాయణ రెడ్డి, గాంధీ భవన్ ట్రస్టీ మరియు ట్రైఫెడ్ మాజీ చైర్మన్ ఎం. సూర్య నాయక్, హద్యాస్ మీడియా చైర్‌పర్సన్ పవిత్ర మాదిరెడ్డి, హద్యాస్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ పవన్ కుమార్, ఐకానిక్ రియాలిటీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్, హద్యాస్ మీడియా ప్రతినిధులు మరియు నారి నిర్మాణ్ సభ్యులు పాల్గొన్నారు.

## వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**జిన్నారం జూన్ 15 (వుదయం ప్రతినిధి)**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ తాన్య సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదని సూచించారు. తద్వారా కలిగే అనర్థాలపై స్థానికులకు వివరించారు. ఇల్లు చుట్టు పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో బ్యాంకర్ల స్టాల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి




**వుదయం, సిద్దిపేట( జూన్ 15)**

జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి, ఐఏఎస్ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన బ్యాంకర్ల అవగాహన స్టాల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా వివిధ బ్యాంకింగ్ ఉత్పత్తులు, రుణ పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల వివరాలను ఆమె పరిశీలించారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈ, విద్యా రంగాలకు సంబంధించిన రుణాల మంజూరులో బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రైతులు, యువతతో పాటు అర్హులైన లబ్ధిదారులు బ్యాంకులు అందిస్తున్న రుణ పథకాలు, ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, రుణాలు, బీమా, డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడం అభినందనీయమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ బి. హరి బాబు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య రంగంలో ఐక్యపోరాటాలు

**- బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి.. సమస్యలు పరిష్కరించకుంటే ఐక్య పోరాటాలు తప్పవు!**

**హైదరాబాద్, జూన్ 15 (వుదయం ప్రతినిధి) :**



వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం హైదరాబాద్‌లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ పలు ముఖ్యమైన డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.బడ్జెట్ కేటాయింపులు: రాష్ట్ర ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు బడ్జెట్‌లో వైద్య ఆరోగ్య రంగానికి అధిక నిధులు కేటాయించాలి.ఉద్యోగాల భర్తీ, క్రమబద్ధీకరణ ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేసి పని ఒత్తిడి తగ్గించాలి. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. వేతనాలు, పీఆర్సీ 104 ఉద్యోగులకు రావలసిన 15 నెలల పెండింగ్ వేతనాలు, అన్ని కేడర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. 2023 జూలై 1 నుండి రావలసిన రెండవ పీఆర్సీని 51% ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. అలాగే పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ప్రతినిధులు హెచ్చరించారు. అనంతరం ఈ తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక: సమావేశం అనంతరం యూనియన్ నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్,రాష్ట్ర కోశాధికారి వి.భూలక్ష్మి ఈ కమిటీతో పాటు ఉపాధ్యక్షులుగా కే బలరాం, ఏ కవిత, జే సుధాకర్, వి విజయవర్ధన్ రాజు, జె కొండల్ రావు, ఎస్ హరిశంకర్; కార్యదర్శులుగా ఎస్ నవీన్ కుమార్, ఎం యాదగిరి, డి కీరణ్మయి, కె.రమేష్, గిరి యాదయ్య, ఏం ఆదిత్య, 33 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రక్తదాతల దినోత్సవం: భారీ రక్తదాన శిబిరం

.సమాజ సేవలో ముందంజలో నిలిచిన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది
.అవసరమైన వారి ప్రాణాలను కాపాడేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన రక్తదాతలు
.నాయకత్వం, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిన మానవతా కార్యక్రమం



శంకర్‌పల్లి, జూన్ 15 (వుదయం): ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ విద్యాసంస్థ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. విద్యను కేవలం పాఠ్యాంశాలకు పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.సమాజంపై సానుకూల ప్రభావం చూపే నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మహిళలు, చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ ప్రభుత్వ వైద్యశాలతో పాటు సేవా కార్యక్రమాలలో ముందుండే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని విద్యాసంస్థ ప్రాంగణంలో నిర్వహించారు.రక్త నిల్వలను పెంచడం, అత్యవసర పరిస్థితుల్లో రోగులకు అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచడం, రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జాతీయ చైతన్యం, సామాజిక బాధ్యతాభావాన్ని పెంపొందించేందుకు పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించింది.అధ్యాపకుల మార్గదర్శకత్వంలో విద్యార్థి నాయకులు కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు.రక్తదాతల నమోదు నుంచి శిబిర నిర్వహణ వరకు ప్రతి అంశాన్ని క్రమబద్ధంగా నిర్వహిస్తూ తమ నిర్వహణా నైపుణ్యాలను చాటిచెప్పారు.రక్తదాన శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేశారు.సమాజ సేవలో భాగస్వాములు కావాలనే తపనతో అనేక మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.రక్తదానం చేయడానికి వచ్చిన వారి సంఖ్య అధికంగా ఉండటంతో కేంద్రం వద్ద పొడవైన క్యూలు కనిపించాయి.ఈ దృశ్యాలు అవసరమైన వారి ప్రాణాలను కాపాడాలనే మానవతా దృక్పథాన్ని ప్రతిబింబించాయి.వైద్య నిపుణుల బృందాలు ప్రతి రక్తదాతకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పూర్తి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ రక్త సేకరణ ప్రక్రియను చేపట్టాయి.కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు సహకరించిన సేవా సంస్థ ప్రతినిధులు విద్యార్థులు చూపిన క్రమశిక్షణ, సమన్వయం, సేవాభావాన్ని ప్రత్యేకంగా అభినందించారు.మహిళలు, చిన్నారుల చికిత్సకు ఈ రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.సమాజంలో ఉన్న అత్యవసర అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుకు రావడమే నిజమైన నాయకత్వమని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది.విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసికట్టుగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం మానవతా విలువలకు అద్దం పట్టింది.పుస్తకాల పరిధిని దాటి సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయడం ద్వారా బాధ్యతాయుత పౌరసత్వానికి, సేవా భావానికి ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది.

## చందిప్ప ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్



**.పాఠశాల పరిశుభ్రత, ఉపాధ్యాయుల హాజరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు**

**.- గ్రామపంచాయతీ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు**

**శంకర్‌పల్లి, జూన్ 15 (వుదయం):**

శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వి. ప్రవీణ్ కుమార్ సోమవారం మండలంలోని చందిప్ప గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పాఠశాలలో విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ ఉపాధ్యాయులతో మాట్లాడారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించిన ఎంపీడీవో, విధులకు సమయపాలనతో హాజరుకావాలని సూచించారు.విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.పాఠశాలలో విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని పేర్కొన్నారు.పాఠశాల ఆవరణ, తరగతి గదులు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించిన ప్రవీణ్ కుమార్, పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రోజు పర్యవేక్షణ జరగాలని సూచించారు. పాఠశాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అనంతరం చందిప్ప గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో, అక్కడి పరిపాలనా కార్యకలాపాలను సమీక్షించారు. అలాగే గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు.లబ్ధిదారులకు నాణ్యతతో కూడిన గృహాలు అందేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికార్జున్, హౌసింగ్ ఏఈ లావణ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రక్షణగా కట్టుకున్న చీరే ప్రాణాలు తీసింది..!

**వుదయం, సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న తడ్కాపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పనులు చేస్తుండగా రోటవేటర్‌లో చీర కొంగు చిక్కుకోవడంతో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన మంతూరి నరేష్, విజయ దంపతులు వ్యవసాయ పనుల కోసం తమ పొలంలో ట్రాక్టర్‌కు రోటవేటర్ అమర్చి దుక్కి దున్నుతున్నారు. ఈ సమయంలో ట్రాక్టర్ నడుపుతున్న భర్త పక్కన విజయ కూర్చుని వెళ్తుండగా, ఆమె చీర కొంగు రోటవేటర్‌కు అనుసంధానమైన PTO షాఫ్ట్‌లో చిక్కుకుంది. దీంతో ఆమె ఒక్కసారిగా యంత్రంలోకి లాగబడింది.వెంటనే ట్రాక్టర్‌ను ఆపేందుకు నరేష్ ప్రయత్నించినప్పటికీ అప్పటికే తీవ్ర గాయాలపాలైన విజయ అక్కడికక్కడే మృతి చెందింది. భర్త కళ్ల ముందే ఈ ఘటన జరగడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతురాలికి ముగ్గురు చిన్నారులు ఉన్నారు. తల్లి మృతితో వారి కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.ఈ ఘటన నేపథ్యంలో వ్యవసాయ యంత్రాల వినియోగంలో రైతులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ట్రాక్టర్‌పై డ్రైవర్ తప్ప మరెవరూ ప్రయాణించకూడదని, PTO షాఫ్ట్‌లకు రక్షణ కవర్లు అమర్చాలని, వదులుగా ఉండే దుస్తులతో యంత్రాల సమీపంలో ఉండకూడదని హెచ్చరిస్తున్నారు.గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

## నీటి కొరత లేకుండా చూసుకుంటాం. ఏఈ



**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండలంలోని బచ్చు రాజ్ పల్లి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలను సోమవారం సందర్శించామని మిషన్ భగీరథ ఏ ఈ బిక్షపతి అన్నారు. పాఠశాలలో గల తాగునీటి వసతులను మరియు నల్లాలను మరియు సంపును ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించడం జరిగింది. పాఠశాలలో ఎటువంటి త్రాగునీటి ఎద్దడి లేకుండా ఉండడానికి తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాము పాఠశాల బృందం అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## పున:ర్ ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలు




**సందడి చేసిన నూతన విద్యార్థులు**

**జిన్నారం జూన్ 15 (వుదయం ప్రతినిధి)**

జిన్నారం గడ్డపోతారం మున్సిపాలిటీల తోపాటు బొల్లారం డివిజన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు సోమవారం తెరుచుకున్నాయి. బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నూతన విద్యార్థులకు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థులు బారులు తీరారు. ప్రైవేటు బడులకు పోటీగా ప్రభుత్వ బడులు అందిస్తున్న నాణ్యమైన విద్య వసతులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల హెచ్ఎం అంజయ్య కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ స్వాతి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లవల్లిలో కాంగ్రెస్‌కు షాక్..

### బీఆర్ఎస్‌లోకి ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు...



**రామచంద్రపురం/గుమ్మడిదల జూన్ 15(వుదయం)**

గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు సోమవారం బీఆర్ఎస్ జకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గుమ్మడిదల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పోచయ్య, గ్రామ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరినవారిలో మధు, హర్ష, అనిల్ కుమార్, అరుణ్ తేజ, సాయి, శ్రీకాంత్, శ్రీను, హరీష్, నరేష్, సాజిద్ ఖాన్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE 15 ADDITIONAL CIVIL JUDGE-CUM-V ADDITIONAL JUDICIAL MAGISTRATE ; MEDCHAL-MALKAJGIRI DISTRIC?AT MEDIPALLY.**
**OS NO: 212 OF 2026**

**Between:**
**1)K.M.Malini,** W/o.Rayi David Vidyasagar, Aged 62 years, Occ:House wife,
**2)Keren Sucharita Rayi,** D/o.Rayi David Vidyasagar, aged 30 years, Occ:Employee, Both are residing at Flat No:207, B-Block may flower Heights, Opp:Noma Function Hall, Mallapur, VTC: Uppal, (PO), Nacharam, K.V.Ranga Reddy District TS 500 076
**...Plaintiffs**
**AND**
1)Paul Sujith Rayi, S/o.Rayi David Vidyasagar, aged 31 years, Occ: Employee, R/o.Flat No: 207, B-B-Block may flower Heights, Opposite Noma Function Hall, Mallapur VTC:Uppal,,Nacharam, K.V.Ranga Reddy District Presently residing at 2290, Country Rte 2#295, Pulaski, NY13142 USA.
2)The Thasildar, Uppal Mandal, Office situated at Uppal, Medchal-Malkajgiri Dist.,
3)All Concerned.
**...Defendants**
TO
THE ALL CONCERNED
Please take notice that the Plaintiffs above named filed the above suit for Declaration, to declare them as the legal heirs of the deceased Sri.Rayi David Vidyasagar, son of Late R.R.Sundara Rao, who died intestate on 28-11-2024 in respect mutation and for enjoyment of estte of the deceased David Vidya Sagar Rayi, The said suit stands posted to 03-07-2026, if any person/s is/are claiming to be the legal heirs of the said deceased, OR, having any objection in granting the said Decree, may appear before the above said court on the said date at 10.30 a.m., either in person or through your Advocate and submit your contentions with documentary evidence. Failing which, the matter will be heard and decidedexparte.
***(BY ORDER OF THE COURT)***
Sd/-
**V.V.S.SATYANARAYANA,(1840/93)**
**M.VENKATESWAR RAO**
**ADVOCATES**
**Plot No:108/C, Eshwaripuri Colony, Hi-Tension Road, SainikpuriColony, Medchal-Malkajgiri District**
**Cell No:9849005215044, Telangana.**
**Cell No.92477 80549**

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 4311 of 2022

Between:
M/s. ICICI Bank Limited
A Body corporate, Incorporated and registered under the Indian Companies Act, 1956 and licensed as a Bank under the Banking Regulation Act, 1949 and having its registered Office at "Landmark", Race Course Circle, Vadodara- 390007.
Having its Regional Processing Center, 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairatabad Rd, Taj Enclave, Khairatabad, Hyderabad, Telangana- 500004, Rep. by its Authorized Representative & G.P.A. holder Mr. Ravi Ranjan Ojha S/o Suresh Kumar Ojha, Age: 33 yrs., Occ: Manager, (Emp No. 405377) ICICI Bank. ...Plaintiff
And
Shaik Jubeda Begum S/o Mastan Valli Shaik, R/o H.No. 2-10-55, Kumar Baasti, Uppal, Beside Mahankali Temple, Hyderabad
...Defendant

To,
Shaik Jubeda Begum S/o Mastan Valli Shaik, R/o H.No. 2-10-55, Kumar Baasti, Uppal, Beside Mahankali Temple, Hyderabad

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on 17.07.2026 for your appearance. You are hereby informed to appear in the Court at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.
(By order of the Court)
C. V. Srinath
Advocate
Office No. 403 & 404,
Legend Commercial Complex,
Barkatpura, Hyde- 27.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. NO. 5376 OF 2023

Between:-
M/s ICICI BANK LIMITED
A Body corporate, Incorporated and registered under the Indian Companies Act, 1956 and licensed as a Bank under the Banking Regulation Act 1949 and having its registered Office at "Landmark", Race Course Circle, Vadodara-390007
Having its Regional Processing Center, 6-2-1012, TGV Mansions, Opp Institution of Engineers, Khairatabad Rd, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana 500004. ...Plaintiff
And
PULIGILLA SURESH RAO, S/O. AILESHAWAR RAO, AGE: 33 YEARS, OCC: NOT KNOWN, R/O. H.NO. 5-5-8/3, KOMMANI GADDA, KUKATPALLY, RANGAREDDY, 500052.
...Defendant

To,
PULIGILLA SURESH RAO, S/O. AILESHAWAR RAO, AGE: 33 YEARS, OCC: NOT KNOWN, R/O. H.NO. 5-5-8/3, KOMMANI GADDA, KUKATPALLY, RANGAREDDY, 500052.

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on 22.07.2026 for your appearance. You are hereby informed to appear in the Court at 10:30AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.
(By order of the Court)
C. V. Srinath
Advocate
Office No. 403 & 404,
Legend Commercial Complex,
Barkatpura, Hyde- 27.

**IN THE COURT OF THE V- JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**OS.NO.641 OF 2026**
**Between:**
**1. Mrs. Sunkara Kanaka Durga Rani,**
W/o. Late Mr. Sunkara Siva Rama Krishna Prasad, A/o. 65 years, R/o. 8-4-300/3 and 3/1, Flat No.3502, Vasavi Brindavanam, Fathe Nagar. Erragadda, Sanathnagar, Hyderabad Telangana-500018.
2. **Mrs. Sunkara Suneetha,**
D/o. Late Mr. Sunkara Siva Rama Krishna Prasad, A/o. 46 years, R/o. 2-140, Plot No.16 &17, Bhavani Residency, Chinna Avutapalli, Gannavaram Mandal, Chinna Avutapalli, Krishna District, Andhra Pradesh-521286. Also presently residing at, 22325 Valencia Dr, Little Elm Texas - 75068
3. **Mrs. Sunkara Sowmini,**
D/o. Late Mr. Sunkara Siva Rama Krishna Prasad, A/o. 45 years, R/o. 8-3-677/33 Sri Krishnadevaraya Nagar, HDFC Bank ATM, Yellareddyguda, Hyderabad, Telangana - 500073
4. **Mrs. Kolasani Mallika,**
D/o Late Mr. Sunakara Siva Rama Krishna Prasad, A/0.43 Years, R/o. 8-4-300/3, Tower-3, F.No-3604, Vasavi Brindavanam, Hyderabad, Telangana-500018.
...**Plaintiffs**
**AND**
**1. The Tehsildar,**
Khairthabad Mandal,
Hyderabad District.
**2. ALL CONCERNED**
**...Defendants**
To
The above named Plaintiffs have filed the above Original Suit bearing O.S.No.641OF 2026 on the file of the HON'BLE COURT OF THE IV- JUNIOR CIVIL JUDGE , CITY CIVIL COURT, AT HYDERABAD for Declaration of Legal Heirs. Plase take notice that the above O.S is stands posted to 02-07-2026 for your appear in person or through Counsel, the above sut will be heard and determined accordingly.
***(BY ORDER OF THE COURT)***
Sd/-
**ADAPA V SUBBARAYUDU**
**ADAPA LAKSHMIKANTAM,**
**Advocates**
**FINNLEX LAW LLP**
**#403, 4TH Floor, Aalts A&M Trade center, Himayat Nagar Hyderabad-29**
**Ph. No. 9908099555**



" అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం ముగిసేలా డీల్ కుదరటాన్ని స్వాగతిస్తున్నాం. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించటం, స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి భరోసా కల్పించటంలో ఈ పరిణామం సాయపడుతుందని భారత్ బలంగా విశ్వసిస్తోంది. సుస్థిరమైన తుది ఒప్పందానికి దారి తీసేలా, మిగిలిన అంశాలపైనా చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాం... "

- -ప్రధాని నరేంద్రమోడీ

## వే'మన' పద్యం

అల్పజాతి వాని కధికార మిచ్చిన
దొడ్డవారినెల్ల తొలగగొట్టు
చెప్పు తినెడు కుక్క చెరకు తీపెరుగునా?
విశ్వదాభిరామ! వినుర వేమ



## సంపాదకీయం

# యువత కన్నెర్ర చేస్తే...

ఒకవైపు ఉద్యోగాలు లేవు. మరోవైపు ఉన్నత విద్యకు ద్వారాలుగా భావించే పరీక్షలకు భద్రత లేదు. లక్షలాది మంది యువతకు భవిష్యత్తు లేదు. మరి నిరుద్యోగులు ఏం చేయాలి? నీట్ వంటి పరీక్షలు లీకేజీలకు బలవుతుంటే, సంవత్సరాల శ్రమతో సిద్ధమైన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే, బాధ్యత వహించాల్సిన పాలకులు తప్పించుకుంటుంటే విద్యార్థి యువత ఇంకేం చేస్తుంది? వారికీ ఆగ్రహం, ఆవేదన ఉంటాయి. వాటికి ప్రతిబింబమే మొన్న ఢిల్లీ 'జంతర్ మంతర్' వద్ద వినిపించిన నిరసన స్వరం. వేలాది మంది విద్యార్థులు, యువకులు, పాల్గొని నినదించడం సాధారణ పరిణామం కాదు, ఎన్నో ఏండ్ల నుంచి వారిలో దాగున్న నిరాశ, నిస్పృహలకు సంకేతం. ప్రధాని నరేంద్ర మోడీ 2014 ఎన్నికల సమయంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆ లెక్కన ఇప్పటి వరకు ఇరవై నాలుగు కోట్లకు పైగా ఉద్యోగాలు ఇవ్వాలి. మరి ఇచ్చారా? లేదన్న సంగతి యువత నినాదంలోనే తెలుస్తోంది. పిఎల్ఎఫ్ఎస్ అధికారిక గణాంకాలు నిరుద్యోగిత రేటు 3.1శాతం మాత్రమే ఉన్నట్టు చెబుతున్నా, అదే నివేదికలో పదిహేను నుంచి ఇరవై ఏళ్ల యువతది 9.9శాతంగా ఉందని పేర్కొంది.కానీ స్వతంత్ర సర్వేలు అధికారిక సంఖ్య కంటే దాదాపు రెండింతలు ఎక్కువే ఉంటుందని చెప్పాయి. కనీసం వాస్తవాల్ని కూడా అంగీకరించని పాలన మనది. నిరుద్యోగం సామాజిక సమస్యగా మారడానికి కేంద్రమే కారణం. లక్షలాది ఖాళీలు పేరుకుపోయాయి. వాటిని భర్తీ చేయకపోగా 'మిర్చీలు, పకోడీలు' అమ్ముకోవడం కూడా ఒక ఉద్యోగమేనని సెలవిచ్చారు మన పాలకులు. వారిని నమ్మి ఓటేసినందుకు మిర్చీలు, పకోడీలు అమ్ముకుంటూ బతకాలా? ఇప్పటికే మోడీ పాలనలో ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయి, కార్మికులు రోడ్డున పడ్డారు. వారి కుటుంబాల పరిస్థితేమిటి? దేశ అభివృద్ధికి, తమ భవిష్యత్తుకు యువత విద్యనే ఆయుధంగా భావించింది. నీట్, జేఈఈ, యూపీఎస్సీ, ఎస్ఎస్సీ వంటి పరీక్షలకు సంవత్సరాల తరబడి సిద్ధమవుతోంది. కానీ ఒక పరీక్ష లీక్ అయితే వారి భవిష్యత్తే ప్రశ్నార్థకమవుతోంది. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కావడంతో పరీక్ష రద్దయి మళ్లీ నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ మరో విషాదకరమైన విషయం, విద్యార్థుల ప్రాణాలు పోతుండడం. కేరళలో పంతొమ్మిదేళ్ల ఐజా ఆర్. మహేశ్ అనే విద్యార్థిని నీట్ పరీక్ష ఒత్తిడి, అనిశ్చితి మధ్య ఆత్మహత్య చేసుకుంది.కుటుంబ సభ్యులు ఆమెను వైద్యురాలిగా చూడాలని కలలు కన్నారు. కానీ ప్రశ్నాపత్రాల లీకేజీ, మళ్లీ పరీక్ష, మానసిక ఒత్తిడి చివరకు ఆమె ప్రాణాన్ని బలిగొన్నాయి. ఒక్క ఐజా మాత్రమే కాదు. నీట్ లీకేజీ తర్వాత ఐదుగురు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ మరణాలకు బాధ్యత ఎవరిదో వేరే చెప్పనక్కర్లేదు! ఇదేకాదు, గత కొన్నేళ్లుగా నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షల ఒత్తిడితో దేశవ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం ఛిన్నాభిన్నమవుతోంది. ఒక తల్లి కన్నీళ్లు, ఒక తండ్రి విరిగిపోయిన ఆశలు, ఒక చెల్లి లేదా తమ్ముడి కోల్పోయిన బంధం దాగి ఉంటుంది. కానీ ప్రభుత్వాలు మాత్రం వీటిని గణాంకాలుగానే చూడటం విచారకరం. లీకేజీ వ్యవహారంలో సీబీఐ దర్యాప్తు కొనసాగుతుండగా అరెస్టులు కూడా జరిగాయి. నిందితుడు ఆరెస్సెస్ సంబంధికుడని తేలింది. కానీ, కేంద్రం బాధ్యత నుంచి తప్పించుకుంటోంది. 'ఈ లీకేజీ వ్యవహారంతో నాకేం సంబంధం, ఏదైనా ఉంటే అధికార యంత్రాంగం చూసుకుంటుంది' అన్నట్టు కేంద్ర విద్యామంత్రి ధోరణి ఉంది. ఇలాంటి నేతలు ఉన్నప్పుడు విద్యార్థులు వీధుల్లోకి రాకుండా ఏం చేస్తారు? వారికి కావాల్సింది న్యాయం. అందుకే జంతర్ మంతర్ వద్ద యువత చేపట్టిన నిరసన ఒక జ్వాలగా ఎగిసిపడింది.విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కూడా అందులో పాల్గొనడం కదిలించిన అంశం. ప్రజాస్వామ్యంలో రాజకీయ బాధ్యత అత్యంత కీలకం. ఒక శాఖ పరిధిలో పదేపదే వైఫల్యాలు జరుగుతున్నప్పుడు సంబంధిత మంత్రి నైతిక బాధ్యత వహించాలి. ఇదే కారణంతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ప్రశ్నాపత్రాల లీకేజీలు వరుసగా జరుగుతుంటే, పరీక్షల విశ్వసనీయత దెబ్బతింటుంటే, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కేవలం విచారణలతో సరిపోదు. వైఫల్యానికి కేంద్రమే బాధ్యత వహించాలి. అందుకే "మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారు" అనే నినాదం అక్కడ మార్మోగింది. దేశంలోని యువత ఉద్యోగాలు కోరుతోంది,


### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020


# ఏకవ్యక్తి సంకల్పంత

**సాలార్ జంగ్ మ్యూజియం 'ప్లాటినం జూబ్లీ' భారతదేశ సాంస్కృతిక వైభవానికి,**



భారతదేశ సాంస్కృతిక వైభవానికి, చారిత్రక వారసత్వానికి అద్దం పడుతూ హైదరాబాద్ మహానగర గుండెకాయ లాంటి మూసీ నది తీరాన కొలువు దీరిన అపురూప కళాఖండాల నిలయం 'సాలార్ జంగ్ మ్యూజియం' నేడు తన డెబ్బై ఐదేళ్ల వసంతాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటోంది. ఒక వ్యక్తి అసాధారణ అభిరుచి, అంకితభావం నుండి పురుడు పోసుకుని, ఒక సామ్రాజ్యపు సాంస్కృతిక వైభవాన్ని తనలో నింపుకున్న ఈ మహోన్నత సంస్థ, 1951 జూన్ 16వ తేదీన ప్రజా బాహుళ్యానికి అంకితమైంది. అప్పటి నుండి నేటి వరకు గడిచిన ముప్పావు శతాబ్ద కాలంలో ఈ మ్యూజియం ప్రపంచ పర్యాటక పటంలో భారతదేశ కీర్తి కిరీటంగా నిలిచింది. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని జూన్ 14 నుండి జూన్ 21 వరకు వారం రోజుల పాటు ప్రత్యేక ప్రదర్శనలు, సాంస్కృతిక సంబరాలు, విద్యా విషయక సదస్సులు మరియు ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలతో ఉత్సవాలు అంబరాన్నంటు తున్నాయి. సాలార్ జంగ్ మ్యూజియం ప్రస్థానం కేవలం ఒక ప్రభుత్వ ప్రదర్శనశాల చరిత్ర మాత్రమే కాదు; అది కళల పట్ల ఒక మనిషికి ఉన్న అమితమైన ఆరాధనకు, ప్రపంచ వారసత్వాన్ని భావితరాల కోసం భద్రపరచాలనే మహోన్నత సంకల్పానికి సజీవ సాక్ష్యం. హైదరాబాద్ సంస్థానానికి ప్రధానమంత్రులుగా (దివాన్లుగా) సేవలందించిన సాలార్ జంగ్ కుటుంబానికి దాదాపు ఐదు శతాబ్దాల ఘనమైన చరిత్ర ఉంది. కుతుబ్‌షాహీలు, మొఘలులు, ఆసఫ్‌జాహీల కాలాల్లో ఈ కుటుంబం రాజకీయంగా, సామాజికంగా అత్యున్నత స్థానాల్లో వెలిగింది. ఈ వంశంలో మూడవ వారసుడైన నవాబ్ మీర్ యూసుఫ్ అలీ ఖాన్, సాలార్ జంగ్ III గా సుప్రసిద్ధులు. ఆయన స్వల్ప కాలం పాటు నిజాం రాజుకు ప్రధానమంత్రిగా వ్యవహరించినప్పటికీ, తదనంతరం రాజకీయ జీవితానికి దూరమై తన జీవితాన్ని, అపార సంపదను పూర్తిగా ప్రపంచవ్యాప్త కళాఖండాల సేకరణకే అంకితం చేశారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన సాగించిన ఈ అన్వేషణ ఫలితంగానే, ప్రపంచంలోనే అతిపెద్ద ఏకవ్యక్తి సేకరణగా ఈ మ్యూజియం రికార్డు సృష్టించింది. నిజానికి 1949లో సాలార్ జంగ్ III అకస్మాత్తుగా మరణించినప్పుడు ఆయనకు వారసులు లేకపోవడంతో, ఈ అమూల్యమైన సంపదను ఏం చేయాలనే ప్రశ్న తలెత్తింది.

ఆ సమయంలో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మార్గదర్శకత్వంలో, ఈ అపురూప నిధిని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. దీనికోసం ప్రత్యేకంగా సాలార్ జంగ్ మ్యూజియం కమిటీ ఏర్పాటైంది. తొలుత చార్మినార్ సమీపంలోని వారి పూర్వీకుల నివాసమైన 'దివాన్ దేవిడీ' ప్యాలెస్‌లోనే 1951లో ఈ ప్రదర్శనశాలను ప్రారంభించారు. కాలక్రమేణా సందర్శకుల సంఖ్య పెరగడం, భద్రతా కారణాల దృష్ట్యా 1968లో దీనిని ప్రస్తుతం మనం చూస్తున్న మూసీ నది తీరంలోని విశాలమైన సొంత భవన సముదాయంలోకి మార్చారు. 1961లో భారత పార్లమెంటు ప్రత్యేక చట్టం ద్వారా దీనిని 'జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ'గా గుర్తించి, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పరిధిలోకి తీసుకువచ్చింది. భారతదేశంలో కోల్‌కతాలోని ఇండియన్ మ్యూజియం, న్యూఢిల్లీలోని నేషనల్ మ్యూజియం సరసన నిలిచే మూడవ అత్యున్నత జాతీయ మ్యూజియం ఇదే కావడం గమనార్హం. ఈ మ్యూజియం యొక్క అంతర్గత విస్తృతిని, దాని వైవిధ్యాన్ని పరిశీలిస్తే ఎవరికైనా మతిపోవాల్సిందే. అధికారిక గణాంకాల ప్రకారం ఇక్కడ సుమారు 49,000 కంటే ఎక్కువ కళాఖండాలు, 47,000 ముద్రిత గ్రంథాలు, మరియు దాదాపు 9,000 అరుదైన హస్తప్రతులు భద్రపరచబడి ఉన్నాయి. ఈ మ్యూజియం కేవలం భారతదేశ సంస్కృతికే పరిమితం కాలేదు. దీనిని ప్రధానంగా మూడు విభాగాలుగా వర్గీకరించవచ్చు: భారతీయ కళలు, పాశ్చాత్య (యూరోపియన్) కళలు, మరియు ప్రాచ్య (ఆసియా, మధ్యప్రాచ్యం) దేశాల కళలు. ఒకే ప్రదేశంలో నిలబడి ప్రపంచంలోని వివిధ నాగరికతల పరిణామాన్ని, ఆయా దేశాల శిల్పకళా చాతుర్యాన్ని వీక్షించే అరుదైన అవకాశం ఇక్కడ లభిస్తుంది. ఇక్కడి గ్రంథాలయంలో ఉన్న పర్షియన్, అరబిక్, ఉర్దూ, సంస్కృత భాషల ప్రాచీన తాళపత్రాలు, గ్రంథాలు నేటికీ అంతర్జాతీయ పరిశోధకులకు ఒక అక్షయపాత్రలా ఉపయోగపడుతున్నాయి.సాలార్ జంగ్ మ్యూజియం పేరు వినగానే ప్రపంచవ్యాప్త పర్యాటకులకు ముందుగా గుర్తొచ్చేది 'వీల్డ్ రెబెక్కా' (ది వీల్డ్ రెబెక్కా) అనే అద్భుత పాలరాతి శిల్పం. ఇటాలియన్ శిల్పి జియోవన్నీ బెంజోని 19వ శతాబ్దంలో చెక్కిన ఈ శిల్పంలో, ఒక స్త్రీ ముఖంపై ఉన్న పారదర్శకమైన ముసుగును సైతం పాలరాయిలోనే అత్యంత సహజంగా ఆవిష్కరించిన తీరు మానవ మేధస్సుకు పరాకాష్టగా నిలుస్తుంది.

# అద్వైత సామ్రాజ్య వైరాగ్య శిఖరం

శృంగేరి శారదా పీఠ వైభవాన్ని, అద్వైత వేదాంత సాంప్రదాయాన్ని పద్నాలుగో శతాబ్దపు ప్రసిద్ధ ఆచార్యులు శ్రీ విద్యారణ్య మహాస్వామి ఏ విధంగా దిగ్దిగంతాలకు వ్యాప్తి చేశారో, అదే రీతిలో పంతొమ్మిదో శతాబ్దపు సంధియుగంలో సనాతన ధర్మానికి సజీవ దిక్సూచిగా నిలిచిన మహనీయులు ముప్పై రెండవ జగద్గురు శ్రీ శ్రీ శ్రీ వృద్ధ నృసింహ భారతీ మహాస్వామి. భారతీయ ఆధ్యాత్మిక నభోమండలంలో తపస్సుకు పరాకాష్ఠగా, వైరాగ్యానికి నిలువెత్తు రూపంగా వెలిగిన ఈ ఆచార్యుల జీవితం కేవలం ఒక వ్యక్తి చరిత్ర కాదు; అది విచ్ఛిన్నమౌతున్న సామాజిక కాలంలో ధర్మాన్ని నిలబెట్టిన ఒక మహాశక్తి ప్రస్థానం. జ్యేష్ఠ శుక్ల ద్వితీయ నాడు వైభవంగా నిర్వహించే వారి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని, ఆ కాలపు రాజకీయ పరిణామాలు, వారి అద్భుత యోగ సాధన, శాస్త్ర పాండిత్యం మరియు వారు సమాజంపై చూపిన చెరగని ముద్రను పూర్వాపరాలతో సహా సమగ్రంగా విశ్లేషించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఆయన పీఠాన్ని అధిరోహించిన సమయం భారత దేశ చరిత్రలో అత్యంత క్లిష్టమైనది. క్రీస్తుశకం 1817 నుండి 1879 వరకు దాదాపు అరవై రెండు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా సాగిన వారి పీఠారోహణ కాలం, దక్షిణ భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ పరిపాలన స్థిరపడుతూ, మైసూర్ సంస్థానంలో పాలకుల అధికారాలు క్రమంగా క్షీణిస్తున్న కాలం. బ్రిటిష్ కమిషనర్ సర్ మార్క్ కబ్బన్ వంటి పాలకుల ప్రభావం పెరుగుతున్న





తరుణంలో, లౌకిక శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా పీఠం యొక్క స్వతంత్రతను, వైదిక వైభవాన్ని కాపాడటం సామాన్యమైన విషయం కాదు. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితులలో వృద్ధ నృసింహ భారతీ స్వామివారు శృంగేరి సంప్రదాయాన్ని రక్షించడమే కాకుండా, పీఠ పరిధిని దాటి సామాన్య ప్రజానీకానికి సనాతన ధర్మం పట్ల అచంచలమైన విశ్వాసాన్ని కలిగించారు. బాల్యం నుంచే వారిలో ప్రస్ఫుటమైన నృసింహభక్తి వారి సమస్త సాధనలకు మూలస్తంభంగా నిలిచింది. లోకంలో అనేక మంది ఉపాసకులు ఉన్నప్పటికీ, నిరంతర ఆత్మసంధానంతో పాటు లక్ష్మీనృసింహుని పరమదైవంగా భావించి శ్వాసలా ఉపాసించిన ఘనత వారిది. అందుకే వారిని నృసింహోపాసకులలో అగ్రగణ్యునిగా కీర్తిస్తారు. "ప్రహ్లాదవరదో దేవో యో నృసింహః పరో హరిః, నృసింహోపాసకమ్ నిత్యం తం నృసింహగురుం భజే" అనే ప్రసిద్ధ శ్లోకం కేవలం స్తుతి కాదు; హిరణ్యకశిపుని సంహరించి ప్రహ్లాదుని కాపాడిన ఆ ఉగ్రనృసింహుడే, ఇక్కడ తనను సంసార సాగరం నుండి తరింపజేయడానికి గురురూపంలో అవతరించాడనే పరమ సత్యాన్ని ఆవిష్కరించే దివ్య దర్శనం.యోగశాస్త్రంలో ప్రస్తావించే అత్యున్నత సిద్ధులను, ఇంద్రియ నిగ్రహాన్ని వారు తమ నిత్యజీవితంలో ఆచరించి చూపిన తీరు అద్భుతమైనది. సాధారణంగా మానవుడిని శాసించే ఆకలి, నిద్ర అనే శారీరక ధర్మాలను వారు పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. యాభై సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత, వారు లౌకికమైన ఆహార పదార్థాలన్నింటినీ పూర్తిగా త్యజించారు. కేవలం ఉడికించిన కాకరకాయ ముక్కలను మాత్రమే మితంగా స్వీకరిస్తూ, దశాబ్దాల కాలం పాటు శరీరాన్ని నిలబెట్టడం ప్రకృతి నియమాలను సైతం ఆశ్చర్యపరిచే యోగమహిమ. ఇది కేవలం ఒక శారీరక నియమమో లేదా పథ్యమో కాదు; జిహ్వేంద్రియాన్ని జయించడం ద్వారా మనస్సును సంపూర్ణంగా బ్రహ్మజ్ఞానంలో లీనం చేసే వైరాగ్య శిఖరం. దినచర్యలో అత్యధిక భాగాన్ని ఆత్మధ్యానానికి, శ్రీచక్ర పూజకు, వేదశాస్త్ర విచారణకే కేటాయించేవారు. భౌతిక సౌకర్యాల పట్ల గానీ, శారీరక శ్రమ పట్ల గానీ వారికి ఏనాడూ స్పృహ ఉండేది కాదు. పురాణాలలో మనం చదువుకునే వశిష్ఠ, విశ్వామిత్ర, వ్యాస మహర్షులు కలియుగంలో మానవ రూపంలో తిరుగాడితే ఎలా ఉంటుందో, దానికి సజీవ సాక్ష్యంగా వారు నిలిచారు.వారి ఆధ్యాత్మిక శక్తి లౌకికవాదులైన విదేశీ పాలకుల అహంకారాన్ని సైతం అణచివేసి, వారిలో భక్తిభావాన్ని అంకురింపజేసింది. క్రీస్తుశకం 1858లో బెంగుళూరులో జరిగిన ఒక చారిత్రాత్మక సంఘటన దీనికి ప్రబల నిదర్శనం. మైసూర్ ప్రాంతానికి బ్రిటిష్ కమిషనర్‌గా వ్యవహరించిన లెవిన్ బౌరింగ్ అనే ఉన్నతాధికారికి స్వామివారి అద్భుత జీవనశైలి గురించి, వారి నిరాహార దీక్ష గురించి అనేక వార్తలు చేరాయి. హేతువాద దృక్పథం కలిగిన బౌరింగ్, ఇవన్నీ కేవలం భారతీయులు సృష్టించుకున్న కల్పిత కథలని, అతిశయోక్తులని భావించి, నిజానిజాలను స్వయంగా పరీక్షించాలనుకున్నాడు. అందుకోసం ఎవరికీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి భద్రతా సిబ్బంది లేకుండా తెల్లవారుజామున మూడో జామున స్వామివారి తాత్కాలిక శిబిరానికి చేరుకున్నాడు. ఎవరూ గమనించని సమయంలో పూజా మందిరం యొక్క యవనికను (తెరను) కొద్దిగా పక్కకు తొలగించి లోపలికి వీక్షించాడు. అక్కడ అతనికి కనిపించిన దృశ్యం అతని హృదయాన్ని స్తంభింపజేసింది. బాహ్య ప్రపంచంతో సంబంధం తెగిపోయి, చుట్టూ జరుగుతున్న ఏ విషయాన్నీ గమనించని పరమ శాంత స్థితిలో, తల వంచుకుని శ్రీ చంద్రమౌళీశ్వరునికి అపారమైన తన్మయత్వంతో పుష్పార్చన చేస్తున్న స్వామివారి దివ్యమూర్తి అతనికి దర్శనమిచ్చింది.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

# కేరళలో నిఫా వైరస్ అలజడి

**నిఫా వైరస్ సోకిన రోగుల లక్షణాలు :**

**ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, టెరోపోడిడే కుటుంబానికి చెందిన పండ్ల గబ్బిలాలు నిఫా వైరస్‌కు సహజ వాహకాలుగా లేదా అతిథేయ జీవులుగా నిర్ధారించబడ్డాయి. నిఫా వైరస్ సోకిన గబ్బిలాలు, పందులు, పక్షులు, గుర్రాలు, కుక్కలు, పిల్లలు లేదా ఇతర జంతువుల నుండి మానవులకు వ్యాపిస్తున్నది. వైరస్ సోకిన 3 - 14 రోజుల వ్యవధిలో తీవ్రమైన వ్యాధి లక్షణాలు బయట పడతాయి. నేరుగా ఒకరి నుండి మరొకరికి కూడా ఇది వ్యాపించవచ్చని గమనించగలరు. నిఫా వైరస్ సోకిన వ్యక్తులుకు జ్వరం, తలనొప్పి, గందరగోళం, మెదడు వాపు, కండరాల నొప్పులు, వాంతులు, గొంతు నొప్పి, స్పృహలో మార్పులు, ఊపిరితిత్తుల సంబంధ లక్షణాలు (శ్వాస ఇబ్బందులు, దగ్గు) కనుపిస్తాయి. కేరళలో దట్టమైన వృక్ష సంపద ఉన్నప్రాంతాల్లో ఈ పండ్ల గబ్బిలాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. గబ్బిలాల శరీర ద్రవాలతో కలుషితమైన ఆహారం తినడం కూడా ఈ సమస్యకు దారి తీస్తున్నట్లు గమనించారు. ప్రస్తుతం కేరళ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నది. బాధిత రోగికి దగ్గరి సంబంధం ఉన్న వ్యక్తులను కూడా క్వారంటైన్‌లో ఉంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు.**



2018 నుంచి నిఫా వైరస్ వ్యాప్తి పదేపదే అలజడిని రేపుతూ, దేశవాసులను భయకంపితులను చేస్తున్నది. ఇప్పటి వరకు 24 మంది ప్రాణాలను తీసిన నిఫా వైరస్ విజృంభిస్తే ఏ స్థాయిలో ప్రభావాన్ని చూపుతుందే అంచనాలకు అందడం లేదు. ఈ ఏడాది తొలి నిఫా వైరస్ కేసు కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 43 ఏండ్ల వ్యక్తికి బయట పడింది. ఈ వైరస్ సోకిన వ్యక్తి 10 జూన్ 2026 రోజున గుర్తించబడి ఐసొలేషన్ వార్డులో వెంటిలేటర్‌పై విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు. వెంటనే భయపడాల్సినా పని లేదని వైద్యులు చెప్పినప్పటికీ కరోనా విపత్తు చేదు అనుభవాలు నేటి పౌర సమాజానికి కంటి నిండి కునుకు లేకుండా చేస్తున్నది. "హెనిపావైరస్ నిపాహెన్స్" జాతికి చెందిన నిఫా వైరస్ భారతదేశంతో పాటు మలేషియా, సింగపూర్ రోగుల్లో గుర్తించారు. తొలిసారి నిఫా నది ప్రాంతంలో గుర్తించిన కారణంగా దీనికి నిఫా వైరస్ అనే పేరును నిర్ధారించారు.

నిఫా వైరస్ సోకిన రోగుల లక్షణాలు :

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, టెరోపోడిడే కుటుంబానికి చెందిన పండ్ల గబ్బిలాలు నిఫా వైరస్‌కు సహజ వాహకాలుగా లేదా అతిథేయ జీవులుగా నిర్ధారించబడ్డాయి. నిఫా వైరస్ సోకిన గబ్బిలాలు, పందులు, పక్షులు, గుర్రాలు, కుక్కలు, పిల్లలు లేదా ఇతర జంతువుల నుండి మానవులకు వ్యాపిస్తున్నది. వైరస్ సోకిన 3 14 రోజుల వ్యవధిలో తీవ్రమైన వ్యాధి లక్షణాలు బయట పడతాయి. నేరుగా ఒకరి నుండి మరొకరికి కూడా ఇది వ్యాపించవచ్చని గమనించగలరు. నిఫా వైరస్ సోకిన వ్యక్తులుకు జ్వరం, తలనొప్పి, గందరగోళం, మెదడు వాపు, కండరాల నొప్పులు, వాంతులు, గొంతు నొప్పి, స్పృహలో మార్పులు, ఊపిరితిత్తుల సంబంధ లక్షణాలు (శ్వాస ఇబ్బందులు, దగ్గు) కనుపిస్తాయి. కేరళలో దట్టమైన వృక్ష సంపద ఉన్న ప్రాంతాల్లో ఈ పండ్ల గబ్బిలాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. గబ్బిలాల శరీర ద్రవాలతో కలుషితమైన ఆహారం తినడం కూడా ఈ సమస్యకు దారి తీస్తున్నట్లు గమనించారు. ప్రస్తుతం కేరళ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నది. బాధిత రోగికి దగ్గరి సంబంధం ఉన్న వ్యక్తులను కూడా క్వారంటైన్‌లో ఉంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు. చెట్ల నుంచి కోసిన పండ్లను తినే ముందు శుభ్రంగా కడుక్కోవాలి. పక్షులు లేదా జంతువులు కొరికిన పండ్లను తినవద్దని వైద్యులు హెచ్చరికలు చేస్తున్నారు. భోజనం చేసే ముందు చేతులను తరుచుగా శుభ్ర పరుచుకోవడణ మరువరాదు. వ్యాధి సోకిన వ్యక్తులకు 40 75 శాతం మరణాల రేటు నమోదు అవడం ఓ ప్రమాదకర అంశంగా చూస్తున్నారు. పచ్చి కర్పూరపు రసం, ఈత కల్లు తాగడం ఉత్తమమని సూచిస్తున్నారు.



మధుసూదన్ రెడ్డి
9949700037

# తెలంగాణ విద్యా సంస్కరణలు: నవ సమాజ నిర్మాణానికి బలమైన పునాది

తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కేవలం అక్షరాస్యతను పెంచే సాధనం మాత్రమే కాదు; అది సామాజిక సమానత్వానికి, ఆర్థిక ప్రగతికి అత్యంత బలమైన పునాది. 2026 జూన్ 15 నుంచి ప్రారంభం అయిన 202627 నూతన విద్యా సంవత్సరం ఈ ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవబోతోంది. రెండు నెలల సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల ప్రాంగణాలు మళ్లీ బాలల కిలకిలారావాలతో, కేరింతలతో చైతన్యవంతం కానున్నాయి. ప్రతి ఏటా బడి గంట మోగడం అనేది ఒక సాంప్రదాయంగా కనిపించినప్పటికీ, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం మాత్రం తెలంగాణ విద్యా చరిత్రలో సరికొత్త ఆశలకు, మహత్తర ఆకాంక్షలకు వేదికగా మారుతోంది. కేవలం పాఠ్యపుస్తకాల పరిమిత పరిధిని దాటి, డిజిటల్ విప్లవాన్ని అందిపుచ్చుకుంటూ, మౌలిక వసతుల నాణ్యతను పెంచుకుంటూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ సంస్థలకు దీటుగా ముస్తాబవు తున్నాయి.విద్యా రంగం అనేది ఒక వ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్దడమే కాకుండా, సమగ్ర సమాజ భవిష్యత్తును సాకారం చేసే అద్భుత శక్తి. అందుకే విద్యా సంవత్సరం ప్రారంభం అనేది కేవలం ఒక పరిపాలనా ప్రక్రియ కాదు, అది ఒక నవసమాజ నిర్మాణానికి, కొత్త తరానికి జ్ఞానదీపాలను అందించే ఒక పవిత్ర యజ్ఞం. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు



(KGBV), ఆదర్శ పాఠశాలలు (మోడల్ స్కూళ్లు) అన్నీ కలిపి సుమారు 50 వేలకు పైగా విద్యాసంస్థలు విస్తరించి ఉన్నాయి. ఈ సంస్థల్లో దాదాపు 60 లక్షల మందికి పైగా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు. ఇంతటి భారీ మానవ వనరుల విద్యా వ్యవస్థ మళ్లీ క్రియాశీలకం కానుండటం రాష్ట్ర పురోగతిలో అత్యంత కీలకమైన ఘట్టం.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విద్యా రంగంలో సంభవించిన సంస్కరణలు విప్లవాత్మకమైనవి. గడిచిన దశాబ్ద కాలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో కోల్పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించడానికి అనేక పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. అందులో అత్యంత ప్రధానమైనది 'మన ఊరు మన బడి' (పట్టణాల్లో 'మన బస్తీ మన బడి') కార్యక్రమం. ఈ బృహత్తర ప్రణాళిక కింద మొదటి, రెండవ విడతల్లో వేలాది ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయి వసతులతో పునర్నిర్మించ బడ్డాయి. తరగతి గదుల ఆధునీకరణ, అదనపు గదుల నిర్మాణం, రక్షిత సురక్షిత తాగునీటి సౌకర్యం, బాలబాలికలకు ప్రత్యేక ఆధునిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుద్దీకరణతో పాటు డిజిటల్ బోధనా పరికరాలను అమర్చడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బాహ్య స్వరూపమే మారిపోయింది. ఈ మౌలిక సదుపాయాల కల్పన వల్ల గత కొన్నేళ్లుగా ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థుల వలసలు గణనీయంగా పెరగడం విశేషం. విద్యాశాఖ గణాంకాల ప్రకారం, ప్రభుత్వ పాఠశాలల్లో స్థిరమైన ప్రవేశాల వృద్ధి నమోదు కావడం ఈ సంస్కరణల విజయానికి నిదర్శనం.నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పరిపాలనా యంత్రాంగం మరియు విద్యాశాఖ ఎంతో వ్యూహాత్మకంగా అడుగులు వేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పోషకాహార స్థాయిని పెంచడానికి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతా ప్రమాణాలను మరింత పెంచారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు రాగి జావ, గుడ్లు వంటి బలవర్ధకమైన ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.వేసవి సెలవుల అనంతరం బడి బాట పట్టే చిన్నారులకు, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో తొలిసారి అడుగుపెట్టే ఒకటో తరగతి విద్యార్థులకు ఈ అనుభవం జీవితాంతం గుర్తుండి పోతుంది. అప్పటివరకు ఇళ్లకే పరిమితమైన పసి హృదయాలు కొత్త వాతావరణం, కొత్త ఉపాధ్యాయులు, కొత్త స్నేహితులను చూసి ఒకింత భయపడే అవకాశం ఉంటుంది. కాబట్టి, విద్యా సంవత్సరం తొలి రోజుల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంతో సున్నితంగా, ప్రేమపూర్వకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. పాఠశాలలను కేవలం చదువు చెప్పే కేంద్రాలుగా కాకుండా 'ఆనంద నిలయాలుగా' మార్చాలి. ఆటపాటలతో, కథలతో కూడిన విద్యా బోధన ద్వారా బాలల మానసిక వికాసానికి అనుగుణంగా అభ్యాస ప్రక్రియ సాగాలి.

తెలంగాణ విద్యారంగంలో ప్రస్తావించదగ్గ మరొక అద్భుత విజయం - గురుకుల విద్యా వ్యవస్థ. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ గురుకుల విద్యాలయాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. నిరుపేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఉచిత వసతి, నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను ఇక్కడ అందిస్తున్నారు. ఈ గురుకులాల ఫలితాలు విద్యా ప్రపంచాన్ని విస్మయానికి గురిచేస్తున్నాయి. ఇక్కడి విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన జేఈఈ (JEE) మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ (NEET), క్లాట్ (CLAT) వంటి కఠినమైన పరీక్షల్లో అద్భుతమైన ర్యాంకులు సాధించి దేశంలోని అత్యున్నత ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రతిష్ఠాత్మక వైద్య కళాశాలల్లో ప్రవేశాలు పొందుతున్నారు. ఈ సామాజిక విద్యా విప్లవం ద్వారా పేదరికం చదువుకు అడ్డుకాదని నిరూపితమైంది. నూతన విద్యా సంవత్సరంలో ఈ విజయాల పరంపరను మరింత ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు విద్యా సంస్థలు కంకణం కట్టుకున్నాయి.ప్రస్తుత 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా విద్యారంగం సాంకేతికతతో వేగంగా మమేకమవుతోంది. డిజిటల్ విద్యా విస్తరణలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (IFP), కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటు వేగవంతమైంది. ఆన్‌లైన్ విద్యా వనరులు, వర్చువల్ లాబొరేటరీలు విద్యార్థులకు క్లిష్టమైన సైన్స్, మ్యాథ్స్ భావనలను సులభంగా అర్థం చేసుకోవడానికి దోహదపడుతున్నాయి. అయితే సాంకేతికత అనేది కేవలం బోధనా సామర్థ్యాన్ని పెంచే ఒక అదనపు సాధనం మాత్రమే కానీ, అది ఏనాటికీ సజీవమైన ఉపాధ్యాయుని స్థానాన్ని భర్తీ చేయలేదు. ఉపాధ్యాయుని ఆత్మీయ స్పర్శ, వ్యక్తిగత పర్యవేక్షణ మాత్రమే విద్యార్థులను సరైన మార్గంలో నడిపించ గలవు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూనే విద్యార్థులలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా ధోరణి సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం నేటి కాలపు ప్రధాన ఆవశ్యకత.అయితే, విద్యా వ్యవస్థ ప్రగతి పథంలో సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా వేధిస్తూనే ఉన్నాయి. గ్రామీణ మరియు ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థుల క్రమబద్ధమైన హాజరు లేకపోవడం, ప్రాథమిక స్థాయిలోనే చదువు మానేయడం (డ్రాపౌట్స్), అభ్యాసన సామర్థ్యాలలో లోపాలు, ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాలు లేమి వంటి సమస్యలపై గట్టిగా దృష్టి సారించాల్సి ఉంది. కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు, కాలానుగుణ వలసలు, బాల్య వివాహాలు వంటి సామాజిక రుగ్మతలు ఇప్పటికీ కొంతమంది పిల్లలను బడికి దూరం చేస్తున్నాయి.



# జాతీయం-అంతర్జాతీయం



## విమానమెక్కిన మహిళా రైతులు

**నోయిడా ఎయిర్‌పోర్టు నుంచి వాణిజ్య సర్వీసులు ప్రారంభం బెంగళూరుకు తొలి ఫ్లైట్**




**లక్నో, జూన్ 15,(ఎ.ఎం.ఎస్):** నాడు దేశ ప్రగతి కోసం, అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం కోసం తమకు జీవనాధారమైన వ్యవసాయ భూములను త్యాగం చేశారు. నేడు అదే భూములపై నిర్మించిన రన్‌వేపై నుంచి దేశంలోనే సరికొత్త విమానాశ్రయం వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభిస్తుంటే.. ఆ రన్‌వేపై నుంచి విమానమెక్కి ఆకాశంలోకి ఎగిరారు మహిళా రైతులు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 'నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్' (జెవార్ ఎయిర్‌పోర్ట్) ప్రారంభోత్సవ వేళ అక్కడి స్థానిక మహిళా రైతులు.. తమ జీవితంలోనే తొలి విమాన ప్రయాణం చేశారు. అప్పుడు వారి కళ్లల్లో కనిపించిన ఆనందం, ఉత్సుకత అందరినీ కదిలిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక విమానాశ్రయం కోసం భూములిచ్చిన అన్నదాతలకు అరుదైన గౌరవం అందించారు అధికారులు. ముఖ్యంగా ఒక ప్రత్యేక సాంకేతిక సరిహద్దుల విమానాన్ని లక్నోకు ఏర్పాటు చేసి.. భూములిచ్చిన అన్నదాతలందరినీ అందులో ఎక్కించారు. అయితే ఈ ప్రత్యేక విమానంలో ప్రయాణించడానికి వచ్చిన మహిళా రైతుల కళ్లలో ఆనంద బాష్పాలు కనిపించాయి. తాము విమానం ఎక్కుతామని జీవితంలో ఎన్నడూ ఊహించలేదని చెబుతూ.. కానీ ఇప్పుడు ఆ ఊహలకందని తీరులో తాము విమానం ఎక్కడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

తొలిసారి విమానంలో అడుగు పెడుతున్న మిథిలేష్ అనే మహిళా రైతు తన ఉత్సాహాన్ని అందరితో పంచుకున్నారు. "నాకు చాలా ఆనందంగా ఉంది. ఇది ఒక అద్భుతమైన అనుభూతి" అని తెలిపారు. అలాగే బబ్లీ అనే మరో మహిళ నవ్వుతూ.. "ఇలాంటి రోజు మా జీవితంలో వస్తుందని కలలో కూడా అనుకోలేదు. మాలాంటి సాధారణ గ్రామీణ మహిళలు విమానంలో ప్రయాణించేలా చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు" పేర్కొన్నారు. వీరు మాత్రమే కాకుండా.. ఈ సరికొత్త ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లే మొదటి విమానంలో ప్రయాణించాలనే క్రేజ్‌తో ఎన్నో నెలల ముందే టికెట్లు బుక్ చేసుకున్న వందలాది కుటుంబాలు కూడా ఇక్కడ సందడి చేశాయి. కాగా ఇక్కడి నుంచి మొదటి పూర్తిస్థాయి వాణిజ్య విమానం బెంగళూరుకు బయలుదేరింది.

గౌతమ్ బుద్ధ నగర్ జిల్లాలో యమునా ఎక్స్‌ప్రెస్‌వే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైఈఐడీఏ) పరిధిలో నిర్మించిన ఈ విమానాశ్రయం పశ్చిమ ఉత్తర ప్రదేశ్, ఢిల్లీఎన్‌సీఆర్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరాఖండ్ ప్రాంతాల ప్రయాణికులకు సేవలు అందించనుంది. ఈ ఏడాది మార్చిలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నుంచి ఈ ఎయిర్‌పోర్ట్ ఏరోడ్రోమ్ లైసెన్స్ పొందింది. ప్రస్తుతం మొదటి దశలో సుమారు 1,334 హెక్టార్లలో రన్‌వే, ఇంటిగ్రేటెడ్ టెర్మినల్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్‌తో కూడిన నిర్మాణం పూర్తయింది. ఇది ఏడాదికి 1.2 కోట్ల (12 మిలియన్ల) మంది ప్రయాణికుల సామర్థ్యాన్ని కలిగి ఉంది. మొత్తం నాలుగు దశల్లో విస్తరించనున్న ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే.. 5 రన్‌వేలతో, ఏడాదికి ఏకంగా 22.5 కోట్ల (225 మిలియన్ల) మంది ప్రయాణికులకు సేవలు అందించే ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాలలో ఒకటిగా అవతరించనుంది.

## ఆమె బతికుంటే బీజేపీపై నిషేధం విధించేవారు



**జైపూర్, జూన్ 15ః (ఎ.ఎం.ఎస్):** దేశ రాజకీయాల్లో సరికొత్త వివాదం చెలరేగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ గనుక ఇప్పుడు బతికుంటే బీజేపీ లాంటి పార్టీని ఎప్పుడో నిషేధించేవారంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ కూడా అంతే ఘాటుగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి హిందువులన్నా, హిందుత్వ అన్నా తీవ్ర ద్వేషమని మండిపడింది. జైపూర్‌లో జరిగిన ఒక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అశోక్ గహ్లోత్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో ఉన్న వాతావరణంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తన 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి 'అత్యంత ప్రమాదకరమైన' వాతావరణాన్ని ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. 'నేను పూర్తి బాధ్యతతో ఈ మాట చెబుతున్నాను.. దేశంలో ప్రస్తుత వాతావరణం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. దేశ ప్రజలు ఇప్పటికైనా మేల్కొనకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు అనుభవించాల్సి వస్తుంది. అధికారంలో ఉన్నవారు ఉద్దేశపూర్వకంగా మతపరమైన ధ్రువీకరణకు పాల్పడుతున్నారు' అని అశోక్ గహ్లోత్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా సీటు ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. 'దేశ ప్రజలకు చూపించడానికైనా కనీసం ఒక ఐదు సీట్లు ఇవ్వాల్సింది. కానీ తాము కేవలం 'ప్యూర్ హిందుత్వ పార్టీ' అని ప్రాజెక్ట్ చేసుకోవడమే వారి ఉద్దేశం. కేవలం హిందుత్వ మద్దతుదారులను రెచ్చగొట్టి పాలించాలనేదే వారి ఆలోచన. ఇందిరాగాంధీ లాంటి మహోన్నత నాయకురాలు నేడు బతికుంటే ఇలాంటి పార్టీపై నిషేధం విధించేవారు. కేవలం హిందువుల పేరుతోనే రాజకీయం చేయాలనుకుంటున్నారా?' అని ఆయన నిలదీశారు. అశోక్ గహ్లోత్ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి హిందువులు, హిందుత్వంపై ఉన్న ద్వేషాన్ని స్పష్టం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హిందుత్వం అనేది ఒక జీవన విధానం. మరి దానిని ఇందిరాగాంధీ ఎందుకు నిషేధిస్తారు?' అని పూనావాలా ప్రశ్నించారు. అశోక్ గహ్లోత్ వ్యాఖ్యల్లో కాంగ్రెస్ నాయకుల 'ఎమర్జెన్సీ మైండ్‌సెట్' కనిపిస్తోందని విమర్శించారు.

## ట్విస్టుల మీద ట్విస్టులు

- మాకు రూ.1.13 లక్షల కోట్లు ఇచ్చిన తర్వాతే మీతో ముచ్చట లేదంటే మాటల్లేవ్...
- అమెరికాకు ఇరాన్ హెచ్చరిక



**టెహ్రాన్, జూన్ 15ః** యావత్తు ప్రపంచాన్ని తీవ్ర సంక్షోభంలోని నెట్టేసిన అమెరికా ఇరాన్ యుద్ధానికి ఎట్టకేలకు ముగింపు పడనుంది. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ.. ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. అమెరికా ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలికే శాంతి ఒప్పందంపై ఈ వారంలో సంతకాలు చేయనున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి కొత్త చిక్కు వచ్చి పడింది. స్తంభింపజేసిన తమ ఆస్తులను విడుదల చేయాలని కోరాయి. ఇరాన్ అమెరికా మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై ప్రపంచ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతోన్నప్పటికీ.. గత మూడు నెలలుగా కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు ఈ ఒప్పందం ఎంతవరకు సహకరిస్తుందనేది ఆసక్తి రేపుతోంది. అయితే, ఇరాన్‌కు చెందిన 12 బిలియన్ డాలర్ల (రూ.1.13 లక్షల కోట్లు) స్తంభింపజేసిన ఆస్తుల విడుదలపై సందిగ్ధత కొనసాగుతోంది. జెనీవాలో ఇరు దేశాల మధ్య అధికారికంగా ఒప్పందం జరగనుండగా.. తమ సొమ్ము ఇచ్చిన తర్వాతే చర్చలు ఉంటాయని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఒప్పందంలోని వివరాలను ఇరాన్ అధికారిక మీడియా మెహ్ర్ న్యూస్ వెల్లడించింది. మొత్తం 14 అంశాలపై అవగాహన ఒప్పందం కుదిరిందని, విస్తృత ఒప్పందానికి ఇవే పునాదులని పేర్కొంది. ఇరాన్ అణు కార్యక్రమం సహా కీలక అంశాలపై చర్చలు మొదలు కావడానికి ముందే.. స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించిందని తెలిపింది. మెహర్ నివేదిక ప్రకారం.. "అవగాహన ఒప్పందం అమల్లోకి వచ్చిన 60 రోజుల చర్చల వ్యవధిలో స్తంభింపజేసిన 24 బిలియన్ డాలర్ల ఇరాన్ ఆస్తులను విడుదల చేయాలి" అనే నిబంధన ఉంది. అలాగే, ఇందులో సగం (12 బిలియన్ డాలర్లు) చర్చలు ప్రారంభం కావడానికి ముందే ఇరాన్‌కు అందుబాటులోకి తీసుకురావాలి" అని స్పష్టంగా పేర్కొంది. అయితే ఈ నివేదికను ఇరు దేశాలు అధికారికంగా ఇంకా ధ్రువీకరించలేదు. అయితే, ఈ వాదలను అమెరికా ఖండించింది. ఇరాన్ ఒప్పందంలోని నిబంధనలను అమలు చేయనంత వరకు స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయబోమని ఒక అధికారి ఆక్సియోస్‌కు తెలిపారు. "ఇది పనితీరుకు ప్రతిఫలం ఆశించే ఒప్పందం" అని ఆ సీనియర్ అమెరికా అధికారి పేర్కొన్నారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించారు. యుద్ధం కారణంగా దాదాపుగా నిలిచిపోయిన హర్మూజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోనుంది.

ఘర్షణలను నిలిపివేయడం, దిగ్బంధనాన్ని ఎత్తివేయడం, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయడం వంటి వాగ్దానాలకు అమెరికా కట్టుబడి ఉండటంపైనే 60 రోజుల వ్యవధిలో తుది ఒప్పందం కోసం చర్చలు ఆధారపడి ఉంటాయని ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి కాజెమ్ గరీబాబాది చెప్పినట్లు తస్నిమ్ వార్తా సంస్థ పేర్కొంది. ఇరాన్ మీడియా నివేదికల ప్రకారం.. ఈ ఒప్పందంలో లెబనాన్‌లో కాల్పుల విరమణ కూడా చేర్చారు.

గతంలో ఇరాన్ విదేశీ ఆస్తులపై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ... భవిష్యత్తులో ఇరాన్ వల్ల జరిగే నష్టాలకు బదులుగా గల్ఫ్‌లోని మా మిత్రదేశాలకు ఆర్థిక పరిహారం చెల్లించడానికి ఈ నిధులను ఉపయోగించవచ్చని వ్యాఖ్యానించారు. దీనిపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఘాటుగా స్పందించారు... తమ ఆస్తులను ఇతర దేశాలకు చెల్లింపులు చేయడానికి ఉపయోగిస్తే, అది ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు.

## అభిమానుల కోరిక మేరకే రాజకీయాల్లోకి
## త్వరలోనే పూర్తిస్థాయి ప్రకటన విడుదల చేస్తా

**నటుడు, కొరియో గ్రాఫర్ రాఘవ లారెన్స్ వెల్లడి**



**చెన్నై, జూన్ 15,(ఎ.ఎం.ఎస్):** ప్రజలు, అభిమానుల కోరిక మేరకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు ప్రముఖ నటుడు, కొరియో గ్రాఫర్ రాఘవ లారెన్స్ వెల్లడించారు. ప్రజలు, అభిమానుల నుంచి లభించిన విశేష మద్దతుతో రాజకీయ అరంగేట్రంపై తాను సానుకూల నిర్ణయం తీసుకున్నానని ఆయన స్పష్టంచేశారు. దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి ప్రకటన వెలువరించనున్నట్లు తెలిపారు. చెన్నైలోని తన నివాసంలో అభిమానులతో సమావేశమైన అనంతరం లారెన్స్ మీడియాతో మాట్లాడారు. 'అనేకమంది నన్ను రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారు. ప్రజలే నన్ను ఆహ్వానిస్తుండటం సంతోషంగా ఉంది. అందుకే ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకున్నా' అని రాఘవ లారెన్స్ పేర్కొన్నారు. త్వరలోనే తన తల్లి, మద్దతుదారులతో భారీ సమావేశం నిర్వహించి తన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన కీలక వివరాలను వెల్లడిస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో విజయం సాధించిన ముఖ్యమంత్రి విజయ్.. తిరుచ్చి తూర్పు నియోజకవర్గానికి రాజీనామా చేశారు. ఆ స్థానానికి జరగబోయే ఉప ఎన్నికలో విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' పార్టీ తరపున లారెన్స్ పోటీ చేస్తారనే ఊహాగానాలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన చేసిన తాజా ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. గతంలో లారెన్స్ ఒక వీడియో సందేశం ద్వారా తన సేవా కార్యక్రమాలను ప్రస్తావిస్తూ.. రాజకీయాల్లోకి రావాలా వద్దా అనే అంశంపై ప్రజల అభిప్రాయం కోరారు. దానికి విశేష స్పందన లభించడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలలు, దేవాలయాల సమీపంలోని మద్యం దుకాణాలను మూసివేయాలన్న టీవీకే విధానాలను రాఘవ లారెన్స్ ప్రశంసించారు. దాంతో ఆయన విజయ్ పార్టీలో చేరడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. పార్టీ సభ్యత్వం, పోటీ చేసే స్థానంపై త్వరలోనే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## సుందర్ పిచాయ్‌కు మైండ్ బ్లాక్

**ఆయన ప్రసంగం మధ్యలోనే వెళ్లిపోయిన విద్యార్థులు అందరిలోనూ ఆశ్చర్యం**



**న్యూయార్క్‌వుదయం డెస్క్,** స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ వేడుకలో సుంచర్ పిచాయ్ మాట్లాడుతుండగా కొందరు విద్యార్థులు అమాంతం అక్కడ నుంచి లేచి వెళ్లిపోయారు. ఇది చూసిన అక్కడ వారంతా కాసేపు గందరగోళానికి గురయ్యారు. అయితే ఇటీవల అమెరికాతో పాటు కొన్ని దేశాల ప్రభుత్వాలు, రక్షణ సంస్థలు టెక్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.. దాంతో పాటు పాలస్తీనా ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యం కూడా ఉండటంతో నిరసన తెలిపేందుకే కొన్ని విద్యార్థి సంస్థలు ఇలా చేశాయని తెలుస్తోంది. అమెరికాలోని ప్రముఖమైన స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ వేడుకలో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ది గ్రేట్ గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రససంగిస్తుండగా కొందరు విద్యార్థులు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. దాంతో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కాసేపు గందరగోళానికి గురైంది. పిచాయ్ ప్రసంగిస్తున్న సమయంలో విద్యార్థులు లేచి సభ నుంచి బయటకు వెళ్లిపోవడంతో అక్కడి వారు ఆశ్చర్యానికి గురయ్యారు.

యూనివర్శిటీలోని కొన్ని విద్యార్థి సంఘాలు కావాలనే ఇలా చేశాయని తెలుస్తోంది. ఇటీవల అమెరికాలో టక్ కంపెనీలు కుదుర్చుకున్న కొన్ని ఒప్పందాలను కారణమనే తెలుస్తున్నాయి. సుందర్ పిచాయ్ ప్రసంగిస్తుండగానే వాటిపై నిరసన వ్యక్తం చేస్తూనే ఇలా వాకౌట్ చేశారు. ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్), అమెరికా హోం ల్యాండ్ సెక్యూరిటీ విభాగం, ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలే కారణమని నిరసనకారులు ఆరోపించారు. ఇటీవల కొన్ని టెక్ కంపెనీలు ప్రభుత్వాలు, రక్షణ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. దాంతో అమెరికా యూనివర్శిటీల్లో తీవ్ర చర్చ సాగింది. ముఖ్యంగా పాలస్తీనా ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో విద్యార్థి నిరసనలు పెరిగాయి. స్టాన్‌ఫర్డ్ ఘటన కూడా ఇదే కారణంతో జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

కాగా స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీలో సుందర్ పిచాయ్ ప్రసంగం ఆకట్టుకుంది. ప్రపంచం మొత్తం పరిగెడుతున్న ఏఐ గురించి చాలా తక్కువగా మాట్లాడటం ఆశ్చర్యానికి గురి చేసింది. తన అనుభవాల గురించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. 2015 నుంచి గూగుల్ సీఈఓగా వ్యవహరిస్తోన్న సుందర్ పిచాయ్ కూడా స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీ ఓల్డ్ స్టూడెంట్ కావడం విశేషం. 1990లలో తొలిసారి తాను కాలిఫోర్నియాకు వచ్చిన అనుభవాలను స్టూడెంట్స్‌తో పంచుకున్నాడు. "ఈ రోజు మీకు సలహాలు ఇవ్వడానికే వచ్చాను కానీ, నేను ఏం చెప్పకూడదో అనే విషయంపై కూడా చాలా మంది నాకు సలహాలు ఇచ్చారు. ఇది నాకు కష్టమే అనుకున్నారు. చివరికి నా ఇంటి పేరులోని చివరి రెండు అక్షరాలే కదా ఏఐ" అంటూ సుందర్ పిచాయ్ తాను చెప్పాలి అనుకున్నది నర్మగర్భంగా చెప్పేసి అందర్నీ నవ్వించారు.



**ఆరెస్సెస్ మీటింగుకు**

## మీరెలా వెళ్తారు?

**తిరువునంతపురం, జూన్ 15,(ఎ.ఎం.ఎస్):** కేరళలో జరిగిన ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలకు మోహన్ భగవత్ హాజరు కాగా.. ఆ బహిరంగ కార్యక్రమంలో ముగ్గురు వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు. ఇప్పుడు ఇది పెద్ద దుమారాన్నే రేపింది. ఈ ఘటనపై ఏకంగా ముఖ్యమంత్రి వీడీ సతీశన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ముగ్గురు వైస్ ఛాన్సలర్లు చాలా పెద్ద తప్పిదం చేశారని, వెంటనే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత పినరయ్ విజయన్ కూడా వీసీల తీరును తప్పుబట్టారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేరళలోని ఓ భారీ సమావేశం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్, సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ముఖ్య అతిథిగా వచ్చిన ఈ కార్యక్రమానికి ముగ్గురు వైస్ ఛాన్సలర్లు హాజరయ్యారు. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్లు అయ్యుండి ఇలా ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి హాజరుకావడంపై ముఖ్యంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొనడాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన.. ఇది చాలా పెద్ద తప్పిందగా పేర్కొంటూ.. ఆ వైస్ ఛాన్సలర్లు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైస్ ఛాన్సలర్ పదవికి కేరళ ప్రజలు ఎంతో గౌరవం ఇస్తారని.. అలాంటి మతవాదాన్ని ప్రోత్సహించే నాయకుడి మీటింగ్‌కి హాజరై ఆ గౌరవాన్ని దెబ్బతీశారంటూ సీఎం ఆరోపించారు. తిరువనంతపురంలో జరిగిన ఆర్ఎస్ఎస్ శతజయంతి కార్యక్రమానికి హాజరైన ముగ్గురు వీసీల వివరాలు ఇవే. కేరళ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వీసీ మోహనన్ కున్నుమ్మల్, మహాత్మా గాంధీ యూనివర్శిటీ ఇన్‌చార్జ్ వీసీ మావూతు డి, మలయాళం యూనివర్శిటీ ఇన్‌చార్జ్ వీసీ సీఆర్ ప్రసాద్. ఈ ముగ్గురుపై కేరళ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది. "మోహన్ భగవత్ ప్రసంగించిన ఆర్ఎస్ఎస్ శత జయంతి కార్యక్రమంలో ముగ్గురు వైస్ ఛాన్సర్లరు పాల్గొనడాన్ని చాలా పెద్ద తప్పుగా పరిగణిస్తున్నాం. ఇది తీవ్రమైన తప్పిదం.

## అదానీపై డెమోక్రాట్ల ఆగ్రహం

**ఆయనది తీవ్రమైన క్విడ్ ప్రోకో అంటూ ఫైర్**
**ఎలాంటి నిర్ణయమూ తీసుకోని న్యాయమూర్తి**



**వాషింగ్టన్, జూన్ 15 :** తనపై మోపిన ఆరోపణలను ఉపసంహరించుకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థలో పది బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతానంటూ అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ చేసిన ప్రతిపాదనపై డెమొక్రాట్ సెనెటర్లు మండిపడ్డారు. ఇది 'తీవ్రమైన క్విడ్ ప్రోకో ఆఫర్' మాదిరిగా కన్పిస్తోందని తాత్కాలిక అటార్నీ జనరల్ టాడ్ బ్లంచ్‌కి రాసిన లేఖలో డెమొక్రాట్ సెనెటర్లు ఎలిజబెత్ వారెన్, రిచర్డ్ బ్లూమెంతల్ తెలియజేశారు. అదానీపై మోపిన నేరపూరిత ఆరోపణలను ఉపసంహరిం చుకోవాలంటూ న్యాయస్థానాన్ని అమెరికా న్యాయ శాఖ అభ్యర్థించడం వెనుక ఉన్న 'లావాదేవీల స్వభావా'న్ని వారు ప్రశ్నించారు. గత నెల 18న న్యాయ శాఖ న్యూయార్క్ న్యాయమూర్తికి ఓ విన్నపాన్ని పంపుతూ అదానీపై మోపిన ఆరోపణల విషయంలో తదుపరి చర్యలకు స్వస్తి చెప్పాలని తన విచక్షణాధికారం మేరకు నిర్ణయం తీసుకున్నానని తెలియజేసింది. అయితే దీనిపై న్యాయమూర్తి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగత న్యాయవాదులలో ఒకరైన రాబర్ట్ జే గిఫ్రా జూనియర్ నేతృత్వంలోని లీగల్ బృందాన్ని గౌతమ్ అదానీ నియమించుకున్న నేపథ్యంలో ఆయనపై ఉన్న అభియోగాలను ఉపసంహరించుకోవాలని న్యాయ శాఖ యోచిస్తోందని 'ది న్యూయార్క్ టైమ్స్' పత్రిక అంతకుముందు తెలియజేసింది. 'అధ్యక్షుడి వ్యక్తిగత న్యాయవాదులలో ఒకరి సాయంతో అనేక బిలియన్ డాలర్ల లంచం కుంభకోణం కేసు నుంచి అదానీ బయటపడ్డారు. అందుకోసం అమరికాలో భారీగా పెట్టుబడులు పెడతానని హామీ ఇచ్చారు' అని తాత్కాలిక అటార్నీ జనరల్‌కు రాసిన లేఖలో డెమొక్రాట్ సెనెటర్లు ఆరోపించారు. తనపై ఉన్న అభియోగాలను ఉపసంహరించుకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు పెడతానంటూ అదానీ చేసిన ప్రతిపాదన 'శిక్షలో సడలింపులను డబ్బుతో కొనుక్కునేందుకు ఓ ధనవంతుడు చేసిన బరితెగింపు ప్రయత్నం'గా కన్పిస్తోందని మండిపడ్డారు. అదానీపై అభియోగాలను ఉపసంహరించుకోవాలని న్యాయ శాఖ తీసుకున్న నిర్ణయం అవినీతి ప్రవర్తనలో అది కూడా సమాన భాగస్వామేనన్న అభిప్రాయాన్ని కలిగిస్తోందని అన్నారు.

సౌర ఇంధన కాంట్రాక్టు కోసం భారత్‌లోని అధికారులకు లంచాలు ఇవ్వడానికి 265 మిలియన్ డాలర్ల మోసపూరిత పథకానికి గౌతమ్ అదానీ రూపకల్పన చేశారు.

ఈ నేపథ్యంలలో అమెరికా పెట్టుబడిదారులకు తప్పుడు సమాచారం ఇచ్చారనే ఆరోపణపై గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై 2024 నవంబరులో అధికారులు అభియోగాలు మోపారు. నిధుల కోసం ముదుపుల సమాచారాన్ని వారు దాచిపెట్టారని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తోసిపుచ్చింది. సెక్యూరిటీల మోసం ఆరోపణలపై గౌతమ్, సాగర్‌లపై అభియోగాలు మోపారే తప్ప ముదుపుల ఆరోపణలపై కాదని అదానీ గ్రూప్ 2024 నవంబరులో స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వివరించింది. కాగా అమెరికా న్యాయ శాఖ క్రిమినల్ ఆరోపణలను ఉపసంహరించుకున్నప్పటికీ గౌతమ్ అదానీ ఆర్థిక జరిమానాలు చెల్లించే అవకాశం ఉందని న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపింది.

### బరితెగించిన ఇజ్రాయిల్ దక్షిణ బీరుట్‌పై దాడులు నలుగురికి గాయాలు



**లెబనాన్, జూన్ 15ః** లెబనాన్ రాజధాని బీరుట్‌లోని దక్షిణ ప్రాంతంపై ఇజ్రాయిల్ సేనలు ఆదివారం బాంబు దాడులు జరిపాయి. ఓ భవనంపై జరిగిన దాడిలో ఇద్దరు చనిపోగా నలుగురు గాయపడ్డారు. బీరుట్‌లో షియాలు అధికంగా నివసిస్తున్న దహియె ప్రాంతంపై ఇజ్రాయిల్ పెద్ద ఎత్తున దాడులకు తెగబడింది. ఆ ప్రాంతం జనసమ్మర్దంగా ఉంటుంది. బహుళ అంతస్తుల భవనాలు ఎక్కువగా ఉంటాయి. దహియెలోని హిజ్బుల్లా కమాండ్ కేంద్రంపై దాడి చేశానని ఇజ్రాయిల్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. కాగా ఇజ్రాయిల్ దళాలు కాల్పుల విరమణను ఉల్లంఘిం చినందుకు ప్రతిగా మజ్దల్ జౌన్ పట్టణ శివారు ప్రాంతంలో వాహనాలు, సైనికులను లక్ష్యంగా చేసుకొని రాకెట్ దాడులు చేశామని హిజ్బుల్లా తెలిపింది.




## తగ్గిన చమురు ధరలు

**సాధారణ స్థితికి మరో నెల రోజులు**

**వాషింగ్టన్, జూన్ 15ః** ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన అనంతరం చమురు ధరలు పడిపోయాయి. డబ్ల్యూటీఐ క్రూడ్ ఫ్యూచర్స్ 4.77 శాతం తగ్గి బ్యారెల్‌కు 80.83 డాలర్లకు చేరగా.. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ సుమారు 4 శాతం తగ్గి బ్యారెల్‌కు 83.77 డాలర్లకు పడిపోయింది. మరోవైపు.. చమురు, గ్యాస్ సరఫరాలు సాధారణ స్థితికి చేరేందుకు నెలలు పట్టొచ్చని ఎస్అండ్‌పీ గ్లోబల్ ఎనర్జీ ప్రతినిధి డేనియల్ ఇవాన్స్ తెలిపారు.

## చైనాలో నేపాల్ మంత్రి

**ద్వైపాక్షిక సంబంధాల కోసం బీజింగ్‌కు ఖనల్**



**బీజింగ్, జూన్ 15ః** నేపాల్ మంత్రి షిశిర్ ఖనల్ ఆదివారం చైనా రాజధాని బీజింగ్ చేరుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో నేపాల్‌లో జరిగిన ఎన్నికలలో రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్‌పీ) ఘన విజయం సాధించిన నేపథ్యంలో చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను పెంచుకునే ఉద్దేశంతో ఆయన బీజింగ్ పర్యటనకు వచ్చారు. చైనా పర్యటనకు ముందు ఖనల్ భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల చైనా పర్యటనలో భాగంగా ఆయన చైనా ఆర్థిక మంత్రి వాంగ్ యాతో సమావేశమవుతారు. చైనా ఉన్నత స్థాయి అధికారులతో కూడా చర్చలు జరుపుతారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## వృద్ధుల సంరక్షణ కుటుంబ సభ్యుల బాధ్యత

**వృద్ధాశ్రమాల పెరుగుదల ఆందోళనకరం**

**ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ నిరోధక దినోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

**పెద్దపల్లి జూన్ 15 (వుదయం కరస్పాం డెంట్):**

వృద్ధుల సంరక్షణ కుటుంబ సభ్యుల ప్రధాన బాధ్యత అని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ నిరోధక దినోత్స వాన్ని పురస్కరించుకుని సోమవారం సహాయం పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. వృద్ధాశ్ర మాలు పెరుగుతున్నాయని చూసి



పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని రెడ్డి వృద్ధాశ్రమంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వృద్ధుల హక్కులు, సంక్షేమ చట్టాలు, వారికి అందుబా టులో ఉన్న న్యాయ సహాయంపై అవగా హన కల్పించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పట్ల వారి సంతానం ప్రేమ, ఆదరణతో వ్యవహరించాలని సూచించారు. వృద్ధుల ఆలనా పాలనా నిర్లక్ష్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఎదు ర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు.వృద్ధుల సంక్షేమం, రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని, ఎలాంటి సమస్యలు ఎదురైనా న్యాయ సంతోషించాలా, లేక తల్లిదండ్రులను కుటుంబాలు వదిలేస్తున్నాయనే బాధప డాలా అన్న సందిగ్ధ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధాశ్రమాలకు వెళ్లాల్సిన అవసరం లేని సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. వృద్ధులను గౌరవించడం, వారి సంక్షేమాన్ని కాపాడటం ప్రతి కుటుంబ సభ్యుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ తాడిశెట్టి చామంతి శ్రీకాంత్, తహసీ ల్దార్ రాజయ్య, రూరల్ ఎస్ఐ శ్వేత, న్యాయవాది సత్యనారాయణ రెడ్డి, విశ్రాంత ఎల్ఐసీ అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి...

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 71**



**జగిత్యాల జూన్ 15 (వుదయం ప్రతినిధి)**

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరిం చాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్ర సాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకో డానికి ప్రజావాణికి వస్తారని అధికా రులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహ రించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటిక ప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 71 ఫిర్యాదులు వినతులు వచ్చా యని వాటిని వెంటనే సంబంధిత అధి కారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ అధికారి ప్రసాద్ జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ సంబంధిత జిల్లా స్థాయి అధికా రులు మున్సిపల్ కమిషనర్ లు తదిత రులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచన**




**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ సోమ వారం కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, లాకప్ రూమ్, రిసెప్షన్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ రూమ్, స్టోర్ రూమ్, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు.ఎస్పీ , ఎస్‌హెచ్‌ఓ సందీప్ కుమార్ తో , స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరి రక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్ల ప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేకచర్యలు, అసాం ఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు.స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యా దిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వ కంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబం ధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, పికెటింగ్, ప్యాట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట కాగజ్ నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్ ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు మినహాయించాలి: టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కే బాపురావు

**కరీంనగర్ జాన్ 15 (వుదయం ప్రతినిధి):**



కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలి స్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూ జేఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక స్థితి గతులపై జిల్లా కలెక్టర్ కు వివరించి పాఠశాలఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ.. ప్రస్తుతం మన జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దాదాపు 80 శాతం జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక తమ పిల్లలను చదివించుకోలేక, కుటుం బాలను పోషించుకోలేక ఇబ్బంది పడు తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు ఫీజులు కట్టలేకపోతున్నారన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠ శాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక రాయితీ అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరంలో జర్న లిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా జీవో/సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్, భూపతి సంతోష్, జిల్లా ఉపా ధ్యక్షులు కొమ్ము గణేష్, లక్కం సురేష్, కార్యదర్శులు కిరణ్, ఎండి ఖాజా, నాయకులు సుదర్శన్ రెడ్డి, అనిల్, హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు యోహాన్, దీక్షిత్, గౌతమ్, రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు తొలగించడానికి బీజేపీ కుట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లకు పిలుపు**

**అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా**

**మాజీ మంత్రుల పై అడ్లూరి ఫైర్**

**ధర్మపురిలో ఘనంగా బీఎల్ఏల శిక్షణా కార్యక్రమం**

**ధర్మపురి, జూన్15 (వుదయం ప్రతినిధి):**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగించి,అక్రమంగా అధికా రంలోకి రావడానికి కుట్రలు చేస్తోందని మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ ఆరోపించారు. ఈ కుట్రలను భగ్నం చేయాల్సిన బాధ్య త బూత్‌లెవెల్ పోలింగ్‌ఏజెంట్ల పైనే ఉంద న్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై ధర్మపురి నియోజక వర్గ బీఎల్ఏల శిక్షణా కార్యక్రమం సోమవా రం స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో నిర్వ హించారు. ఈ సమావేశానికి మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పిలుపు మేరకు, బీజేపీ ఓటు చోరీ కుట్ర లను అడ్డుకు నేందుకే తెలంగా ణలో ఈ ప్రత్యేక కార్య క్రమం చేపట్టామ న్నారు. ధర్మపురి నియోజక వర్గంలోని 269 పోలింగ్ బూతుల పరిధిలో 2.37 లక్షల ఓటర్లు ఉన్నారని, రానున్న ఎంపీ టీసీ, జెడ్పీ టీసీ ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయభేరి మోగిం చాలంటే ఏజెంట్లు ప్రతి ఓటును కాపా డాలని సూచించారు. ఈ నెలలో ఓటర్ల వద్దకు వచ్చే బూత్ లెవెల్ అధికారులకు ఏజెం ట్లు అన్ని రకాల సమాచారం అం దించి సహకరించాలని కోరారు. మాజీ మంత్రులు టి.జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి అడ్లూరి తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు.వీ రిద్దరూ అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీని బలహీనం చేయాలని చూస్తున్నారని మండిపడ్డా రు.వడ్ల కొనుగోలు, ఇసుక రవాణాలో తాను అవినీతికి పాల్పడి నట్లు నిరూపిస్తే తక్షణమే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి తరహాలో నాయకులను వర్గాలుగా విభజించే రాజకీయం తనకు తెలియదన్నారు. ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ లోనే ఉంటానని, కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తానని స్పష్టంచే శారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొ ట్టాలని పిలుపునిచ్చారు. 90 వేల ఓట్లు ప్రమాదంలో ఉన్నాయి. రుద్ర సంతోష్ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రుద్ర సంతోష్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియో జకవర్గంలో దాదాపు 90వేల ఓట్లు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.నియోజకవర్గంలోని మొత్తం 2.37లక్షల ఓటర్లలో 43 వేల ఓట్లు డబుల్ ఓట్లుగా,మరో 47 వేల ఓట్లు అనుమానాస్పద ఓట్లుగా గుర్తిం చామన్నారు.ఈ నెల 26 నుంచి జులై 25 వరకు బీఎల్‌ఓలు ప్రతి ఇంటికీ వస్తారని, ఓటర్ల పత్రాలను సరిచూసు కుని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పిం చిన ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఏజెంట్లపై ఉందన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య,జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి,ఎ.ఎం.సి చైర్మన్ చిలు.లావణ్య నియోజకవర్గ పరి ధిలోని మండలాల అధ్య క్షులు,సర్పం చులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి బస్టాండ్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**అదనంగా రెండు కొత్త ప్లాట్ ఫామ్‌లు**

**13 రూట్లలో కొత్తగా బస్సు సర్వీసులు**

**అధికారులతో కలిసి బస్టాండ్‌ను పరిశీలించిన మంత్రి అడ్లూరి**

**ధర్మపురి, జూన్ 15 (వుదయం ప్రతినిధి):**



ధర్మపురి బస్టాండ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని,ఇందుకోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తా మని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఆర్టీసీ కరీంన గర్ ఈడీ సోలామన్, కరీంనగర్ ఆర్ఎం రాజు,జగిత్యాల డిపో మేనే జర్‌తో కలిసి ధర్మపురి బస్టాం డ్‌ను క్షేత్రస్థాయిలో పరి శీలించారు.ప్రయాణి కులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బస్టాండ్ పురోగతిపై అధికా రులతో సమీక్షించా రు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ధర్మపురి నియోజ కవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే ఐటీ ఐతో పాటు డిగ్రీ కళాశా లను మంజూరు చేయించామని గుర్తు చేశారు.త్వరలోనే ధర్మపురికి ప్రత్యేక బస్సు డిపోను కూడా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ధర్మ పురి బస్టాండ్ ఆధునికీకరణకు నిధులు కేటా యించేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూ లంగా స్పందించారు.ధర్మపురి నుంచి నిత్యం 4 వేల నుంచి 5 వేల మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుం టారని మం త్రి తెలిపారు.భక్తులు, ప్రయాణి కుల రద్దీని దృష్టిలో ఉంచు కుని బస్టాండ్‌లో అదనంగా రెండు కొత్త ప్లాట్‌ఫామ్‌లను నిర్మించనున్నట్లు వెల్ల డించారు. రానున్న రోజుల్లో ప్రయాణి కులకు తాగునీటి కొరత లేకుండా చూ డటంతో పాటు,శానిటేషన్ పను లను మెరుగుపరుస్తా మన్నారు.కరీంనగర్‌కు ప్రత్యేక సర్వీసులు గ్రామీణ ప్రాంత ప్రయాణికుల ఇబ్బందులను తొలగిం చేందుకు కొత్తగా 13 రూట్లలో బస్సు సర్వీసులను ప్రారంభించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. ప్రయాణికుల సౌకర్యార్థం టైం టేబుల్‌లో మార్పులు చేస్తూ కింది నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు రాత్రి సర్వీసు కరీంనగర్ నుంచి రాత్రి 8 గంటలకు ప్రత్యేక బస్సు ధర్మపురి వరకు నడుస్తుంది.ఇది ఉద్యో గులు,వ్యాపారులకు ఎంతో లబ్ధి చేకూ రుస్తుంది.ఉదయం సర్వీసు ఉదయం 8 గంటలకు ధర్మపురి నుంచి కరీంనగర్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు అందుబాటులో ఉంటుం ది.నియోజకవర్గంలో ప్రయాణి కులు బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుం డా,ఆర్టీసీ సేవలను మరింత బలోపేతం చేస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్న తాధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు: కలెక్టర్

**మంచిర్యాల/జూన్ 15(వుదయం ప్రతినిధి)**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దర ఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలె క్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమ వారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీ కృత జిల్లా కార్యాలయాల భవన సమా వేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతు కులపల్లి గ్రామానికి చెందిన కావేరి శోభ తన పేరు ఇందిరమ్మ మొదటి జాబితా లో వచ్చిందని, ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజే శారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సెగ్గెం ప్రసాద్ ఎస్.సి. కులానికి చెందిన నిరుపేద అయిన తనకు జీవనాధారంగా ఆటో, రెండు పడక గదుల ఇల్లు అందజే యాలని కోరుతూ దరఖాస్తు అందజే శారు. తాండూరు మండలం అచలా పూర్ గ్రామానికి చెందిన కట్ల పోసక్క, కట్ల పోచం లు గ్రామ శివారులో చేపట్టి న అక్రమ కల్వర్టు నిర్మాణంలో తమ భూమి ఆక్రమణ జరుగుతుందని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కరీంన గర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ కు చెందిన సత్యనారాయణ రావు తనకు జిల్లాలోని లక్సెట్టిపేట మండలం మోదెల గ్రామంలో గల భూమి గోదావరి నీటిలో మునిగిందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరపి నష్టపరిహారం ఇప్పించా లని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని దేవాపూర్ కు చెందిన కాంపె లి వెంకటేశం తన కుమారుడికి లక్సెట్టి పేట మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందా రం గ్రామానికి చెందిన కళ్యాణి తనకు గృహజ్యోతి, గ్యాస్ రాయితీ పథకాలు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమ ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధం గా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పను లు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. విద్యా సంవత్స రం ప్రారంభమైనందున విద్యార్థులకు నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏక రూపదుస్తులు అందించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రేక్ఫాస్ట్, మధ్యా హ్న భోజన పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులే సమాజ నిర్మాణానికి పునాది: కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూన్ 15:**



సమాజ నిర్మాణంలో ప్రభుత్వ పాఠశా లల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. గాది గూడ మండలంలోని లోకారి(కె) గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల ప్రాథమిక పాఠశాల భవనాన్ని సోమవారం ఎంపీ గోడం నగేష్, ఆసిఫా బాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మితో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక వసతు లతో కూడిన పాఠశాల భవనాలను నిర్మి స్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన బోధనతో పాటు డిజిటల్ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి విద్యాభివృ ద్ధికి సహకరించాలని కోరారు.

## కృష్ణయజుర్వేద హవనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జూన్ 15 (వుదయం):**

వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజే శ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం (అభినవ విద్యా తీర్థ సదనం) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ కృష్ణ యజుర్వేద హవన కార్య క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హవన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హవనంలో పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణలో వేదాల పాత్ర అత్యంత విశిష్టమైనదని పేర్కొన్నారు. వేద సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువతలో వేదాలు, సంస్కృతి పట్ల అవ గాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్య క్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని అభి ప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సాగు చేసిన వరి పంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్ తూం మధు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వేద పండితులు, శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం నిర్వాహకులు, ప్రజాప్ర తినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సహేతుకంగా... సకాలంలో పరిష్కరించాలి- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**రాజన్న సిరిసిల్ల, జూన్ 15 వుదయం:**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మీకోసం ఆర్థిలను సహేతుకంగా సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సము దాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 205 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఐడీఓసీ ప్రజావాణిలో డీఆర్ఓ జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 135 ఫిర్యాదులు



**నిజామాబాద్, జూన్ 15 :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారు లను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరి ష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లా అధికా రులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్.సీ.ఓలు విధిగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బాలికల పాఠశాలల్లో ఎక్కడైనా టాయిలెట్స్ అవసరం ఉన్న పక్షంలో తక్షణమే ప్రతి పాదనలు పంపాలని అన్నారు. కాగా, ఈ నెల 25 నుండి జూలై 24 వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కొన సాగనుందని, ఈ ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందే అన్ని శాఖల అధికా రులు, ఉద్యోగులు అందరూ బీ.ఎల్.ఓ లను సంప్రదించి మ్యాపింగ్ ను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్ (వుదయం ప్రతినిధి)**




కాగజ్ నగర్ మండలంలోని వంజిరి గ్రామ రైతు వేదికలో జల్ జీవిక స్వచ్ఛం ద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిర్పూర్ శాసనస భ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్య మైన వరి మరియు కంది విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని రైతు లందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పంటల మార్పిడి ప్రక్రియకు రైతులందరూ సహకరించాలని, అంతర పంటలు వేసి లబ్ధి పొందాలని తెలి పారు. లక్ష బస్తాల మక్కలను ఈసారి కౌటాల మరియు కాగజ్ నగర్ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించా మని, రైతులకు చాలా లాభం జరిగిం దని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్క రించడానికి ఎప్పుడు ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ మనోహర్, ఏవో రామకృష్ణ, సర్పంచు గౌత్రే లక్ష్మి, ఉపసర్పంచ్ డోంగ్రే భరత్, పిఏసిఎస్ చైర్మన్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు...



వికారాబాద్, జూన్ 15; (వుదయం జిల్లా ప్రతినిధి):

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.వికారాబాద్: నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వానకాలం సీజన్ కు సంబంధించి ఎరువులు, విత్తనాల విక్రయాలపై క్రమబద్ధీకరణ, నియంత్రణపై కొడంగల్ నియోజకవర్గం వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ...జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలని ఆయన తెలిపారు. ఎవరైనా డీలర్లు నిర్దేశించిన వాటి కంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు నకిలీ విత్తనాలు, బ్లాక్ మార్కెట్లలో విత్తనాలు, నిషేధిత విత్తనాలు విక్రయించినట్లయితే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేసి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. రైతు బీమ, రైతు భరోసా తదితర పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాల పంపిణీకి సంబంధించి రిజిస్టర్ లో నమోదు చేయాలని అదేవిధంగా రైతుల సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ అధికారులు ఎరువుల, విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధుల, ఇతర శాఖల అధికారులను భాగస్వాములను చేసి రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సన్న రకం బియ్యాన్ని పండించేందుకు రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సన్న రకం వరిని సాగుచేసిన వారికి 500 రూపాయలు బోనస్ చెల్లించడం జరుగుతుందని, ఇట్టి విషయంపై రైతుల్లో అవగాహన కల్పించి జిల్లాలో సన్నరకం వరిని సాగు చేసే విధంగా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు

**- విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టిసారించాలి**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల జూన్ 15 (వుదయం కరస్పాండెంట్)



ప్రభుత్వ పాఠశాలలలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలు అడిగారు. పాఠశాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన కమిటీని విద్యార్థుల తో ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయించాలన్నారు. తరగతి గదులతో పాటు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, తదితర సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టుల్లో ప్రత్యేక దృష్టి సారిస్తే పదవ తరగతిలో మంచి మార్కులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. గతేడాది టాపర్స్ గా నిలిచిన విద్యార్థుల కంటే ఈ విద్యా సంవత్సరంలో ప్రస్తుత విద్యార్థులు బాగా చదివి ఇంకా ఎక్కువ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. సెలవులను ఎలా సద్వినియోగం చేసుకున్నారని, సమ్మర్ స్పెషల్ తరగతులకు ఎంతమంది హాజరయ్యారని అడిగారు. విద్యార్థులకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేయడం జరిగిందని, త్వరలోనే ఏకరూప దుస్తులను కూడా ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## రోడ్డు యాక్సిడెంట్ లో మరణించిన నవీన్ కు ప్రగాఢ సానుభూతి



కోహీర్ జూన్ 15 (వుదయం ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న నవీన్ కుమార్ నిన్న రోడ్ ఆక్సిడెంట్ లో అకాల మరణం చెందిన విషయం మనందరికీ తెలిసిందే వారి అకాల మృతి కి ఈ పంచాయతీ కుటుంబం నుండి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల పరిషత్ కార్యాలయం నందు శ్రద్ధాంజలి గటిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు ఆఫీస్ సిబ్బంది , కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు దైవ స్వరూపులు



**సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్**

నారాయణపేట జూన్15 (వుదయం ప్రతినిధి)

తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దానిలో భాగంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులను వారి పిల్లలు గౌరవించాలని, తల్లిదండ్రులు భగవత్ స్వరూపులని, వారిని సేవించుకోవడం మన అదృష్టమని తెలిపారు. నేటి సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు ప్రాముఖ్యత తగ్గిపోతుందని ఉమ్మడి కుటుంబానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కానీ ఈ రోజుల్లో అందరూ ఉమ్మడి కుటుంబానికి దూరమవుతున్నారని తెలిపారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ, బాగోగులు, మెయింటెనెన్స్, మందులు, ఆహార అవసరాలను, ఇంట్లో ప్రశాంతత సరైన సపోర్ట్ ఇచ్చి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఈ రోజుల్లో మనుషులకు ఇవ్వాల్సిన సమయాన్ని టీవీలు, ఫోన్లకు కేటాయిస్తూ వృద్ధులను వృద్ధాశ్రమాల్లో వదిలివేస్తున్నారని, వారు కూడా వృద్ధులు అవుతారని, కుటుంబ సభ్యులు కలిసిమెలిసి వృద్ధులకు సమయం కేటాయించి, వారి మనసును బాధపెట్టకుండా చూసుకోవాలని సూచించారు. ఆస్తులు రాయించుకున్న తర్వాత వృద్ధులను హింసించడం, నిరాదరణకు గురి చేయడం, రోడ్లపై వదిలివేయడం వంటి ఘటనలు జరిగితే, బాధిత వృద్ధులు కోర్టును ఆశ్రయించి కేసు వేస్తే, తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం2007 ప్రకారం ఆ ఆస్తులు తిరిగి వృద్ధులకే దక్కుతాయి అని స్పష్టం చేశారు. వృద్ధులకు ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ట్రోల్ ఫ్రీ నెంబర్ 15100 సంప్రదించాలని, ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి మురళీధర్, సీనియర్ న్యాయవాది రఘువీర్ లు మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం వారికి న్యాయపరంగా లభించే చట్టాల గురించి వివరించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మి పతి గౌడ్ ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఇట్టి సదస్సుకు న్యాయవాదులు జాగృతి కమిటీ సభ్యులు కాలప్ప, కుర్మన్న, నారాయణపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు, లోక్ అదాలత్ సిబ్బంది, పోలీసులు, వయోవృద్ధులు, మహిళలు,కక్షిదారులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోళ్లు

వనపర్తి జూన్ 15 (వుదయం ప్రతినిధి)



వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తిగా ఎఫ్.ఏ.క్యూ (Fair Average Quality) నిబంధనలకు అనుగుణంగా, వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం పానగల్ మండలంలోని జమ్మాపూర్, శాఖాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం సేకరణ, తూకాలు, లోడింగ్, తరలింపు ప్రక్రియలను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తిగా ఎఫ్.ఏ.క్యూ (Fair Average Quality) నిబంధనలకు అనుగుణంగా జరగాలని, రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల మేరకు పరిశీలించి సకాలంలో కొనుగోలు చేయాలని సూచించారు.కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు కేంద్రాల్లో హమాలీల సంఖ్యను పెంచాలని, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు సంబంధించిన ట్రక్ షీట్ల అప్‌డేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, తద్వారా రవాణాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, లోడింగ్ ప్రక్రియ ఎంత వేగంగా పూర్తవుతుందో దానికి అనుగుణంగా సరిపడా రవాణా వాహనాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శులకు సన్మానం..




మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి

నిజాంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో రాజిరెడ్డి అధ్యక్షతన బదిలీపై వెళ్తున్న కార్యదర్శులకు వీడ్కోలు, కొత్తగా వచ్చిన కార్యదర్శులకు స్వాగత సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమన్నారు.ఎక్కడ పని చేసిన సమయపాలన పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీఓ రజినీకాంత్ రెడ్డి,మిషన్ భగీరథఏఈ బిక్షపతి,ఏపీఓ శ్రీనివాస్,టిఏ రవితేజ, సూపరింటెంట్ పరశురాములు, కార్యదర్శులు, వెంకట నరసింహారెడ్డి ,నర్సింలు, శ్యామల,ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు,తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్‌లో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ప్రారంభం



**- తొలిరోజు హాజరైన 420 మంది విద్యార్థులు**
**- రూ. 16.62 కోట్లతో శాశ్వత భవనాల నిర్మాణం: కలెక్టర్ హైమావతి**

సిద్దిపేట, జూన్ 15 (వుదయం బ్యూరో)

మర్కుక్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) వరగంటి శాస్త్రితో కలిసి ఆమె పాఠశాలలోని క్లాస్ రూమ్‌లను, మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన సమయంలోనే ఈ స్కూల్‌ను కూడా వర్చువల్‌గా ప్రారంభించారని, నేటి నుంచి క్రమబద్ధంగా తరగతులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం పూర్వపు పోలీస్ క్వార్టర్స్ భవనాల్లో తాత్కాలికంగా పాఠశాలను నిర్వహిస్తున్నామని, శాశ్వత భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 16 కోట్ల 62 లక్షలను మంజూరు చేసిందని వివరించారు. విద్యార్థులు సురక్షితంగా పాఠశాలకు వచ్చి వెళ్లేలా 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' ఆధ్వర్యంలో 4 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.తొలి ఏడాది ప్రవేశాల వివరాలు:ప్రీప్రైమరీ: రెండు సెక్షన్లలో 100 మంది విద్యార్థులు.1 నుండి 8వ తరగతి: ప్రతి క్లాసుకు 40 మంది చొప్పున 320 మంది.
మొత్తం విద్యార్థులు: 420 మందితో విద్యాసంవత్సరం ప్రారంభమైంది. వచ్చే ఏడాది నుంచి మరిన్ని సెక్షన్లను పెంచుతామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న వీధి కుక్కల తరలింపు



గద్వాల జూన్ 15(వుదయం ప్రతినిధి)

బహిరంగ ప్రదేశాలు, వీధుల్లో సంచరించే కుక్కలను అక్కడి నుంచి తరలించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం గద్వాల మున్సిపాలిటి పరిధిలోని భీంనగర్ లో మున్సిపల్, పశుసంవర్ధక శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాలనీలో సంచరిస్తున్న వీధి కుక్కలను ప్రత్యేక సిబ్బంది సహాయంతో సురక్షితంగా నిర్బంధించి, స్థానిక పశువుల ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో వాటికి సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. శస్త్రచికిత్సల అనంతరం వీటికి యాంటీరేబిస్ టీకాలు కూడా వేయనున్నారు. వార్డులలో కుక్కల సంఖ్యను అదుపు చేయడంతో పాటు, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకే ఈ డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఆపరేషన్లు పూర్తయిన తర్వాత, కోలుకున్న కుక్కలను తిరిగి యథాస్థానంలోనే వదిలిపెడతామని స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య
## టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్

మహబూబ్ నగర్ జిల్లా



ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు 202627 విద్యా సంవత్సరానికి ఫీజుల్లో ఉచిత విద్య కల్పించాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ మురళి మోహన్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని తెలిపారు. ఒకరికి ఉచితంగా, మరొకరికి 50 శాతం ఫీజు రాయితీ అమలు చేయాలని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండిటీ నర్సిములు మాట్లాడుతూ జర్నలిస్టులు నేటి సమాజంలో యాజమాన్యాల నుంచి జీతాలు లేక ఇంటి అద్దె కట్టుకో లేక కుటుంబ పోషణ భారంగా ఉన్న పరిస్థితుల్లో తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించాలంటే ఆర్థిక స్థోమత లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని కోరారు. జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మాట్లాడుతు జిల్లాలో జర్నలిస్టులకు వేతనాలు లేక, నెలవారీ స్థిర ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ పిల్లలను చదివించుకోవడం, కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజుల కారణంగా అనేక మంది జర్నలిస్టులు తమ పిల్లల విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,జిల్లా విద్యాశాఖ అధికారులు,ప్రభుత్వం ప్రత్యేక జీవో లేదా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ , ఐ ఫ్ డబ్ల్యూ జె జాతీయ కమిటీ సభ్యులు ఉమా మహేశ్వరావు ,జిల్లా ఉపాధ్యక్షులు పనుగంటి సురేందర్, సంయుక్త కార్యదర్శి ఖాజా మైనోదీన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగల్ల నరసింహులు, సంఘం నాయకులు శ్యామ్యూల్ సుందర్ చారి, వి ఎస్ శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్, సుకుమార్,మహిపాల్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం - ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు

**- 22 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి తక్షణ చర్యలు**
**- ఎస్పీ టి. శ్రీనివాస రావు**

గద్వాల జూన్ 15 (వుదయం కరస్పాండెంట్)




జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి మరొక సమర్థ వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన మొత్తం 22 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు స్వయంగా స్వీకరించి బాధితులతో నేరుగా మాట్లాడారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో తక్షణం సంప్రదించి చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, “ప్రజల నమ్మకం పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమైనది. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మంగళవారం నుంచి శనివారం వరకు అన్ని పని దినాలలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ప్రజావాణి ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఎక్కడైనా న్యాయం జరగలేదని భావిస్తే జిల్లా స్థాయిలో మమ్మల్ని సంప్రదించాలి” అని పేర్కొన్నారు. భూ వివాదాలు, ఆస్తి సమస్యలు, కుటుంబ కలహాలు వంటి అంశాల్లో చట్టపరమైన పరిష్కారమే తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో నిరంతరం సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.ఈరోజు అందిన ఫిర్యాదుల వివరాలు: కూతుర్లు అన్నం పెట్టడంలేదని - 02, చీటింగ్ కు సంబంధించి - 02, గొడవలు - 04, భూ వివాదాలు సంబంధించి-12, కుటుంబ వివాదాలు సంబంధించి - 01, ఇతర సమస్యలు - 01, మొత్తం: 22 ఫిర్యాదులు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో చిన్నచూపా.?

**----- దళిత సర్పంచ్ అని నిర్లక్ష్యమ! ప్రతిపక్ష పార్టీ సర్పంచ్ అని అలసత్వమా.?**

వికారాబాద్ జూన్ 15 (వుదయం బ్యూరో)




మండల కేంద్రం శివారులో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమం రాజకీయ వివాదానికి దారితీసింది. స్థానిక గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్‌ను కార్యక్రమానికి ఆహ్వానించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధిగా తనను పక్కన పెట్టడం వెనుక రాజకీయ వివక్ష ఉందా.! అనే అనుమానాలు వ్యక్తం చేశారు."దళిత సర్పంచ్‌ననే కారణంతో నిర్లక్ష్యం చేశారా..? ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజాప్రతినిధినని చిన్న చూపా, అలసత్వమా చేశారా..?" అంటూ ప్రభాకర్ ఘాటుగా ప్రశ్నించారు. స్థానిక ప్రజలతో నిత్యం మమేకమై గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న తనను పిలవకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.
బ్రిడ్జి ప్రారంభ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌కు బదులుగా ఇతర గ్రామ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. "గ్రామ పరిధిలో జరిగే కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్‌కు సమాచారం ఇవ్వడం కనీస మర్యాద. ఆ మర్యాద కూడా దక్కకపోవడం విచారకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకుల దృష్టిలో తాను కనిపించకపోయినా, అధికార యంత్రాంగం కూడా ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం మరింత బాధ కలిగించిందని ఉన్నారు. ఎమ్మెల్యే"శంకరన్న కార్యక్రమంలో నా ఉనికి గుర్తుకు రాలేదా? అధికారులకు కూడా స్థానిక ప్రజాప్రతినిధి గుర్తుకు రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది" అంటూ అసహనం వ్యక్తం చేశారు.ఇకనైనా మండల కేంద్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, ప్రాధాన్యం కల్పించాలని ఆయన కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ ఘటన మండల రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా అందరికీ సముచిత గౌరవం దక్కాలనే అభిప్రాయాలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయి..

## కోవిడ్-19 ముందస్తు అంచనా నమూనాలపై పరిశోధనేకు పీహెచ్.డీ.

పటాన్చెరు (వుదయం):



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి బందు ఉప్పలయ్య డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కోవిడ్ 19 వ్యాప్తి గతశీలత అంచనా: వివిధ దేశాలలో కేసుల సరళి, మరణాల కోసం హైబ్రిడ్ గణాంకయంత్ర అభ్యాస (StatisticalMachine Learning) విధానాల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రొఫెసర్ రాధిక మామిడి ఈ సిద్ధాంత వ్యాసాన్ని మూల్యాంకనం చేసి, మౌఖిక పరీక్ష( వైవా వోస్)కు బాహ్య పరీక్షకురాలిగా వ్యవహరించినట్టు తెలిపారు.
ఈ డాక్టరల్ పరిశోధన, పలు దేశాలలో కోవిడ్ 19 కేసుల ధోరణులు, మరణాల అంచనాను మెరుగుపరచడానికి, గణాంక సాంకేతికతలను డీప్ లెర్నింగ్ పద్ధతులతో అనుసంధానించి అధునాతన ముందస్తు అంచనా నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వివరించారు.ఈ అధ్యయనంలో, టగుచి పద్ధతిని ఉపయోగించి ఆప్టిమైజ్ చేసిన ARIMA, VAR, గాసియన్ ప్రాసెస్ విధానాలను లాంగ్ షార్ట్‌టర్మ్ మెమరీ (LSTM) నెట్ వర్కులతో కలిపి వినూత్న హైబ్రిడ్ నమూనాలను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్ నుంచి సేకరించిన కోవిడ్ 19 మరణాల డేటాను ఉపయోగించి చేసిన తులనాత్మక విశ్లేషణలో, టెంపోరల్ కన్వల్యూషనల్ నెట్ వర్క్ (TCN) మోడల్ అత్యధిక అంచనా కచ్చితత్వాన్ని సాధించిందని, సాంప్రదాయ గణాంక నమూనాల కంటే నిలకడగా మెరుగైన పనితీరును కనబరిచిందని వెల్లడైందని పేర్కొన్నారు.ఈ పరిశోధన అంటువ్యాధుల అంచనా కోసం ఒక పటిష్టమైన, సాధారణీకరించదగిన చట్రాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రజారోగ్యం, పర్యావరణ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి రంగాలలో దీనికి వినియోగించే అవకాశం ఉందన్నారు. ఎందుకంటే, ఈ రంగాలలో సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి కచ్చితమైన అంచనాలు చాలా అవసరమని తెలిపారు.డాక్టర్ ఉప్పలయ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోతులబోగుడ మోడల్ స్కూల్‌లో అత్యవసర నియామకం

**- పిజిటి గణిత ఉపాధ్యాయ నియమనకు ఇంటర్వ్యూ**
**- 17న డెమో తరగతి, ఇంటర్వ్యూ నిర్వహణ**

వట్టిపల్లి జూన్ 15 (వుదయం ప్రతినిధి)

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లా వాట్పల్లి మండలంలోని పోతులబోగుడ తెలంగాణ మోడల్ స్కూల్ , జూనియర్ కాలేజీలో పీజీటి గణిత శాస్త్ర ఉపాధ్యాయుని పోస్టును అత్యవసరంగా భర్తీ చేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. దీనా తెలిపారు. హెచ్‌బీటీ (హవర్‌లీ బేస్డ్ టీచర్) విధానంలో ఈ నియామకం చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఎంఎస్సి (గణిత శాస్త్రం), బిఇడి విద్యార్హతలతో పాటు టెట్ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. గణిత శాస్త్ర బోధనలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో డెమో తరగతి, ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు వివరించారు. అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలు, జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ఎం. దీనా కోరారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు క్లాస్మేట్ క్లబ్ ఘన సన్మానం

నాగర్ కర్నూల్ జూన్ 15 (వుదయం బ్యూరో)

ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ పట్టణంలోని సంఘమిత్ర స్కూల్‌లో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.“365 రోజులు - 365 కార్యక్రమాలు”లో భాగంగా 164వ రోజు చేపట్టిన ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన రక్తదాతలను శాలువాలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు.ఈ సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్ మాట్లాడుతూ, రక్తదానం అంటే ఒక ప్రాణాన్ని కాపాడటమేనని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకే రక్తదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు రక్తదాతల సేవలను కొనియాడారు. యువత ఎక్కువ సంఖ్యలో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు .ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షులు కోదండరాములు, కోశాధికారి సురేందర్, జిల్లా కోశాధికారి ఎండి కాజా, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, వేణు గౌడ్, సుదర్శన్, కానిస్టేబుల్ ఆంజనేయులు యాదవ్, ఎస్‌బీఐ ఉద్యోగి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. క్లాస్మేట్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు ప్రశంసించారు.

# గద్వాలలో పగటిదొంగల గుట్టురట్టు.. 4 రోజుల్లోనే ఛేదించిన పోలీసులు!



*** ఇద్దరు నిందితుల అరెస్ట్.. 9 తులాల బంగారం, 60 తులాల వెండి స్వాధీనం**

*** జల్సాల కోసమే చోరీలు.. సీసీ కెమెరా ఆధారాలతో పక్కా స్కెచ్**

**గద్వాల జూన్ 15 (ఉదయం బ్యూరో)**

తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా పగటిపూట చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా తరహా దొంగల ఆట కట్టించారు గద్వాల పోలీసులు. కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించి, ఇద్దరు నిందితులను కటకటాల్లోకి నెట్టారు. వారి వద్ద నుంచి రూ. లక్షల విలువైన 9 తులాల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండితో పాటు చోరీకి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈజీ మనీ కోసం 'స్నేహితుల' స్కెచ్ పోలీసుల కథనం ప్రకారం.. గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన మహబూబ్ (19), రామ్ చరణ్ చిన్ననాటి స్నేహితులు. ఒకరు వెల్డింగ్, మరొకరు మేస్త్రి పనులు చేస్తూ జీవించే వారు. అయితే, జల్సాలకు అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగతనాల బాట పట్టారు. ఈ క్రమంలో గద్వాల భీం నగర్ కాలువ పక్కన తాళం వేసి ఉన్న ఒక ఇంటిని రెండు రోజుల పాటు నిఘా ఉంచి 'రెక్కీ' నిర్వహించారు.

ఈ నెల 10న ఉదయం 11:50 గంటల సమయంలో బైక్‌పై వచ్చి, ఇనుప రాడ్డుతో తాళాలు పగలగొట్టి బీరువాలోని బంగారం, వెండి, రూ. 7 వేల నగదు దోచుకున్నారు. దొంగిలించిన సొత్తును ఇళ్లలో పెడితే దొరికిపోతామనే భయంతో, ఆభరణాలను తమ వెంటే తిప్పుకుంటూ తిరుగుతున్నారు. సీసీ ఫుటేజే 'సింహస్వప్నం'.. వ్యూహాత్మకంగా లాక్‌బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ కే. శంకర్, డీఎస్పీ మొగిలయ్యల పర్యవేక్షణలో గద్వాల సిఐ టంగుటూరి శ్రీను, టౌన్ ఎస్సై కల్యాణ్ ప్రత్యేక బృందంతో రంగంలోకి దిగారు. ఘటనా స్థలంలోని సీసీ కెమెరాల ఫుటేజీలు, సాంకేతిక విశ్లేషణ ఆధారంగా నిందితులను పక్కాగా గుర్తించారు. సోమవారం ఉదయం చెనుగోనిపల్లి రోడ్డు కాలువ పరిసరాల్లో పోలీసులు మాటు వేసి, బైక్‌పై వెళ్తున్న ఇద్దరు నిందితులను వలపన్ని పట్టుకున్నారు. వారిని విచారించగా తామే చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు.

రికవరీ చేసిన సొత్తుబంగారు ఆభరణాలు: 9 తులాలు (హారం, మంగళ సూత్రం, జుంకాలు, ఉంగరాలు)వెండి: 60 తులాలువాహనం: దొంగతనానికి వాడిన బైక్అత్యంత వేగంగా స్పందించి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కేసు ఛేదించిన సిఐ టి. శ్రీను, ఎస్సై కల్యాణ్, పిసిలు చంద్రయ్య, కిరణ్, రామకృష్ణలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు.

# కొల్లాపూర్‌లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మిక తనిఖీ

**- పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి**

**కొల్లాపూర్ జూన్ 15 (ఉదయం ప్రతినిధి)**



కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పట్టణ పారిశుద్ధ్య నిర్వహణ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ పనుల పురోగతిని సమీక్షిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో భాగంగా ముందుగా పట్టణంలోని పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత పనుల్లో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికులతో నేరుగా మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితులు, పని పరిస్థితులు, సంక్షేమ చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా, వారికి అవసరమైన గ్లోవ్స్, మాస్కులు, గౌన్లు తదితర భద్రతా సామగ్రి అందుబాటులో ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, సిబ్బంది కొరత, పరికరాల లభ్యతపై కార్మికుల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని, వారి భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పట్టణంలో పరిశుభ్రత, పచ్చదనం, వ్యర్థాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నాగమణి, వెంకట లక్ష్మయ్య, మౌనిక, శ్రీనివాస్‌లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం ఏ దశలో ఉందో, ప్రభుత్వం నుంచి దశలవారీగా విడుదలయ్యే ఆర్థిక సాయం సకాలంలో అందుతోందో లేదో తెలుసుకున్నారు. నిర్మాణ బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల అవుతున్నాయా, ఏవైనా బకాయిలు ఉన్నాయా, నిర్మాణ సామగ్రి సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సహాయం పూర్తిస్థాయిలో అందేలా చూడాలని, పెండింగ్ బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పర్యటనలో భాగంగా కొల్లాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను కూడా కలెక్టర్ సందర్శించారు. కాంప్లెక్స్‌లోని దుకాణాల వినియోగం, అద్దె ద్వారా లభిస్తున్న ఆదాయం, నిర్వహణ వ్యవస్థ, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరిగేలా అందుబాటులో ఉన్న వాణిజ్య స్థలాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్, కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 'శివ శివా' సాగర్ నీళ్లేవి



*** ప్రాజెక్టు పూర్తయిన రైతులకు అందని సాగునీరు**

*** కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి మోక్షం ఎప్పుడు**

*** 2000 వేల ఎకరాల సాగునీరు నుండి 1000 ఎకరాలకు కుదింపు**

**యాలాల జూన్ 15 (ఉదయం ప్రతినిధి ):-**

కాకర వేణి నది నీరు వృథా పోకుండా ప్రాజెక్టు నిర్మాణం చేపడితే పలు గ్రామాలకు సాగునీరు అందుతుందని భావించారు. శివ సాగర్ పేరుతో బిజెపి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. మండల పరిధిలోని విశ్వనాథ్ పూర్, నాగ సంమందర్ గ్రామాల మధ్య నదిపై ప్రాజెక్టు నిర్మాణం చేపడితే మండల పరిధిలోని ఆయా గ్రామాలకు సాగునీనందించే అవకాశం ఉందని అంచనా వేశారు. ప్రాజెక్టు నిర్మాణం స్థలంలో మొగుళ్ళ సంగమేశ్వర ఆలయం ఉంది. శివాలయం పేరుతో శివసాగర్ అనే ప్రాజెక్టు పుట్టింది. ఉద్యమ ఫలితంగా ఎట్టకేలకు అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి శివ సాగర్ పేరుతో 2005 వ సంవత్సరం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.2008 ప్రాజెక్ట్ నిర్మాణం పనులు ప్రారంభిచారు. అప్పుడు ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేశారు. మంజూరు చేసిన నిధులతో ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతూ వచ్చారు. ఐదు కోట్ల రూపాయలు ప్రాజెక్టు నిర్మాణానికి సరిపోకపోవడంతో నిర్మాణం పనులు ఆగిపోయాయి. శివ సాగర్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే 2000 ఎకరాలకు సాగునీరు అందిస్తామని భావించారు. అది సాధ్యం కాకపోవడంతో ప్రస్తుతం 1000 ఎకరాలకు మాత్రమే సాగును అందించేందుకు ప్రాజెక్టు పూర్తి చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించింది.2018లో రూ.11,20కోట్లు తిరిగి ప్రాజెక్టు నిర్మాణం పనులకు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు మంజూరు చేసి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తూ వచ్చారు. దీంతో ప్రాజెక్టుతో పాటు కుడి, ఎడమ తుముల తోపాటు అలుగు నిర్మానం పూర్తయింది. నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులో భారీగా నీరు చేరుతుంది. ప్రతి సంవత్సరం కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు 4 టి ఎం సీ నీరు నిండి నిండుకుండలా తలపిస్తుంది. కానీ కుడి ఎడమ కాలువల నిర్మాణం లేకపోవడంతో ప్రాజెక్టు నీరు అంత నదిలో కలిసి వృధాగా పోతుంది. ప్రాజెక్టులో నీరు నిండుకున్న రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. కుడి ఎడమ కాలువల నిర్మాణాల కోసం రైతుల నుండి భూసేకరణ చేశారు. కొంతమంది రైతులకు పరిహారం కూడా అందించారు. మరి కొందరి రైతులకు పరిహారమందలేదని విమర్శలు ఉన్నాయి. కుడి, ఎడమ కాలువల నిర్మాణం చేపడితే ప్రాజెక్టు కుడి కాల్వ కింద విశ్వనాథ్ పూర్, రాఘవపూర్, కూకట్, ఎడమ కాలువ కింద యాలాల, గోవిందరావుపేట్, మధుర సంఘం గ్రామాల రైతులకు సాగనిరందుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఎన్నో ఏళ్లుగా తమ పొలాలకు సాగునీరుతుందని ఆశతో ఎదురుచూస్తున్న రైతులుకు కాలువల నిర్మాణం చేపట్టక పోవడంతో సాగునీరు అందక రైతులు నిరాశ చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవ తీసుకొని ప్రాజెక్టు కాలువల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు

# కొల్లాపూర్‌లో హార్టికల్చర్ వర్సిటీ: స్థలపరిశీలన

**కొల్లాపూర్ జూన్ 15 (ఉదయం ప్రతినిధి)**



పట్టణానికి ఇటీవల మంజూరైన హార్టికల్చర్ యూనివర్సిటీ మరియు పాలిటెక్నిక్ కళాశాలల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూముల స్థలాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రెవెన్యూ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతిపాదిత స్థలాల భౌగోళిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, అందుబాటులో ఉన్న భూమి విస్తీర్ణం, విద్యాసంస్థల నిర్మాణానికి అనుకూలత, భవిష్యత్ విస్తరణ అవకాశాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఇతర సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తగిన స్థలాలను ఎంపిక చేయాల్సిన అవసరాన్ని, అలాగే భవిష్యత్‌లో విద్యాసంస్థల విస్తరణకు అవకాశం ఉండేలా ప్రణాళికాబద్ధంగా భూములను కేటాయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హార్టికల్చర్ యూనివర్సిటీ మరియు పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటు వల్ల కొల్లాపూర్ ప్రాంతంలో విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ రంగమైన హార్టికల్చర్‌లో నూతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలు రైతులకు చేరువ కావడానికి ఈ విశ్వవిద్యాలయం దోహదపడుతుందని అన్నారు.భూసేకరణ, స్థలాల బదిలీ, అనుమతుల మంజూరు వంటి ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా సంస్థల ఏర్పాటుతో కొల్లాపూర్ పట్టణం విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు ప్రాంతీయ పురోగతికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్, కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మనియార్పల్లి ప్రభుత్వ పాఠశాలలో లో ఫర్నిచర్ ధ్వంసం



**కోహీర్ జూన్ 15( ఉదయం ప్రతినిధి)**

కోహీర్ మండలంలోని మనియర్ పల్లి గ్రామంలో ఏంపిపిఎస్ పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు ఎవ్వరు లేని సమయం లో గోడ ఫ్యాన్, కుర్చీలను పూర్తిగా ధ్వంసం చేశారు ఉదేశ పూర్వకంగానె ఇలాంటి ఘాతుకానికి పాల్పడరని పలువురు అనుమానం వ్యక్తం చేశారు ఆ గ్రామ సర్పంచ్ బ్యాగారి రాజ్ కుమార్ కోహీర్ మండల సబ్ ఇన్స్ పెక్టర్ నరేష్,కలిసి పాఠశాల ను తనిఖీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మనకు విద్యబుద్దులు నేర్పే దేవాలయాన్ని ఇలాంటి వికృత పనులు చెయ్యడం సరైన పద్ధతి కాదని, ఎవరైనా అకతయిలు ముందు ముందు ఇలాంటి పనులు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హేచ్చరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, జూన్ 15:-ఉ దయం.**



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులను సమగ్రంగా పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంగీత తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎలాంటి జాప్యం చేయరాదని చెప్పారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని వివిధ డివిజన్లు మరియు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 62 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు.అందులో కలెక్టరేట్‌లో 31, సంగారెడ్డి డివిజన్‌కు 15, ఆందోల్ డివిజన్‌లో 0, నారాయణఖేడ్ డివిజన్‌లో 10, జహీరాబాద్ డివిజన్‌లో 6 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన



**- శాసనసభ్యులు విజయుడు అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్**

**అయిజ జూన్ 15 (ఉదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో అలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు సోమవారం నాడు అయిజ మండలం లోని గ్రామాలు, అయిజ మున్సిపాలిటీకి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ రూ. 1,37,15,892/(కోటి ముప్పై ఏడు లక్షల పదిహేను వేల ఎనిమిది వందల తొంబై రెండు రూపాయల) చెక్కులను లబ్ధిదారులకు ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు, మున్సిపాలిటీ చైర్మన్ సి.ఎం.సురేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల బి ఎస్ పార్టీ ఇన్చార్జి వావిలాల రంగారెడ్డి, కో ఆప్షన్ మెంబర్స్ నాగన్న గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, అశ్వ పెద్దయ్య, చరణ్ రెడ్డి, బీఆర్ఎస్వీ అయిజ మండల అధ్యక్షుడు మత్తాలి, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుపై ఎస్‌టీయూ హర్షం

**- పాఠశాలల కుదింపు, హెల్త్ కార్డులపై ప్రభుత్వానికి డిమాండ్లు**

**నాగర్ కర్నూల్ జూన్ 15 (ఉదయం బ్యూరో)**



పేద విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుపై ఎస్‌టీయూ హర్షం వ్యక్తం చేసింది. అయితే పాఠశాలల సంఖ్యను 27 వేల నుంచి 4 వేలకు పరిమితం చేసే నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం తెలిపింది. నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్‌టీయూ భవనంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రమేష్ మాట్లాడుతూ, పాఠశాలలు అందుబాటులో ఉంటేనే 100 శాతం అక్షరాస్యత సాధ్యమని అన్నారు. పాఠశాలల కుదింపుతో గ్రామీణ విద్యార్థులకు విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని, మూసివేతల వల్ల డ్రాప్‌అవుట్స్ సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల కుదింపుపై నిర్ణయం తీసుకునే ముందు ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులతో సహా అన్ని వర్గాలతో చర్చించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల జారీ అంశంపై కూడా ఎస్‌టీయూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. జూన్ 10లోపు హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పినా ఇప్పటికీ అందలేదని విమర్శించింది. మే నెల నుంచే 1.5 శాతం ఆరోగ్య పథకం కింద వేతనాల నుంచి కోతలు కొనసాగుతున్నాయని ఆరోపించింది. ఆరోగ్య పథకం విధివిధానాలను వెంటనే ప్రకటించి, ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు తక్షణమే జారీ చేయాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డితో పాటు పలువురు ఎస్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు న్యాయం జరగాలి - జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్



**మహబూబ్‌నగర్ జిల్లా.**

సోమవారం,మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా విని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖను ఆశ్రయించినప్పుడు వారి వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి పారదర్శకంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని పేర్కొన్నారు.అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన,న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కోహీర్ ఎంపీడీవో కార్యాలయం ముందు దుర్వాసన



**కోహీర్ జూన్ 15 (ఉదయం ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ మండల కేంద్రమైన కోహీర్ ఎంపీడీవో కార్యాలయం ముందు దుర్వాసన వెదజలుతుంది నిత్యం కార్యాలయానికి పదులు సంఖ్యలో వస్తున్న జనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మండల అభివృద్ధి కార్యాలయం చుట్టూ ప్రకలా అభివృద్ధికి నోచక పోవడం చాలా విడ్డూరంగా ఉందంటున్నారు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ నీళ్ల చెత్తాచెదారం ఉండడంతో దుర్వాసన వస్తుంది... కోహీర్ ఎంపీడీవో కార్యాలయం దగ్గర అభివృద్ధి పనులు చేపట్టాలి కార్యాలయానికి లోపలికి బయటికి వస్తున్నప్పుడు విపరీతంగా దుర్వాసన వస్తుంది అభివృద్ధి పనులు చేపట్టి సమస్యను తీర్చాలని పైడి గుమ్మల్ గ్రామవార్డ్ మెంబర్ బందెల ప్రశాంత్ ప్రభుత్వానికి కోరుకుంటున్నాను

# రోడ్డు కోసం రోడ్డు ఎక్కిన పార్టీలు

**- కోటకొండ నుంచి పేట వరకు పాదయాత్ర**

**నారాయణపేట టౌన్ జూన్15 (ఉదయం ప్రతినిధి)**




అప్పక్ పల్లి కోటకొండ కోయిలకొండ మధ్యన అసంపూర్తిగా మిగిలిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్,సిపిఎం,బీఎస్పీ,టి ఆర్ ఎస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం కోటకొండ నుంచి నారాయణపేట వర కు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర కోటకొండ సెంటర్ లోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ప్రారంభ సభకు మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శ కె.కాశీనాథ్ అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం హన్మేష్ మాట్లాడుతూ. ఈ రోడ్డును పూర్తి చేయడంలో ప్రభుత్వం గా నిర్లక్ష్యం వహి స్తునందన్నారు.ఐదు సంవ త్సరాల క్రితం ప్రారంభించిన రోడ్డు ప్రభుత్వం మారిపోయి కొత్త ప్రభుత్వం వచ్చినా కూడా పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదనీ అన్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే జవాబు చెప్పాల్సి న అవసరం ఉంది అన్నారు. రోడ్డు అసంపూర్తిగా మిగిలి పోవడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు చదువులు కొనసాగించడం ఇబ్బందిగా ఉందనీ అన్నారు ఇక్కడ ఉపాధి వెతుక్కునే యువకు లైన ఉద్యోగస్తులకైన చాలా ఇబ్బందిగా మారింది అన్నా రు.ఆర్టీసీ వాళ్లు బస్సు నడ పాలి అంటే ఈ ప్రాంతం నుండి వచ్చే ఆదాయం కంటే బస్సు రిపేర్ కి ఎక్కువ ఖర్చు అవుతున్నది అందుకే బస్సు లు నడపడం లేదని అంటు న్నారు. ఏ ప్రాంతమైన అభి వృద్ధి చెందాలంటే ఆ ప్రాంతం లో రవాణా సౌకర్యాలు నీళ్లు ముఖ్యమైనవి కానీ ఇవి కల్పించడంలో గత ప్రభు త్వాలు నేటి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయనీ అన్నారు. గత అసెంబ్లీ ఎన్ని కల్లో అన్ని పార్టీలు రోడ్డు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చాయి. హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా కూడా వాటిని పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదు అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంపై చిత్త శుద్ధి ఉంటే స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అయినా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ఎంపీ డీకే అరుణ అయినా ఈ రోడ్డుని పూర్తిచేసే అవకాశం ఉన్నది కానీ వాళ్లు నిర్లక్ష్యం గా ఉంటూ ప్రజలపై లేనిచో ఈ ప్రాంతం లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. అనంతరం జిల్లా కలె క్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ పాదయాత్రలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము, తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివ వీరన్న, జిల్లా అధ్యక్షులు కృష్ణ, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగల శ్రీనివాస్, మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు. కోటకొండా మాజీ ఎంపీటీసీ లు సునీత, సరళ, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు జయ, బోయిన్ పల్లి రాము, యాదగిరి, బి.నరసింహ పి.రామకృష్ణ, కొండ నరసిములు, చెన్నారెడ్డి, డివిజన్ నాయకులు హాజీ, ఎదిరింటి నర్సింలు, ప్రతాప్, వెంకట్రములు, అంజి, బాలకృష్ణ, ప్రశాంత్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అందే గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

**- కంకర పరిచి రోడ్డు మరిచారాని ఆవేదన**

**ఉదయం,సిద్దిపేట (జూన్ 15):**



మిరుదొడ్డి మండలంలోని మారుమూల గ్రామమైన అందేకు తక్షణమే బీటీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో సుమారు 25 ఏళ్ల క్రితం నిర్మించిన రహదారి ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. మల్లన్న సాగర్ ప్రాజెక్టు పనుల సందర్భంగా మట్టి రవాణా కారణంగా గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల మేర రహదారి మరింత అధ్వాన్నంగా మారిందని పేర్కొన్నారు. దీంతో గ్రామానికి బస్సు సౌకర్యం నిలిచిపోయిందన్నారు. రోడ్డు దుస్థితి కారణంగా సిద్దిపేటకు ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికారులకు ఆదేశాలు జారీ అయినప్పటికీ, బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా కేవలం గుంతలు పూడ్చి కంకర పరచి పనులను నిలిపివేశారని ఆరోపించారు. ఎనిమిది నెలలు గడిచినా శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు.రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, రైతులు, కూలీలు, విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో పండే ఆకుకూరలు, కూరగాయలను హైదరాబాద్, సిద్దిపేట, కరీంనగర్ మార్కెట్లకు తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అందే గ్రామానికి శాశ్వత బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అందే విలేజ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ చైర్మన్ బుర్ర సతీష్, గ్రామ పెద్ద ఫక్రుద్దీన్, అందే ప్రవీణ్, వార్డు సభ్యుడు మహేష్, సాయి, అఖిల్ తదితరులు ఉన్నారు.

# పేటలో సంపర్క్ అభియాన్ నిర్వహించిన నామాజీ

**నారాయణపేట జూన్15 (ఉదయం ప్రతినిధి)**



ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ సుపరిపాలనకు 12 యెండ్ల పూర్తి చెసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమెరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సమాజ ప్రతిష్ఠిత వ్యక్తుల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలోపాల్గొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రం లో శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ తండ్రి జనసంఘ్ సభ్యులు, రామభక్తులు యజ్ఞ నారాయణ పురోహిత్,ఎస్ఎస్ఎస్ సమాజ అధ్యక్షుడు దేవదత్ డగే పలువురు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ గురించి, కేంద్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని రాష్ట్రాలు సమానమనీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ముందుకుతీసుకెళుతున్నారని అన్నారు.దేశ హితం కోసం దేశాన్ని విశ్వ గురుగా నిలబెట్టేందుకు ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సత్య రఘుపాల్ మిడియా కన్వినార్ కిరణ్ పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## గుండె సమస్యలు ఉంటే మహిళల్లో కనిపించే లక్షణాలు ఇవే..



గుండెపోటు లక్షణాలు అంటే చాలా మందికి వెంటనే గుర్తుకు వచ్చేది తీవ్రమైన ఛాతి నొప్పి. అయితే మహిళల్లో గుండెపోటు ఎల్లప్పుడూ అలాంటి స్పష్టమైన సంకేతాలతోనే వస్తుందనుకోవడం పొరపాటు. కొన్నిసార్లు లక్షణాలు చాలా నిశ్శబ్దంగా, సాధారణ అలసట, అజీర్ణం, ఒత్తిడి లేదా శారీరక బలహీనతలా కనిపిస్తాయి. దీంతో చాలామంది మహిళలు వాటిని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఈ సంకేతాలను ముందుగానే గుర్తించడం ప్రాణాలను కాపాడుతుంది. నిపుణుల ప్రకారం, గుండెపోటు వల్ల మహిళల్లో మరణాలు అన్ని రకాల క్యాన్సర్ల కారణంగా కలిగే మరణాల కంటే ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ, లక్షణాలు సాంప్రదాయ హెచ్చరికలతో సరిపోలకపోవడం వల్ల చాలా సందర్భాల్లో సమస్యను ఆలస్యంగా గుర్తిస్తున్నారు. అందుకే మహిళలు గుండెపోటుకు సంబంధించిన అసాధారణ సంకేతాలపై అవగాహన కలిగి ఉండటం అవసరం. గుండెపోటుకు ముందు కనిపించే ముఖ్యమైన లక్షణాల్లో అసాధారణ అలసట ఒకటి. ఇది సాధారణంగా రోజంతా పని చేసిన తర్వాత కలిగే అలసటలా ఉండదు. కొన్ని రోజుల నుంచి లేదా వారాల ముందే మొదలై, చిన్న చిన్న పనులు కూడా భారంగా అనిపించేలా చేస్తుంది. ఇంతకు ముందు సులభంగా చేసిన పనులు కూడా చేయలేనంతగా శక్తి తగ్గిపోతుంది. విశ్రాంతి తీసుకున్నా లేదా ఆహారం తీసుకున్నా ఈ అలసట తగ్గకపోవడం ప్రత్యేక లక్షణంగా చెప్పవచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కూడా మరో హెచ్చరిక సంకేతం. మెట్లు ఎక్కడం, సరుకులు మోసుకెళ్లడం వంటి సాధారణ పనుల సమయంలో కూడా ఊపిరి సరిగా అందదు. చాలామంది దీనిని శారీరక దారుఢ్యం తగ్గిందని భావించి పట్టించుకోరు. కానీ ఇతర కారణాలు లేకుండానే ఇలా తరచూ జరిగితే జాగ్రత్త అవసరం. గుండెపోటు నొప్పి ఎప్పుడూ ఛాతిలోనే ఉండాల్సిన అవసరం లేదు. మహిళల్లో దవడ, మెడ, పైభాగం వెన్ను లేదా భుజాల్లో నొప్పి కనిపిస్తుంది. ముఖ్యంగా ఎడమవైపు ఈ అసౌకర్యం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. ఈ నొప్పి కండరాలు పట్టేసినట్లు లేదా తలనొప్పి మాదిరిగా అనిపిస్తుంది. కానీ అది తగ్గకుండా కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు. వికారం, అజీర్ణం లేదా పొత్తికడుపు పైభాగంలో అసౌకర్యం కూడా గుండెపోటు సంకేతాలుగా ఉంటాయి. ఇవి సాధారణంగా జీర్ణ సమస్యలుగా భావిస్తారు. దీంతో చాలామంది గుండె సమస్యను అనుమానించరు. అయితే కొన్ని సందర్భాల్లో ఇవే గుండెపోటుకు ముందస్తు హెచ్చరికలుగా ఉంటాయి. అలాగే కారణం లేకుండా చల్లగా చెమటలు పట్టడం లేదా తల తిరిగినట్లు అనిపించడం కూడా గుండెపోటుతో సంబంధం ఉన్న లక్షణాలే. చాలామంది వీటిని నీరసం, డీహైడ్రేషన్ లేదా ఒత్తిడి కారణంగా భావిస్తారు. కానీ ఇతర లక్షణాలతో కలిసి ఇవి కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవడం మంచిది. మహిళల్లో గుండెపోటు లక్షణాలు పురుషుల కంటే భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున, శరీరం పంపే ఈ సూక్ష్మ సంకేతాలను నిర్లక్ష్యం చేయకూడదు. అసాధారణ అలసట, శ్వాసకోశ ఇబ్బందులు, దవడ లేదా వెన్నునొప్పి, అజీర్ణం, చల్లని చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం ద్వారా తీవ్రమైన ప్రమాదాన్ని నివారించవచ్చు.

## స్వీట్‌కార్న్‌తో చిక్కటి పానీయం

మామిడి పండు మొదలు అల్లం వరకూ అనేక కాన్‌సన్ట్రేట్ డ్రింక్స్ చేసుకుంటున్నాం కదా! ఈసారి మరింత స్పెషల్‌గా స్వీట్‌కార్న్ పానీయం మీ కోసం.. కావలసినవి: స్వీట్‌కార్న్ గింజలు – కిలో, నీళ్లు – లీటర్,



పంచదార – ఒకటిన్నర కిలోలు, నిమ్మరసం – పావు కప్పు, ఉప్పు – రుచికి తగినంత, యాలకుల పొడి – స్పూన్

తయారీ: స్వీట్‌కార్న్‌ను ఉడికించాలి. చల్లారిన తర్వాత మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ ప్యూరీని పల్చని వస్త్రంతో వడకట్టి ద్రవాన్ని మాత్రమే తీసుకోవాలి. అందులో నీళ్లు, పంచదార జోడించి.. మధ్యస్థమైన సెగ మీదుంచి కలియతిప్పుతుండాలి. సిరప్ కొద్దిగా చిక్కబడిన తర్వాత.. ఉప్పు, నిమ్మరసం జతచేయాలి. ఏడెనిమిది నిమిషాలు మరిగించి.. చివరగా యాలకుల పొడి వేసి.. స్టౌ ఆఫ్ చేయాలి. చల్లారిన తర్వాత.. తడి లేని, గాలి చొరబడని సీసాలోకి తీసుకోవాలి. తాగదలచినప్పుడు గ్లాసు నీళ్లలో రెండు స్పూన్ల కాన్‌సన్ట్రేట్ కలిపితే సరిపోతుంది. చల్లగా కావాలంటే ఐస్ క్యూబ్స్ జతచేయొచ్చు. ఈ పానీయాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే రెండు నెలలు నిలవుంటుంది. చల్లారిన కాన్‌సన్ట్రేట్‌లో ఒక గ్రాము సోడియం బెంజోయేట్‌ను కలిపితే.. మరింత కాలం నిలవుంటుంది. అయితే పరిశుభ్రత, పదార్థాల నాణ్యత, సరైన మోతాదులో తీసుకోవడం, ఫుడ్–సేఫ్టీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి. స్వీట్‌కార్న్ తక్కువ ఆమ్లత్వం (లో యాసిడ్) కలిగిన ఆహారం. కాబట్టి సాధారణ ఉష్ణోగ్రతలో ఎక్కువ కాలం నిలవుండదు. కాబట్టి ఫ్రిజ్‌లోనే ఉంచాలి. రంగు, రుచి, వాసన ఏది మారినా ఉపయోగించకూడదు. భద్రపరచడానికి స్టెరిలైజ్ చేసిన సీసా చాలా ముఖ్యం.

## వ్యాయామం చేసే సమయంలో నీళ్లను తాగవచ్చా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?

వ్యాయామం చేస్తున్నప్పుడు శరీరం అధిక శక్తిని వినియోగిస్తుంది. ఈ ప్రక్రియలో శరీర ఉష్ణోగ్రత పెరగడంతో చెమట ద్వారా వేడిని బయటకు పంపించి శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. అయితే చెమటతో పాటు శరీరంలోని ద్రవాలు కూడా బయటకు వెళ్తాయి. అందుకే వ్యాయామ సమయంలో సరైన హైడ్రేషన్ చాలా ముఖ్యం. అయినప్పటికీ, వర్కౌట్ మధ్యలో నీరు తాగడం మంచిదేనా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. కొంతమంది వ్యాయామం చేస్తున్న సమయంలో నీరు తాగితే పొట్ట బరువుగా అనిపిస్తుందని లేదా పనితీరు తగ్గుతుందని భావిస్తారు. అందువల్ల వర్కౌట్ పూర్తయ్యే వరకు నీరు తాగకుండా ఉండేందుకు ప్రయత్నిస్తారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య నీరు తాగడంలో కాదు, ఒకేసారి ఎక్కువ మొత్తంలో వేగంగా తాగడంలో ఉంటుంది. ఒకేసారి అధికంగా నీరు తాగితే అసౌకర్యం కలుగుతుంది. కానీ వ్యాయామం మొత్తం సమయంలో కొద్ది కొద్దిగా నీరు తాగడం ఉత్తమ పద్ధతిగా సూచిస్తున్నారు. వ్యాయామ సమయంలో హైడ్రేషన్ ఎందుకు అవసరమనే ప్రశ్నకు సమాధానం చాలా సులభం. శరీరం చెమట ద్వారా ద్రవాలను కోల్పోతుంది. ఆ ద్రవాలను తిరిగి భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. స్వల్ప స్థాయి డీహైడ్రేషన్ కూడా



శారీరక పనితీరును ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల స్టామినా తగ్గడం, కండరాల శక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం, కండరాల పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. డీహైడ్రేషన్ ప్రభావం కేవలం అలసటకే పరిమితం కాదు. ఇది పరోక్షంగా గాయాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. శరీరంలో తగినంత ద్రవాలు లేకపోతే కండరాలు త్వరగా అలసిపోతాయి. అలసిన కండరాలు కీళ్లకు సరైన మద్దతు ఇవ్వకపోవడంతో సమతుల్యత, సమన్వయం దెబ్బతింటాయి. ముఖ్యంగా వెయిట్ ట్రైనింగ్, పరుగులు లేదా అధిక తీవ్రత కలిగిన వ్యాయామాల సమయంలో ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుంది. ఫలితంగా కండరాలు, లిగమెంట్లు, కీళ్లపై అదనపు ఒత్తిడి పడుతుంది. వ్యాయామం సమయంలో డీహైడ్రేషన్‌కు గురవుతున్నారో లేదో కొన్ని సంకేతాల ద్వారా తెలుసుకోవచ్చు. అసాధారణ అలసట, తల తిరగడం, తలనొప్పి, కండరాల నొప్పులు లేదా తిమ్మిర్లు వంటి లక్షణాలు కనిపిస్తే శరీరానికి మరింత ద్రవాలు అవసరమని అర్థం చేసుకోవాలి. హైడ్రేషన్ కోసం ప్రస్తుతం మార్కెట్లో అయానైజ్డ్ వాటర్, ఆల్కలైన్ వాటర్, స్పోర్ట్స్ డ్రింక్స్ వంటి అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే సాధారణంగా వ్యాయామం వల్ల కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడానికి సాధారణ నీరే సరిపోతుంది. ఎక్కువసేపు వ్యాయామం చేసే వారు, అధికంగా చెమటలు పట్టే వారు లేదా ఎండలో వ్యాయామం చేసే వారు ఎలక్ట్రోలైట్స్ కలిగిన పానీయాలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు.

## బరువు తగ్గేందుకు కొత్తగా ట్రెండ్ అవుతున్న 9–1 హెల్త్ రూల్..

బరువు తగ్గేందుకు కొత్త కొత్త డైట్‌లు, ఫిట్‌నెస్ చాలెంజ్‌లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం పొందుతున్న ఈ రోజుల్లో, సులభంగా పాటించగలిగే ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. అలాంటి విధానాల్లో ప్రస్తుతం ప్రాచుర్యం పొందుతున్నది 9–1 హెల్త్ రూల్. కఠినమైన ఆహార నియమాలు లేదా ఆకలి మానేసే డైట్‌లకు బదులుగా, ప్రతిరోజూ ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరుచుకోవడంపై ఈ పద్ధతి దృష్టి పెడుతుంది. 9–1 హెల్త్ రూల్‌లో రోజంతా పాటించాల్సిన తొమ్మిది ఆరోగ్యకరమైన అలవాట్లు ఉంటాయి. ఇవి పోషకాహారం, శారీరక చలనం,



నీటి వినియోగం, నిద్ర, మానసిక ఆరోగ్యం వంటి అంశాలను సమతుల్యంగా మెరుగుపరచడంలో సహాయపడతాయి. కేవలం కేలరీలు లెక్కించడం కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని స్థిరంగా కొనసాగించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ నియమం ప్రకారం రోజుకు 9 గంటల పాటు శరీరం చురుకుగా ఉండేలా చూసుకోవాలి. దీని అర్థం 9 గంటలపాటు వ్యాయామం చేయడం కాదు. ఎక్కువసేపు ఒకేచోట కూర్చోకుండా నడవడం, నిలబడటం, ఇంటి పనులు చేయడం, మధ్య మధ్యలో స్ట్రెచింగ్ చేయడం వంటి చిన్న చిన్న కదలికలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలి. రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగాలి. తగినంత నీరు శరీర జీవక్రియలను మెరుగుపరచడంతోపాటు జీర్ణక్రియ, శక్తి స్థాయిలు, ఆకలి నియంత్రణకు కూడా సహాయపడుతుంది. రోజువారీ ఆహారంలో కనీసం ఏడు సర్వింగ్స్ పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. ఇవి ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందించడంతో పాటు ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తాయి. ప్రతిరోజూ ఆరు భాగాల ప్రోటీన్ ఆహారం తీసుకోవడం కూడా ఇందులో భాగం. ప్రోటీన్ కండరాలను కాపాడటంలో, శరీర పునరుద్ధరణలో, ఆకలిని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అల్ట్రా ప్రాసెస్డ్ లేదా అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను వారానికి ఐదు సందర్భాల కంటే ఎక్కువ తీసుకోకూడదు. ఇలా చేయడం ద్వారా అధిక చక్కెర, ఉప్పు, అనారోగ్యకర కొవ్వుల వినియోగాన్ని తగ్గించవచ్చు. రోజులో కనీసం నాలుగు సార్లు చిన్న విరామాలు తీసుకుని నడవడం లేదా స్ట్రెచింగ్ చేయాలి. దీర్ఘకాలం కూర్చోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతిరోజూ కనీసం ఏడు గంటల నాణ్యమైన నిద్ర అవసరమని ఈ నియమం చెబుతోంది. సరిపడా నిద్ర ఆకలిని నియంత్రించే హార్మోన్ల పనితీరును మెరుగుపరచడంతోపాటు బరువు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది.

## జామ గింజలతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..!



జామ గింజలు తినదగినవి, వాటిల్లోని పీచు పదార్థం, ఆరోగ్యకరమైన కొవ్వులతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు ఆదర్శ గౌడ. పండుతో సహా వీటిని ఎప్పుడైతే తింటామో.. మొతం పీచు పదార్థం శరీరానికి అంద తుంది. ఫలితంగా జీవక్రియ క్రమబద్ధతకు, పేగు ఆరోగ్యానికి, కడుపు నిండిన భావన వంటి ఉపయోగాలు ఉంటాయని చెబుతున్నారు. జామ గింజల నూనెలో అసంతృప్త కొవ్వు ఆమ్లాలు, తక్కువ మొత్తంలో ఒమేగా–3, ఒమేగా –6 కొవ్వుల తోపాటు విటమిన్ ఈ, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. గింజలను నలపడం లేదా నమలడం వల్ల వాటిలో దాగిఉన్న పోషకాలు నేరుగా విడుదల కావడానికి సహాయపడతాయట. తద్వారా జీర్ణక్రియ(అరుగుదల) సమయంలో అవి మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల తోపాటు పీచు పదార్థాన్ని అందిస్తాయి. ఇది మలానికి బలాన్ని చేకూర్చి జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలడానికి సహాయపడుతుందనట. అలాగే ఈ పండులో విటమిన్ సీ, లైకోపీన్, పొటాషియం సమృద్ధిగా ఉంటాయట. అందువల్ల జామ అందుబాటులో ఉన్న అత్యంత పోషక–సాంద్రత కలిగిన ఉష్ణమండల పండ్లలో ఒకటిగా పేర్కొటారని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. గింజలు గట్టిగా ఉన్నప్పటికీ, ఆరోగ్యంగా ఉన్నవాళ్లంతా పండులో ఉన్న ఈ భాగాన్ని నిరంభ్యంతరంగా తినవచ్చని చెబుతున్నారు నిపుణులు. వీటిలో పోషక విలువలు తక్కువగానే ఉండవచ్చు, కానీ వాటిని పారేయడం వల్ల విలువైన పీచుపదార్థం, సహజంగా లభించే ఫైటోన్యూట్రియెంట్లను కోల్పోయినట్లేనని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. అందుకే గింజలను ఉమ్మివేయడానికి బదులుగా, పండిన జామకాయను తినేటప్పుడు వాటిని బాగా నమలండి లేదా అదనపు పీచుపదార్థం, ప్రయోజనకరమైన కొవ్వుల కోసం పండు మొత్తాన్ని స్మూతీస్‌లో కలుపుకోని తినమని సూచిస్తున్నారు నిపుణులు.

## రోజూ నిరంతరాయంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారా..

రోజును ఎలా ప్రారంభిస్తామన్నది ఆ రోజు మొత్తం శారీరక, మానసిక స్థితిపై ప్రభావం చూపుతుంది. అయితే చాలా మందికి ఉదయం నిద్రలేవగానే ఫోన్ చూడటం, పనుల జాబితా గురించి ఆలోచించడం, సమయానికి అన్నీ పూర్తి చేయాలనే ఒత్తిడి మొదలవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో రోజును ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో ప్రారంభించేందుకు కొన్ని సాధారణ ఆలోచనలు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతి పని ఈ రోజే



కచ్చితంగా సరిగ్గా జరగాల్సిన అవసరం లేదని గుర్తుంచుకోవడం ముఖ్యం. చాలా మంది రోజును ప్రారంభించే ముందే తమపై అధిక అంచనాలు పెట్టుకుంటారు. పనిలో ఒక్క తప్పు కూడా జరగకూడదు, వ్యాయామం తప్పక పూర్తి కావాలి, అన్ని పనులు సమయానికి ముగియాలి అనే ఒత్తిడి పెంచుకుంటారు. కానీ అనుకోని పరిస్థితులు, ఆలస్యాలు లేదా మార్పులు సహజం. అందువల్ల రోజు పరిపూర్ణంగా ఉండాల్సిన అవసరం లేదని అంగీకరించడం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. గతంలో ఎదుర్కొన్న కష్టాలను ఒకసారి గుర్తు చేసుకోవడం కూడా ధైర్యాన్ని ఇస్తుంది. పరీక్షలు, ఉద్యోగ ఇంటర్వ్యూలు, కుటుంబ సమస్యలు లేదా పని ఒత్తిడి వంటి ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఇప్పటికే అధిగమించి ఉంటారు. అప్పట్లో అవి పెద్ద సవాళ్లుగా అనిపించినా వాటిని విజయవంతంగా ఎదుర్కొన్న అనుభవం చాలా మందికి ఉంటుంది. అదే విషయం గుర్తుచేసుకుంటే ప్రస్తుత సవాళ్లు అంత భయంకరంగా అనిపించవు. ఇతరులతో పోల్చుకోవడం వల్ల అనవసరమైన నిరాశ పెరుగుతుంది. ముఖ్యంగా సోషల్ మీడియా యుగంలో ఇతరుల విజయాలు మాత్రమే ఎక్కువగా కనిపిస్తాయి. ఎవరో ఇల్లు కొనుగోలు చేసిన వార్త, విదేశీ ప్రయాణాలు లేదా ఉద్యోగ ప్రమోషన్లు చూసి చాలామంది తమ పురోగతిని తక్కువగా భావిస్తారు. అయితే ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నంగా ఉంటుంది. సోషల్ మీడియాలో కనిపించని కష్టాలు, వైఫల్యాలు కూడా ప్రతి ఒక్కరి జీవితంలో ఉంటాయని గుర్తుంచుకోవాలి. పెద్ద లక్ష్యాలను చూసి వెనక్కి తగ్గడం కంటే చిన్న అడుగులతో ప్రారంభించడం మంచిది. సరైన సమయం కోసం ఎదురుచూడటం కంటే ఒక చిన్న పని అయినా మొదలుపెట్టడం ప్రయోజనకరం. ఒక ఈ–మెయిల్ పంపడం, ఒక పేజీ చదవడం లేదా ఒక ఫోన్ కాల్ చేయడం వంటి చిన్న చర్యలే పెద్ద పురోగతికి పునాది వేస్తాయి. తనపై తాను కాస్త దయతో ఉండటం కూడా మానసిక ఆరోగ్యానికి అవసరం. ఒక పని మరిచిపోవడం, చిన్న తప్పు చేయడం లేదా ఆశించిన ఫలితం రాకపోవడం వల్ల చాలామంది తమను తాము తీవ్రంగా విమర్శించుకుంటారు. కానీ అదే పరిస్థితిలో ఉన్న స్నేహితుడితో ఎలా సానుభూతిగా మాట్లాడతారో, వ్యక్తిగతంగా కూడా ఎవరికి వారు అలాగే వ్యవహరించడం అవసరం. తప్పులు చేయడం జీవితంలో సహజమని అంగీకరించడం వల్ల అనవసరమైన ఒత్తిడి, అపరాధ భావన తగ్గుతాయి. ఈ చిన్న ఆలోచనలు ఉదయాన్ని మరింత ప్రశాంతంగా మార్చడమే కాకుండా రోజంతా సానుకూల దృక్పథాన్ని కొనసాగించేందుకు సహాయపడతాయని మానసిక నిపుణులు చెబుతున్నారు.

## జీరో ఆయిల్ బ్రౌన్ రైస్ కిచిడీ

ఇటీవలి కాలంలో చాలామందిని బాధపెడుతున్న సమస్య ఊబకాయం. బరువు తగ్గటానికి వ్యాయామంతో పాటు నూనె తగ్గించడమూ ముఖ్యమే. అందులో భాగంగా నూనె అక్కర్లేని బ్రౌన్ రైస్ కిచిడీ మీ కోసం..

కావలసినవి: బ్రౌన్ రైస్ – కప్పు, పెసర పప్పు – అర కప్పు, ఉల్లిపాయలు – 2, టొమాటో – 1, క్యారెట్ ముక్కలు – అర కప్పు, బీన్స్ – 6, బఠాణీలు – పావు కప్పు, పచ్చిమిర్చి – 3, అల్లం తురుము – టేబుల్ స్పూన్, జీలకర్ర – స్పూన్, మిరియాల పొడి –



అర స్పూన్, పసుపు – పావు స్పూన్, ఉప్పు – రుచికి తగినంత, కొత్తిమీర – 2 టేబుల్ స్పూన్లు, నీళ్లు – 5 కప్పులు, తయారీ: ఉల్లి తదితర కూరగాయలను సన్నగా తరిగి ఉంచాలి. బ్రౌన్ రైస్‌ను కడిగి 20 నిమిషాలు నానబెట్టాలి. పెసర పప్పును వేయించి, చల్లారాక కడిగి ఉంచాలి. కుక్కర్‌లో బ్రౌన్ రైస్, పెసరపప్పు, బఠాణీలు, ఉల్లి, పచ్చిమిర్చి, టొమాటో, క్యారెట్, బీన్స్ ముక్కలు వేయాలి. అందులో అల్లం తురుము, జీలకర్ర, మిరియాల పొడి, పసుపు, ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు 5 కప్పుల నీళ్లు జతచేయాలి. మధ్యస్థమైన సెగ మీద రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. ప్రెజర్ పూర్తిగా తగ్గిన తర్వాత మూత తీసి.. బాగా కలపాలి. చివరగా కొత్తిమీర చల్లితే.. జీరో ఆయిల్ కిచిడీ రెడీ. రైతా, సలాడ్, ఉల్లిపాయ ముక్కలతో వేడివేడిగా సర్వ్ చేస్తే.. చాలా రుచిగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు ఇలా ట్రై చేయవచ్చు.

## మల్టీగ్రెయిన్ హెల్త్ మిక్స్ చేసేద్దాం!

పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ పోషకాహారం చాలా అవసరం. అందుకోసం మల్టీగ్రెయిన్ హెల్త్ మిక్స్‌ను కొనకుండా.. మనమే చేసుకోవచ్చు. ఈ మిక్స్ కోసం.. జీడిపప్పులు – 50 గ్రాములు, యాలకులు – ఆరేడు, రాగులు – అర కిలో, జొన్నలు, సజ్జలు, గోధుమలు – పావు కిలో చొప్పున, శనగలు, పెసలు, ఓట్స్ – 200 గ్రా చొప్పున, గుమ్మడి, బాదంపప్పులు, అవిసె, పొద్దుతిరుగుడు గింజలు, ఉలవలు – 100 గ్రా చొప్పున తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. రాగులు, జొన్నలు, సజ్జలు, గోధుమలు, శనగలు, పెసలు, ఓట్స్, గుమ్మడి, అవిసె, పొద్దుతిరుగుడు గింజలు, ఉలవలు, బాదం, జీడిపప్పులను విడివిడిగా వేయించాలి. నూనె వేయాల్సిన అవసరం లేదు. అన్నీ పూర్తిగా చల్లారిన తర్వాత యాలకులు జతచేసి మెత్తగా పౌడర్ చేసుకుంటే.. ఇన్‌స్టంట్ మల్టీగ్రెయిన్ హెల్త్ మిక్స్ సిద్ధమవుతుంది. ఇంట్లో గ్రైండ్ చేస్తే జార్ పాడయ్యే అవకాశం ఉంది. మిల్లులో పట్టించుకోవడం ఉత్తమం. ఈ పొడిని గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి.

డ్రింక్ తయారీ..: అరకప్పు నీళ్లలో రెండు స్పూన్ల హెల్త్ మిక్స్ పొడి వేసి ఉండలు కట్టకుండా కలపాలి. అందులో కప్పు పాలు పోసి.. సన్న సెగ మీద ఆరేడు నిమిషాలు ఉడికించాలి. చివర్లో ఒక స్పూన్ బెల్లంపొడి జోడించి సెగ తీసేయాలి. ఇక రుచీ, పోషకాల హెల్త్ డ్రింక్ సిద్ధం. దీన్ని ఉదయం అల్పాహారంగా లేదా సాయంత్రం పోషక పానీయంగా తీసుకోవచ్చు.



## ఐపీఓకు రేజర్‌పే రెడీ




ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ రేజర్‌పే తొలి పబ్లిక్ ఆఫర్‌కు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన ముసాయిదా పత్రాలను కాన్ఫిడెన్షియల్ రూట్‌లో సెబీకి దరఖాస్తు చేసినట్లు సమాచారం. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.5–6 వేల కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించిన ప్రీ ఫైల్డ్ ముసాయిదా పత్రాలను సెబీకి, స్టాక్ ఎక్స్చేంజీల్లో కంపెనీ ఫైల్ చేసినట్లు తెలుస్తోంది. ఐపీఓ ద్వారా ఎంత సమీకరించేదీ కంపెనీ అధికారికంగా ఇంకా వెల్లడించలేదు.




# భారీ లాభాల్లో ముగిసిన సూచీలు..

దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెరదించుతూ శాంతి ఒప్పందంపై అమెరికా–ఇరాన్ ప్రకటన చేసిన నేపథ్యంలో చమురు



ధరలు భారీగా దిగొచ్చాయి. ప్రపంచ ఇంధన సరఫరాకు కీలకమైన హర్మూజ్ జలసంధి త్వరలో తెరుచుకోనుండడంతో ప్రపంచ మార్కెట్‌లూ ఊపిరి పీల్చుకున్నాయి. దాదాపు 4 నెలల ఉద్రిక్తతలకు శుభం కార్డు పడడంతో దలాల్ స్ట్రీట్‌లో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా లాభపడగా.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో 700 పాయింట్ల లాభంతో సరిపెట్టుకుంది. నిఫ్టీ 23,850 పాయింట్ల ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 76,725.27 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,527.95) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,821.07 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 736.38 పాయింట్ల లాభంతో 76,264.33 వద్ద ముగిసింది. నిఫ్టీ 231 పాయింట్ల లాభంతో 23,853.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, ఇండిగో, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎటర్నల్ షేర్లు లాభపడ్డాయి. ఎన్టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4338 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఆసియా మార్కెట్‌లు లాభాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్లు సైతం లాభాలతో ప్రారంభమయ్యాయి.

# అలా అయితే అన్ని రంగాల్లో సంక్షోభమే: సత్యనాదెళ్ల




ప్రపంచమంతా ఏఐ (AI) వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల (Satya Nadella) కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలు కేవలం కొన్ని కంపెనీల నియంత్రణలోనే ఉండిపోతే, అన్ని రంగాలు తమ నైపుణ్యాన్ని, దీర్ఘకాలిక పోటీతత్వాన్ని కోల్పోయి సంక్షోభంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మానవ నైపుణ్యం ఆధారంగా ఏఐని నిర్మించాలని కంపెనీలకు సూచించారు. మానవులు, ఏఐ వ్యవస్థలు ఒకరి నుంచి ఒకరు నిరంతరం నేర్చుకోగల దశలోకి వ్యాపారాలు ప్రవేశిస్తున్నాయన్నారు.
ప్రస్తుతం ఉత్పాదకతను మెరుగుపరచడానికి మాత్రమే కాకుండా ఇతర పనులకు కూడా కృత్రిమ మేధను వినియోగిస్తుండడంతో రాబోయే ఏఐ యుగం మునుపటి సాంకేతిక పరివర్తనల కంటే భిన్నంగా ఉంటుందని సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భవిష్యత్ కంపెనీల్లో రెండు రకాల ఎదుగుదల ఉండాలన్నారు. మానవుల పరిజ్ఞానం, సృజనాత్మకత, ఏఐ సాంకేతికత కలిస్తేనే సంస్థలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఏఐని స్వతంత్ర మేధస్సుగా చూడకూడదని, మానవ ఆలోచనలను పెంచే, ప్రజల లక్ష్యాల సాధనకు దోహదపడే టూల్‌గా చూడాలన్నారు. ఏఐ తన సామర్థ్యాన్ని మరింత పెంచుకునే కొద్దీ మానవ నైపుణ్యం కూడా మరింత మెరుగవుతుందన్నారు. కంపెనీకి లక్ష్యాలు నిర్దేశించడంలో, విభిన్నరంగాలలోని ఆలోచనలను అనుసంధానించడంలో ఉద్యోగులు ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తారని వెల్లడించారు. విదేశీ ఏఐ సాంకేతికతపై అధికంగా ఆధారపడకుండా కంపెనీలను మరింత అభివృద్ధి పరిచేలా సొంత సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

## బంగారానికి మళ్లీ డిమాండ్..

దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండికి మళ్లీ గిరాకీ పెరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడం, చమురు ధరలు దిగిరావడం, రూపాయి విలువ బలోపేతం వంటి



కారణాలతో ఈ లోహాల ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం హైదరాబాద్ విపణిలో 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,490 పలికింది. అటు వెండి ధర కూడా ఎగబాకింది. కేజీ వెండి ధర రూ.2.57లక్షలకు చేరింది. గతవారం ఒకదశలో బంగారం ధర రూ.1,50,000 కన్నా దిగువకు పడిపోయిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ విపణిలోనూ బంగారం, వెండికి డిమాండ్ పెరిగింది. స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 4,323 డాలర్లు, ఔన్సు వెండి ధర 70.38 డాలర్లకు చేరింది. గతవారం పసిడి ధర ఒక దశలో దాదాపు 4000 డాలర్లకు తగ్గింది. ఇక, కమొడిటీ ఎక్స్చేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ.1,53,258గా ఉంది. వెండి ఫ్యూచర్స్ ధర రూ.2,52,383గా ట్రేడ్ అవుతోంది. ఇరాన్‌తో డీల్ కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో మూడు నెలలకు పైగా సాగిన యుద్ధానికి ముగింపు లభించినట్లయ్యింది. ఈ పరిణామాలతో ముడి చమురు ధరలు భారీగా దిగొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ 83 డాలర్లకు పడిపోయింది. అటు డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 53 పైసలు బలపడి 93.65 వద్ద ట్రేడ్ అవుతోంది.

# ఐపీఓకు ఎన్ఎస్ఈ




దేశంలో అతిపెద్ద స్టాక్ ఎక్స్చేంజ్ అయిన నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ).. పబ్లిక్ ఇష్యూకు అనుమతి కోరుతూ సోమ/మంగళవారాల్లో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు సమర్పించనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు వెల్లడించాయి. సెబీ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) అందిన తర్వాత, ఫిబ్రవరి 6న ఎన్ఎస్ఈ బోర్డు ప్రతిపాదిత ఐపీఓకు ఆమోదం తెలిపిన సంగతి విదితమే. ఈ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలోనే ఉండనుంది. ఇందులో తాజా షేర్ల జారీ ఉండదు. ఎన్ఎస్ఈలో 10.72% వాటాతో, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) అతిపెద్ద వాటాదారుగా ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), దాని అనుబంధ సంస్థ అయిన ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ కలిసి సుమారు 7.5% వాటా కలిగి ఉన్నాయి. విదేశీ పెట్టుబడిదార్లలో టెమాసెక్ అనుబంధ సంస్థ అయిన అరండా ఇన్వెస్ట్‌మెంట్స్, కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (సీపీపీఐబీ)ఉన్నాయి. ఈ సంస్థలే వాటాలు విక్రయించే అవకాశం ఉంది. క–లొకేషన్ వివాదంతో పాటు నియంత్రణసమస్యల కారణంగా దశాబ్ద కాలంగా ఎన్ఎస్ఈ లిస్టింగ్ ప్రణాళికలు నిలిచిపోయిన సంగతి విదితమే. ఈ ఏడాది జనవరిలో ఎన్ఎస్ఈకి సెబీ ఎన్ఓసీ జారీ చేసింది.

# ఇక ఐదు కంపెనీలుగా వేదాంతా..

వేదాంతా గ్రూప్‌నకు చెందిన విభజిత నాలుగు కంపెనీల షేర్లు సోమవారం ప్రధాన స్టాక్ ఎక్స్చేంజీలైన BSE, NSEల్లో నమోదయ్యాయి. ఇప్పటికే నమోదైన వేదాంతా లిమిటెడ్‌తో పాటు కొత్తగా ఏర్పాటైన వేదాంతా అల్యూమినియం మెటల్–VAML, వేదాంతా ఆయిల్ అండ్ గ్యాస్ VOGL, వేదాంతా పవర్, వేదాంతా ఐరన్ అండ్ స్టీల్ VISL షేర్లు స్టాక్ ఎక్స్చేంజీల్లో ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. ఆయా సంస్థలు స్వతంత్రంగా పని చేస్తూ, తన వ్యాపార ప్రణాళికలకు మూలధనాన్ని సమీకరించుకుంటాయి. వేదాంతా అల్యూమినియం మెటల్ బీఎస్ఈలో రూ.527 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించింది. అనంతరం రూ.538 వద్ద గరిష్ఠాన్ని తాకింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1,95,773.58 కోట్లు (1.95 లక్షల కోట్లు)కు చేరింది. వేదాంతా పవర్ బీఎస్ఈలో రూ.41.30 వద్ద లిస్టయ్యింది. అనంతరం రూ.43.35 వద్ద గరిష్ఠాన్ని చేరింది. దీని మార్కెట్ విలువ రూ.16,736.46 కోట్లుగా నమోదైంది. వేదాంతా ఆయిల్ అండ్ గ్యాస్ రూ.39 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించి రూ.40.95 వద్ద గరిష్ఠాన్ని తాకింది. దీంతో కంపెనీ మార్కెట్




విలువ రూ.14,487.99 కోట్లుగా లెక్క తేలింది. వేదాంతా ఐరన్, స్టీల్ షేర్లు రూ.22.25 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించాయి. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.8,231.37 కోట్లకు చేరింది. ఇక ఎన్ఎస్ఈలో వేదాంతా అల్యూమినియం రూ.522, పవర్ రూ.41.80, వేదాంతా ఆయిల్ అండ్ గ్యాస్ రూ.38, వేదాంతా ఐరన్, స్టీల్ రూ.20 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించాయి. ఇక ప్రధాన కంపెనీ అయిన వేదాంతా లిమిటెడ్ రూ.305.20 వద్ద ట్రేడవుతోంది.




## ఫిఫా ప్రపంచ కప్‌లో రేసిజం కలకలం..




ఫిఫా ప్రపంచ కప్‌లో రేసిజం కలకలం రేపింది. శ్వేత ఆధిపత్యవాద చిహ్నాన్ని పోలిన సైగ చేసినందుకు ఓ వీడియో ఎనలిస్ట్‌ను తొలగించాలని ఫిఫా వివక్ష పర్యవేక్షకుడు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం అర్ధరాత్రి కురసావ్ – జర్మనీ మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌కు ముందు వీడియో ఎనలిస్ట్‌ల బృందాన్ని అధికారిక బ్రాడ్‌కాస్ట్‌లో చూపించింది. ఆ సమయంలో ఆస్ట్రేలియాకు చెందిన ఓ వీడియో ఎనలిస్ట్ ఇలా వ్యవహరించడం విమర్శలకు దారితీసింది. ఆస్ట్రేలియాకు చెందిన షాన్ ఎవాన్స్ తన కుడికాలు ముందు కుడిచేతితో 'ఓకే' అనే సంకేతాన్ని చూపించారు. అయితే, ఇలా చూపించడం రేసిజం కిందకు వస్తుందనేది ఆరోపణ. దీంతో సదరు వీడియో ఎనలిస్ట్‌పై చర్యలకు మానిటరింగ్ కమిటీ సిఫార్సు చేసింది. ''మా నిపుణుల సలహా ప్రకారం.. వీడియో ఎనలిస్ట్ చేసిన సైగ జాత్యహంకారవాదానికి చిహ్నంగా ఉందని తెలుస్తోంది. ఇలాంటివాటిని ఉపేక్షించేది లేదు.

# టీజీ20 లీగ్.. షెడ్యూల్ వచ్చేసింది..




యువ ప్రతిభను వెలికితీయడంతోపాటు తెలంగాణ క్రికెట్‌కు కొత్త ఉత్సాహం తీసుకురావాలనే లక్ష్యంతో హెచ్‌సీఏ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టీజీ–20 లీగ్ (TG20 League 2026) ప్రారంభానికి రంగం సిద్ధమైంది. జట్ల ఎంపిక, ప్లేయర్ల వేలం ఇప్పటికే పూర్తి కాగా అన్ని ఫ్రాంఛైజీల ఆటగాళ్లు ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తూ బిజిబిజీగా ఉన్నారు. జూన్ 21 నుంచి మొదలుకానున్న ఈ టోర్నీ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేశారు. లీగ్‌లో ఎనిమిది జట్లు పోటీపడుతుండగా.. ప్రతి జట్టు మిగతా అన్ని టీమ్‌లతో ఒక్కో మ్యాచ్ ఆడతుంది. తొలి మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్, అన్విత ఖమ్మం ఏసెస్ తలపడనున్నాయి. జూన్ 23న పాలమూరుతో జరిగే మ్యాచ్‌తో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ (Hyderabad e Champions) లీగ్‌ను ఆరంభించనుంది. జులై 7న లీగ్ దశ ముగుస్తుంది. 12న ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు. మ్యాచ్‌లన్నీ ఉప్పల్ స్టేడియంలో జరుగుతాయి.

**లీగ్ స్టేజ్ మ్యాచ్‌ల షెడ్యూల్**

జూన్ 21 – పాలమూరు స్ట్రైకర్స్ vs అన్విత ఖమ్మం ఏసెస్ (7:15 PM)
జూన్ 22 – రంగారెడ్డి రైజర్స్ vs నల్గొండ నైట్స్ (2: 15 PM)
జూన్ 22 – వరంగల్ వారియర్స్ vs మెదక్ ఫాల్కన్స్ (7:15 PM)
జూన్ 23 – పాలమూరు స్ట్రైకర్స్ vs హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ (2: 15 PM)
జూన్ 23 – రంగారెడ్డి రైజర్స్ vs మెదక్ ఫాల్కన్స్ (7:15PM)
జూన్ 24 – అన్విత ఖమ్మం ఏసెస్ vs వరంగల్ వారియర్స్ (2: 15 PM)
జూన్ 24 – నల్గొండ నైట్స్ vs కరీంనగర్ డైమండ్స్ (7:15 PM)
జూన్ 25 – రంగారెడ్డి రైజర్స్ vs హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ (2: 15 PM)
జూన్ 25 – పాలమూరు స్ట్రైకర్స్ vs మెదక్ ఫాల్కన్స్ (7:15 PM)
జూన్ 26 – నల్గొండ నైట్స్ vs వరంగల్ వారియర్స్ (2: 15 PM)
జూన్ 26 – అన్విత ఖమ్మం ఏసెస్ vs కరీంనగర్ డైమండ్స్ (7:15 PM)
జూన్ 27 – మెదక్ ఫాల్కన్స్ vs హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ (2: 15 PM)
జూన్ 27 – పాలమూరు స్ట్రైకర్స్ vs రంగారెడ్డి రైజర్స్ (7:15 PM)
జూన్ 28 – వరంగల్ వారియర్స్ vs కరీంనగర్ డైమండ్స్ (2: 15 PM)
జూన్ 29 – పాలమూరు స్ట్రైకర్స్ vs నల్గొండ నైట్స్ (2: 15 PM)
జూన్ 29 – అన్విత ఖమ్మం ఏసెస్ vs హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ (7:15 PM)
జూన్ 30 – మెదక్ ఫాల్కన్స్ vs కరీంనగర్ డైమండ్స్ (2: 15 PM)
జులై 1 – వరంగల్ వారియర్స్ vs హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ (2: 15 PM)
జులై 1 – అన్విత ఖమ్మం ఏసెస్ vs నల్గొండ నైట్స్ (7:15 PM)
జులై 2 – రంగారెడ్డి రైజర్స్ vs కరీంనగర్ డైమండ్స్ (2: 15 PM)
జులై 3 – నల్గొండ నైట్స్ vs మెదక్ ఫాల్కన్స్ (2: 15 PM)
జులై 3 – పాలమూరు స్ట్రైకర్స్ vs వరంగల్ వారియర్స్ (7:15 PM)
జులై 4 – అన్విత ఖమ్మం ఏసెస్ vs రంగారెడ్డి రైజర్స్ (2: 15 PM)
జులై 4 – కరీంనగర్ డైమండ్స్ vs హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ (7:15 PM)
జులై 5 – బ్రేక్ డే.. మ్యాచ్‌లు లేవు
జులై 6 – మెదక్ ఫాల్కన్స్ vs అన్విత ఖమ్మం ఏసెస్ (2: 15 PM)
జులై 6 – నల్గొండ నైట్స్ vs హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ (7:15 PM)
జులై 7 – పాలమూరు స్ట్రైకర్స్ vs కరీంనగర్ డైమండ్స్ (2: 15 PM)
జులై 7 – రంగారెడ్డి రైజర్స్ vs వరంగల్ వారియర్స్ (7:15 PM).

# భారత్ - ఏ 265 పరుగులకు ఆలౌట్..

ముక్కోణపు సిరీస్‌లో శ్రీలంక A జట్టుకు భారత్ A 266 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది. సూర్యాంశ్ (72), విప్రాజ్ నిగమ్ (51) హాఫ్ సెంచరీలు చేశారు. అయితే, శ్రీలంక 10/0 స్కోరుతో లక్ష్య ఛేదనను ప్రారంభించనుంది. భారత బ్యాటర్ విప్రాజ్ నిగమ్ డేంజర్ ఏరియాలోకి రావడంతో అంపైర్లు పది పరుగులను పెనాల్టీగా విధించి.. శ్రీలంక ఇన్నింగ్స్‌కు కలిపారు. దీంతో ఆ జట్టు లక్ష్యం ప్రస్తుతం 50 ఓవర్లలో 256 పరుగులు అవుతుంది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన టీమ్‌ఇండియాకు వైభవ్ సూర్యవంశీ (21: 14 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) మంచి ఆరంభమే ఇచ్చాడు. దూకుడుగా ఆడే క్రమంలో వైభవ్ పెవిలియన్‌కు చేరాడు. మరికాసేపటికే ప్రభ్ సిమ్రన్ (11) కూడా ఔటయ్యాడు. అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ (23), వైస్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (37) కాసేపు వికెట్ల పతనాన్ని ఆపారు. మూడో వికెట్‌కు 52 పరుగులు జోడించారు. శ్రీలంక స్పిన్నర్ల దెబ్బకు స్వల్ప వ్యవధిలో భారత్ వికెట్లను చేజార్చుకుంది. వీరిద్దరితోపాటు ఆయుష్ బదోని (15), నిశాంత్ సింధు (6) పెవిలియన్‌కు చేరడంతో భారత్ సగం ఓవర్లకే ఆరు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. అనుకుల్ రాయ్ (8) కూడా ఏడో వికెట్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. అయితే సూర్యాంశ్‌తో జత కలిసిన విప్రాజ్ నిగమ్ ఆరంభం లో నెమ్మదిగా ఆడాడు. కాస్త కుదురుకున్నాక ఇద్దరూ హిట్టింగ్ మొదలు పెట్టారు. దాదాపు 15 ఓవర్ల పాటు వికెట్ ఇవ్వకుండా ఆడారు. ఎనిమిదో వికెట్‌కు శతకం (104) భాగస్వామ్యం నిర్మించారు. ఆఖర్లో అనవసరంగా విప్రాజ్ రనౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. శ్రీలంక బౌలర్లలో విజయ్‌కాంత్ 3, షిరాజ్ 3.. సహన్, ముతులన్, వనుజా సహన్ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో మూడు పెనాల్టీలు పడ్డాయి. అందులో ఒకసారి శ్రీలంకకు.. రెండుసార్లు భారత్‌కు ఎదురయ్యాయి. దీంతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించకుండానే 10 పరుగులు శ్రీలంక ఖాతాలోకి చేరాయి. ఇక భారత్‌కు ఐదు పరుగులు కలిసి వచ్చాయి. భారత బ్యాటర్ విప్రాజ్ రెండుసార్లు డేంజర్ ఏరియాలోకి రావడంతో పెనాల్టీలు తప్పలేదు. ఇక శ్రీలంక బౌలింగ్ చేస్తుండగా.. బంతి వికెట్ల వెనుక కీపర్ హెల్మెట్‌ను తాకింది. దీంతో ఆ జట్టుకు పెనాల్టీ పడింది.



# పాక్‌పై ఫైఫర్.. దీప్తి శర్మ ప్రపంచ రికార్డు

మహిళల ప్రపంచ కప్‌లో టీమ్‌ఇండియా శుభారంభం చేసింది. తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌ను 64 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (5/10) ఫైఫర్‌తో పాక్‌ను గడగడలాడించింది. ఈ క్రమంలో ఆమె ఓ ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. అంతర్జాతీయ మహిళల టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె ఖాతాలో 166 వికెట్లు ఉన్నాయి. ఈ క్రమంలో థాయ్‌లాండ్ బౌలర్ తైపాట్చా పుత్తవాంగ్ (165)ను దీప్తి అధిగమించింది. ఇక ప్రపంచ కప్‌ల్లో ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన మూడో బౌలర్‌గానూ దీప్తి శర్మ నిలిచింది. ఈక్రమంలో తనకు సవాళ్లు అంటే ఇష్టమని.. పెద్ద వేదికలపై మంచి ప్రదర్శన ఇవ్వడం ఆనందంగా ఉందని దీప్తి తెలిపింది. 10 ఏళ్ల వయసులోనే 100 ఓవర్లు సాధన ''నాకు ఒత్తిడితో కూడుకొన్న పరిస్థితులు అంటే చాలా ఇష్టం. మరీ ముఖ్యంగా ఐసీసీ టోర్నీలను ఆస్వాదిస్తా. గతంలో నేను ఎక్కడ ముగించానో.. ఇప్పుడు అక్కడినుంచే ప్రారంభించానని అనుకుంటున్నా. నేను ప్రాక్టీస్ సమయంలో ఏం చేస్తానో ఇప్పుడు మైదానంలోనూ అదే అమలుచేశా. పిచ్ పరిస్థితులు కూడా ఇందుకు సహకరించాయి. నన్ను నేను మెరుగుపర్చుకొనేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటా. యంగ్‌గా ఉన్న అప్పటికి.. సీనియారిటీ వచ్చిన ఇప్పటికి స్పష్టమైన తేడా చూపించాలి. తప్పులను పునరావృతం కాకుండా చూసుకుంటున్నా. నిరంతరం అవిష్కర్ సార్‌తో మాట్లాడుతూనే ఉంటా.




# భారత్ – పాక్ మ్యాచ్.. ఆ వీడియోలన్నీ ఫేక్!



ఇప్పుడు ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో వీడియోలు జనరేట్ అవుతున్నాయి. సరదాగా చేసేవి ఫర్వాలేదు కానీ.. దేశాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ఉంటేనే సమస్య. ఇప్పుడు నెట్టింట ఓ వీడియో తెగ వైరల్ అయిపోతోంది. మహిళల ప్రపంచ కప్‌లో భారత్, పాకిస్థాన్ ప్లేయర్లు గొడవ పడినట్లు.. ఒకరి పైకి మరొకరు దూసుకెళ్లినట్లు అందులో ఉంది. వాస్తవంగా అలాంటి ఘటనలేవీ భారత్–పాక్ మ్యాచులో జరగలేదు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా భారత్, పాక్ ప్లేయర్లు కరచాలనం చేసుకోలేదు. మ్యాచ్‌ను వీక్షించేందుకు 18వేలకు పైగా ప్రేక్షకులు హాజరయ్యారు. మహిళల ప్రపంచ కప్‌లో ఓ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ను చూసేందుకు ఇంత భారీ సంఖ్యలో ఇంతకుముందెన్నడూ రాలేదు. ఇదే అత్యధికం కావడం గమనార్హం. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 170/6 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాక్ 106 పరుగులకే ఆలౌటైంది.

# వుదయం సినిమా

MOVIE TIME!

## ప్రేమలో పూర్తిగా మునిగిన కుర్రాడి కథే "దీవాన"

వుదయం సినిమా శుభం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "దీవాన". ఈ చిత్రాన్ని అర్వ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్నేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు. "దీవాన" సినిమా గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. హీరో హర్షిత్ రెడ్డి. మా నాన్న స్వస్థలం మిర్యాలగూడ. నేను పుట్టి పెరిగింది, చదువుకున్నది అంతా హైదరాబాద్ లోనే. సిటీ కల్చర్, ఇక్కడి లైఫ్ స్టైల్ తెలుసు. ఫస్ట్ యూట్యూబ్, ఇన్ స్టాలో వీడియోస్ చేస్తుండేవాడిని. ఆ వీడియోస్ చూసి వైజయంతీ సంస్థ నిర్మించిన మెయిల్ సినిమాకు సెలెక్ట్ చేశారు.



## సరికొత్త చరిత్ర సృష్టించిన మెగాస్టార్ చిరంజీవి - రామ్ చరణ్





వుదయం: భారతీయ సినీ పరిశ్రమలో ఎన్నో లెజెండరీ ఫ్యామిలీస్, సక్సెస్ ఫుల్ జనరేషన్స్, ఒకే ఫ్యామిలీ నుంచి స్టార్ హీరోలు వచ్చారు. అయితే 2026లో మాత్రం భారతీయ సినిమా చరిత్రలోనే అరుదైన ఘట్టం నమోదైంది. తండ్రి, కుమారుడు కలిసి ఈ సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన రెండు చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద అదరగొట్టారు.మొదట మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, 2026లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సౌత్ ఇండియన్ చిత్రంగా నిలిచింది. ఆ తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'పెద్ది'తో ఆ రికార్డును అధిగమించారు.

## ఆగస్టు 20న 'ఐ యామ్ గేమ్' గ్రాండ్ రిలీజ్



వుదయం: దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'ఐ యామ్ గేమ్' నుంచి తాజాగా విడుదలైన పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కొత్త పోస్టర్‌లో దుల్కర్ సల్మాన్ అత్యంత స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచారు. ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్, ఈ చిత్రాన్ని ఆగస్టు 20, 2026న ఓనం కానుకగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ప్రస్తుతం చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫరర్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్, ఆయన కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతోంది. నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి షహబాస్ రషీద్, ఆదర్శ్ సుకుమారన్ కథా రచన, స్క్రీన్‌ప్లే అందించారు.దక్షిణ భారతదేశంలోని వందకు పైగా లొకేషన్లలో చిత్రీకరించిన 'ఐ యామ్ గేమ్', ప్రస్తుతం మలయాళ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. ఇండస్ట్రీలోనే భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ తన కెరీర్‌లో ఇప్పటివరకు కనిపించని అత్యంత స్టైలిష్, మాస్ అవతార్‌లో కనిపించబోతున్నారు. మెగా బ్లాక్‌బస్టర్ 'లోకా' తర్వాత వేఫరర్ ఫిల్మ్స్ నుంచి రాబోతున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం ఇదే.ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, సెకండ్ లుక్ పోస్టర్లకు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభించింది. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో 40వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ హై–ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్‌లో ఆంటోని వర్గీస్, మిస్కిన్, కాయదు లోహర్, కతిర్, పార్థ్ తివారి, సంయుక్త విశ్వనాథన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తుండగా, యాక్షన్ సన్నివేశాలను ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్స్ అన్‌బరివ్ రూపొందిస్తున్నారు.

## 'వంద దేవుళ్ళు' ప్రీ రిలీజ్ ఈవెంట్



వుదయం: విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామంజనేయులు జవ్వాజీ నిర్మించిన చిత్రం 'వంద దేవుళ్ళు'. ఈ మూవీలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్ ధీషన్, లిజోమోల్ జోస్, కరుణాస్, శక్తి, కావ్య అనిల్ ముఖ్య పాత్రలను పోషించారు. 'బిచ్చగాడు' తరువాత దర్శకుడు శశితో విజయ్ ఆంటోని చేసిన ఈ చిత్రం జూన్ 19న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మేరకు సోమవారం నాడు మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెగా ప్రొడ్యూసర్ నిహారిక కొణిదెల, దర్శకుడు త్రినాధరావు నక్కిన ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో..విజయ్ ఆంటోని మాట్లాడుతూ .. 'శశి గారు 20 ఏళ్ల నన్ను మ్యూజిక్ దర్శకుడిగా పరిచయం చేశారు. పదేళ్ల క్రితం శశి గారు 'బిచ్చగాడు' చిత్రంతో హీరోగా నాకు కొత్త జీవితాన్ని ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ 'వంద దేవుళ్ళు' అంటూ మేం రాబోతోన్నాం. శశి గారు కథ చెప్పిన తరువాత నేను ఎంతో ఏడ్చేశాను. నాకు కన్నీళ్లు మాత్రం ఆగలేదు. నా పాత్ర చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. 'బిచ్చగాడు' నుంచి నాతో ప్రయాణిస్తున్న భాష్య శ్రీ గారికి థాంక్స్. శశి గారు ఈ మూవీతో కొత్త టెక్నికల్ టీంను పరిచయం చేశారు. 'వంద దేవుళ్ళు' మూవీని సుబ్బారెడ్డి గారు, మైత్రి శశి గారు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. నా నిర్మాత ఫాతిమా గారికి థాంక్స్. జూన్ 19న రాబోతోన్న మా 'వంద దేవుళ్ళు' తెలుగు ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.నిహారిక కొణిదెల మాట్లాడుతూ .. ''వంద దేవుళ్ళు' మూవీని ఆల్రెడీ నేను చూశాను. శశి గారు తీసిన 'శ్రీను' మూవీ చూసి నేను వెక్కి వెక్కి ఏడ్చాను. ఆయన 'బిచ్చగాడు' లాంటి గొప్ప సినిమాని తీశారు. ప్రతీ ఒక్కరూ హార్ట్ పెట్టి మూవీకి పని చేసినట్టుగా కనిపిస్తోంది. పెళ్లి అయితే, పిల్లల్ని కంటే అమ్మాయి అమ్మగా మారిపోతుంది. అయితే అమ్మలోనూ అమ్మాయి ఉంటుంది. అదే పాయింట్‌ను గొప్పగా చూపించారు. స్వాసిక గారు చాలా అద్భుతంగా నటించారు. అజయ్, కావ్య అందరూ చక్కగా నటించారు.

## 'సూపర్ సుబ్బు' నెట్‌ఫ్లిక్స్‌లో జూలై 2 నుంచి స్ట్రీమింగ్

వుదయం: సుబ్బు సార్ క్లాస్ అందరికీ స్వాగతం, ఒక అమాయకమైన ప్రశ్నతోనే మొత్తం మాకిపూర్ గ్రామంలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిన ఉపాధ్యాయుడు సుబ్బు! మల్లిక్ రామ్ దర్శకత్వం వహించిన 'సూపర్ సుబ్బు' సిరీస్‌లో సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మురళీ శర్మ ప్రధాన పాత్రలు పోషించారు. నెట్‌ఫ్లిక్స్ తొలి తెలుగు ఒరిజినల్ సిరీస్‌గా తెరకెక్కిన 'సూపర్ సుబ్బు' జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది.ఈ కథలో సుబ్రహ్మణ్యం చిల్లుకూరి రావు అలియాస్ సుబ్బు అనే యువకుడు, మాకిపూర్ అనే గ్రామంలో సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందుతాడు. ఎలాంటి అనుభవం లేకపోయినా, గ్రామస్తులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో అడుగుపెట్టిన సుబ్బు, అక్కడ అనుకోని సంఘటనలు, విచిత్రమైన ప్రశ్నలు, హాస్యభరిత పరిస్థితులు, జీవితాన్ని మార్చే అనుభవాల మధ్య చిక్కుకుంటాడు. ఈ ప్రయాణంలో ప్రేమ, కుటుంబం, కెరీర్‌ను పణంగా పెట్టాల్సిన పరిస్థితులు ఎదురవుతాయి. చివరికి అతను తన జీవితంలో సరైన నిర్ణయం తీసుకోగలడా? అనేదే కథ.నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనికా షెర్గిల్ మాట్లాడుతూ.. "సూపర్ సుబ్బు హృదయాన్ని హత్తుకునే కామెడీ సిరీస్. మాకిపూర్ గ్రామం నేపథ్యంగా, సెక్స్ ఎడ్యుకేషన్, సమ్మతి (కన్సెంట్) వంటి అంశాలను వినోదాత్మకంగా, సహజంగా చర్చిస్తుంది. సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మురళీ శర్మ, మానస చౌదరి, బ్రహ్మానందం తదితరులు అద్భుతమైన నటనను కనబరిచారు. మా తొలి తెలుగు ఒరిజినల్ సిరీస్‌గా 'సూపర్ సుబ్బు' ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందని నమ్ముతున్నాం" .




## ప్రైమ్ వీడియో "ఇసకపట్నం" చిత్ర ట్రైలర్ విడుదల



వుదయం: భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియో తన తాజా తెలుగు ఒరిజినల్ సిరీస్ 'ఇసకపట్నం' ట్రైలర్ను హైదరాబాద్ లో ఘనంగా విడుదల చేసింది. గ్యారీ బీహెచ్ దర్శకత్వం వహించిన ఈ ఏడు ఎపిసోడ్ల క్రైమ్ థ్రిల్లర్ను ప్రశాంత్ రఘుతి రచించగా, తాజుద్దీన్ సయ్యద్ మాటలు అందించారు. తమడా మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్పై రాహుల్ తమడా, సైదీప్ రెడ్డి బొర్రా నిర్మించిన ఈ సిరీస్లో ఐశ్వర్య రాజేష్, సముద్రఖని ప్రధాన పాత్రలు పోషించారు. వీరితో పాటు సునీల్, నరేష్ అగస్త్య, మెరిన్ ఫిలిప్, సుధాకర్ కోమకుల, రాజీవ్ కనకాల, మైమ్ గోపీ, రోహిణి, బెనర్జీ, జ్వాల కోటి, రవి వర్మ, రాజా చెంబోలు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. జూలై 2 నుంచి ప్రైమ్ వీడియో లో తెలుగు భాషతో పాటు తమిళం, హిందీ డబ్బింగ్ వెర్షన్లు, 15 భాషల సబ్టైటిల్స్తో ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా ప్రాంతాలలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. నేడు విడుదలైన ట్రైలర్ ఒక కల్పిత పోర్ట్ టౌన్ నేపథ్యంలో సాగే ఉత్కంఠభరిత కథను ఆవిష్కరించింది. నేరాలు, రాజకీయాలు, అధికార పోరాటాలు, వ్యక్తిగత విధేయతలు ఒకదానితో ఒకటి ఢీకొనే ఈ కథలో ఆశ, దురాశ, ప్రతీకారం ప్రధాన అంశాలు నిలుస్తాయి. అధికారం కోసం మనుషులు ఎంత దూరమైనా వెళ్లగలరు విషయాన్ని ఈ సిరీస్ బలంగా చూపించనుంది. యాక్షన్, ఎమోషన్, సస్పెన్స్, ఊహించని మలుపులతో నిండిన కథ ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠ ఉంచుతుందని ట్రైలర్ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు గ్యారీ బీహెచ్ మాట్లాడుతూ ... "ఇసాకపట్నం ఒక కల్పిత ప్రపంచంలో సాగే కథ అయినప్పటికీ, ఇందులో పాత్రలు, వారి భావోద్వేగాలు చాలా నిజాయితీ గా ఉంటాయి. ఆశ, ప్రేమ, కోల్పోవడం, ప్రతీకారం వంటి అంశాలు ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతాయి. ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠ లో ఉండే ఎన్నో ట్విస్టులు ఇందులో ఉన్నాయి" అని దర్శకుడు గ్యారీ బీహెచ్ తెలిపారు.

## 'సింగ్ గీతం' పై ప్రశంసలు కురిపించిన యంగ్ టైగర్ ఎన్టీఆర్

వుదయం: లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గోల్డెన్ బ్లాక్ బస్టర్ 'సింగ్ గీతం' చిత్రానికి ప్రశంసలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన యంగ్ టైగర్ ఎన్టీఆర్, చిత్ర బృందాన్ని అభినందిస్తూ ఎమోషనల్ నోట్ ని పంచుకున్నారు. 'సింగ్ గీతం' హృదయాన్ని తాకే అద్భుతమైన సినీ అనుభూతి అని పేర్కొన్న ఎన్టీఆర్, 94 ఏళ్ల వయసులో కూడా సింగీతం శ్రీనివాసరావు గారి సృజనాత్మకత, కథల పట్ల ఉన్న తపన, ఆలోచనా విధానం తనను ఆశ్చర్యపరిచాయని అన్నారు. తరతరాల సినీ అభిమానులకు ఆయన ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు.





## 'అరవింద్'తో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన రాక్‌స్టార్ అనిరుద్..

వుదయం: సంగీత సంచలనం..రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఆయన తన సొంత ఇండిపెండెంట్ లేబుల్ అల్బుకర్కీ రికార్డ్స్‌తో పాటు యూనివర్సల్ మ్యూజిక్ ఇండియాతో కలిసి చేసిన 'అరవింద్' పాటను రిలీజ్ చేశారు. ఈ కాంబోలో రిలీజైన తొలి పాట ఇది. తెలుగు, తమిళ భాషల్లో ఒరిజినల్ పాప్, హిప్ హాప్ ఆధారంగా రూపొందిన ఈ ట్రాక్‌తో అనిరుద్ బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి కూడా సంగీత దర్శకుడిగా అక్కడ కూడా బ్లాక్ బస్టర్ అందుకున్నారు.అనిరుద్..చాలా ఏళ్ల కష్టంతో చిన్న స్థాయి నుంచి అసాధారణ స్థాయికి ఎదిగి అభిమానులతో పాటు సినీ ఇండస్ట్రీ నుంచి కూడా రాక్ స్టార్ అనే బిరుదుని సంపాదించుకున్నారు. ఇక అరవింద్ పాట విష యానికి వస్తే.. వేగంగా మారుతోన్న డిజిటల్ సంగీత ప్రపంచంలో తన ప్రతిభను నిరూపించుకోవటానికి ఓ ఇండిపెండెంట్ ఆర్టిస్ట్ పడే కష్టాలను ప్రధానంగా ఆవిష్కరించారు. ఈ



తన సంగీత ప్రపంచంలోని పరిధిని దాటి కొత్త ఆధ్యాయాన్ని ప్రారంభించారు. 2012లో విడుదలైన వైరల్ హిట్ 'వై దిస్ కొలవెరి డి' ద్వారా అనిరుద్ దేశవ్యాప్తంగా పాపులారిటీ పొందిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత దక్షిణాదిన జైలర్, కూలీ, విక్రమ్, లియో, దేవర పార్ట్ వన్ వంటి పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సంగీతాన్ని అందించారు. అలాగే 2025లో షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో పాట కథలో కేంద్రంగా నిలిచే పాత్ర పేరు అరవింద్. అనిరుధ్‌కి ప్రతిబింబంలాంటి పాత్ర ఇది. ఈగో, ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు ఎదురైనా, సంగీతంపై ఉన్న ప్యాషన్‌తో తన జీవితాన్ని పూర్తిగా దానికి అంకితం చేసిన యువ సంగీతకారుడే అరవింద్. ఇప్పటి డిజిటల్ యుగంలో పాటల ను విడుదల చేయటం చాలా సులభం. అయితే దక్షిణ భారత సినీ రంగంలో ఇండిపెండెంట్ ఆర్టిస్ట్‌గా ప్రతిభను నిరూపించుకుంటూ కెరీర్‌ను కొనసాగించడం మాత్రం అంత సులువుకాదు

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.